ధర్మాంగచరిత్రము

ఇది

శ్రీ శ్రీ శ్రీ యీపూరి నారాయణరాజుగారను

కవిచేత రచియింపబడినది.

పదములకు అంకెలతో

చేర్పబడి

పండితపరిష్కృతము చేయబడినది.

దీని వెల అణాలు ౬ పోష్టేజీ అణా ౧.

1895

Arsha Press, Vizagapatam.

Publisher S. Ch. Sanyasi.

Printer A. Sooranna.

Registered Copyright.

OFFICE OF THE REGISTRAR OF BOOKS, MADRAS. 11 NOV. 95

ప్రకటన

ఈధర్మాంగచరిత్రమనుపుస్తకమును పదపగ్రంథకర్తయగు యీపూరి నారాయణరాజుగారి కుమారులగు రామరాజుగారివల్ల అచ్చువేయించుకొనుటకు శీరం చినసన్యాశి అధికారమును పొంది ప. సి. శ్రీనివాసాచార్యులుగారు, అయితి గానిసూరన్న, వీరిద్దరిసహాయమున అచ్చువేయించుటయైనది.

యీపుస్తకమును వలయువారు విశాఖపట్నం చంగల్వరావుపేటలోనున్న, ఆర్షముద్రాశాలకువ్రాసి తెప్పించుకొనవచ్చును.

దీనివెల అణాలు (౬) పోస్టేజీ అణా ౧

సూచిక.

జీలు.		పదములు.
౧	దేవతాప్రార్థన	౧
,,	కవిప్రార్థన	౧౬
౨	శ్రీరామమూర్తిప్రార్థన	౨౨
,,	గ్రంథకర్తయొక్క దేశవంశాదికీర్తనము	౩౪
౩	గ్రంథప్రతిజ్ఞ	౬౪
,,	గ్రంథకర్త తనయహంకారమును పోగొట్టుకొనుట	౭౦
౪	కథాప్రారంభము	౭౫
,,	కనకపురవర్ణనము	౮౪
౫	ధర్మాంగరాజు సంతానములేక చింతించుట	౧౦౯
,,	అర్తిమలీదేవి గర్భము దాల్చుట	౧౧౮
౬	అర్తిమలీదేవి పామును గనుట	౧౨౯
,,	ధర్మాంగరాజును మంత్రి ఓదార్చుట	౧౪౧
౭	రాజులందరును వియ్యమందగోరుట	౧౫౫
౮	పెండ్లికూతురును చూచివచ్చుటకు బ్రాహ్మణులను పంపుట	౧౭౧
౯	బ్రాహ్మణులు రత్నాంగరాజునొద్దకు బోవుట	౨౦౯
౧౦	త్రైలోక్యసుందరికి మస్తాబు చేయుట	౨౨౬
౧౨	బ్రాహ్మణులు సాముద్రికము చూచుట	౨౭౩
,,	రత్నాంగుడు తన పురోహితులను బంపుట	౨౮౨
౧౩	ఆబ్రాహ్మణులకు మంత్రి తనకొడుకును చూపుట	౩౦౧
౧౪	బ్రాహ్మణులు కత్తికి బాసికము కట్టి పెండ్లి చేయవలెనని రత్నాంగరాజుతో చెప్పుట	౩౩౮
౧౫	పురోహితులు వివాహలగ్నము నిర్ణయించుట	౩౫౪
,,	రత్నాంగరాజు వివాహసన్నాహము చేయుట	౩౬౧
౧౬	ధర్మాంగరాజు కత్తిని తరలించుట	౩౬౮
౧౭	పురస్త్రీలు పెండ్లికుమారుని చూడవచ్చుట	౩౯౪
,,	కత్తిని చూచి ఆశ్చర్యపడి తమలోతాము ముచ్చటించుకొనుట	౪౦౫

సూచిక.

పేజీలు.		పద్యములు.
౧౯	భోజనవర్ణనము	౪౪౧
౨౦	వివాహము	౪౬౭
౨౧	అంపకము	౪౮౮
,,	పెండ్లికూతురునకు తల్లిబుద్ధులు చెప్పుట	౪౯౫
౨౩	త్రైలోక్య సుందరి సొగసుచూచి పురస్త్రీలుఆశ్చర్యపడుట	౫౩౪
౨౪	త్రైలోక్యసుందరికియౌవనమువచ్చుట	౫౬౭
,,	సుందరి చెలికత్తెతో తనభర్తృవృత్తాంతమునడుగుట	౫౭౫
౨౫	చెలికత్తెసుందరితో పామునీమగడని చెప్పుట	౫౮౬
,,	అత్తనుగూడనడుగుమని చెలికత్తెసుందరినిపురికొల్పుట	౫౯౪
౨౬	సుందరిఅత్తనడుగుట	౬౦౬
,,	అత్తగూడసర్పమునుగడని చెప్పుట	౬౧౬
౨౭	సుందర్రిపిలపించుట	౬౨౯
౨౮	సుందరితీర్థయాత్రవెడలనుద్దేశించుట	౬౭౦
,,	అత్తనివారించుట	౬౭౫
౨౯	మామనివారించుట	౬౯౯
౩౧	సుందరితీర్థయాత్రివెడలుట	౭౪౭
౩౩	సుందరి వైరాగ్యవేషముధరించుట	౭౮౦
,,	తీర్థయాత్రావర్ణనము	౭౯౨
౪౧	మునులుదివ్యదృష్టినిచూచి నాగరాజుపూర్వజన్మవృత్తాంతములు చెప్పుట	౯౯౦
౪౩	వనవర్ణనము	౧౦౨౧
౪౪	సుందరిదుఃఖించుట	౧౦౫౨
౪౫	సుందరినాగరాజును విడిచిపెట్టుట	౧౦౭౫
౪౬	సుందరి నీటిలోపడబోగా నాగరాజుతోగూడ స్నానముచేయుమని ఆకాశవాణిపలుకుట	౧౦౯౫

సూచిక-

పేజీలు-		పద్యములు-
౪౭	సామురాజకుమారుడగుట	౧౧౧౧
,,	సుందరితనవృత్తాంతమంతయు ఆరాజకుమారునితోఁజెప్పుట	౧౧౩౧
౪౯	ఆకాశవాణిరాజును విశ్వసింపజేయుట	౧౧౬౯
,,	వారిద్దరును జలక్రీడ చేయుచుండఁగా బ్రాహ్మణులుసంభావనకైవచ్చుట	౧౧౭౭
౫౦	సుందరి బ్రాహ్మణులకు ముత్తెములహారము నిచ్చుట	౧౧౮౯
,,	దంపతులు ధర్మపురి నరసింహస్వామిని సేవించుట	౧౨౦౧
౫౧	సుందరిమాణిక్యపురముచేరుట	౧౨౦౭
,,	రత్నాంగరాజుఅల్లునినెదుర్కొనుట	౧౨౨౦
౫౨	సుందరితల్లిదండ్రులకుతనవృత్తాంతమును చెప్పుట	౧౨౩౩
౫౩	రత్నాంగరాజు ధర్మాంగునిమీదికిదండెత్తుట	౧౨౬౨
౫౪	సుందరితనభర్తతోఁకూడఅత్తమామలకడకు వెడలుట	౧౨౯౧
౫౫	రత్నాంగరాజు ధర్మాంగరాజునకు జాబులుపంపుట	౧౩౦౦
౫౬	వియ్యంకులు కలిసికొనుట	౧౩౪౦
౫౮	రత్నాంగరాజు ధర్మాంగుని మంత్రినిచంపదలంచుట	౧౩౭౨
,,	ధర్మాంగరాజుబ్రతిమాలుట	౧౩౭౬
,,	వధూవరులను సభకురప్పించుట	౧౩౮౭
౫౯	సామురాజకుమారుడగుటను ధర్మాంగరాజునమ్మకపోవుట	౧౪౦౩
,,	ఆకాశవాణినమ్మించుట	౧౪౧౫
౬౦	ధర్మాంగుడుమరిగియుపెండ్లిచేయుట	౧౪౩౮
౬౩	కొట్నాలుదంచుట	౧౪౯ను

లుపర

సూచిక-

పేజీలు-		పద్యములు-
౬౫	భోజనవర్ణనము	౧౪౫౪
౬౬	నాగవిల్లి	౧౫౭౮
౬౭	బ్రహ్మాదులువధూవరులనుదీవించుట	౧౪౯౯
౬౮	చిత్రాంగరాజుపట్టాభిషేకము	౧౬౧౨
౬౯	ధర్మాంగుడు తనమంత్రిని స్తోత్రము చేయుట	౧౬౭౨
౭౦	ధర్మాంగుడు చిత్రాంగునకు బుద్ధిచెప్పుట	౧౬౬౩
,,	కథాపరిసమాప్తి	౧౬౮౨
౭౧	ఫలస్తుతి	౧౬౮౬

శుభమస్తు

అవిఘ్నమస్తు

—:0:—

ధర్మాంగచరిత్రము-

శ్రీపార్వతీపుత్ర శ్రీకంఠతనయుండ। యేకదంతపుస్వామిని కు మ్రొక్కెదను ॥౧॥ మందారపుష్పముల చందనంబుల నేను। గణనాథని పూజ ఘనముగా జేతు॥౨॥ గన్నేరుపువ్వులను గరికెపోచలతోడ। గణనాథని పూజ ఘనముగా జేతు॥౩॥ ఆదివినాయకా అమరేంద్ర వందితా। విఘ్నేశ్వరాయని వేయుదండములు॥౪॥ సత్యలోకమునందు చక్కగా వెలసిన। శారదాంబాసికు కోరి మ్రొక్కెదను॥౫॥ పరమేష్ఠి సతినీకు పదియుదండములిడుదు। స్థిరముగా జిహ్వలో తిరుగాడవమ్మా॥౬॥ విష్ణులోకమునందు నిత్యతో వెలసిన। ఆదిలక్ష్మికి నేనుఅరసి మ్రొక్కెదను॥౭॥ కైలాసపురమందు ఘనముగా వెలసిన। పార్వతీదేవికి పదియుదండములు॥౮॥ ఉర్విలో జీవులకు ఉత్పత్తిగావించు। ఆదిబ్రహ్మకు నేను అరసి మ్రొక్కెదను॥౯॥ ముమ్మూర్తులకెల్ల మూలమైనయువంటి। వైకుంఠవాసునికి వందనము జేతు॥౧౦॥ కాలకూటము నాను కంఠమందుంచిన। సాంబమూర్తికి పదియు సాష్టాంగములను॥౧౧॥ అతిభక్తితో నుశ్రీ హనుమంతు నే గొలుతు। అష్టదిక్పాలకుల కరసి మ్రొక్కెదను॥౧౨॥ వ్యాసవాల్మీక్యాది వరమునీంద్రుల దలతు। నారదాదులకపుడు కోరి మ్రొక్కెదను॥౧౩॥ ఇంద్రాది దేవతల కెలమిగా మ్రొక్కెదను। ఆదిత్యరుద్రుల కరసి మ్రొక్కెదను॥౧౪॥ సూర్యచంద్రాదులకు సూటిగా మ్రొక్కెదను। పంచభూతంబుల కరసి మ్రొక్కెదను॥౧౫॥ దేవతలకీరీతి భావించి మ్రొక్కెదను। భూలోకకవులకును కోరి మ్రొక్కెదను॥౧౬॥ దండిభవభూతులకు దండంబుల పెట్టుతు। కాళిదాసుని గొల్తు కడుభక్తిమీర॥౧౭॥ ఆలసాని పెద్దన్నకతిభక్తితో మ్రొక్కి। పోతరాజు మదిలోను ఖ్యాతిమీరగను॥౧౮॥ గాలింప తెనాలి రామలింగుని దలతు। భాస్కరుని దలతును బాగుమీరగను॥౧౯॥ నేమము గలిగిన సోమయాజికి జాల। పదివేలు దండాలు పరగనపెట్టుతు॥౨౦॥ కవులకెల్లను ఇట్లు కడుదండములు పెట్టి। శ్రీరామ

తెలియజెప్పగవలెను తేటమీరగను॥౭౧॥ భావసంవత్సర భానుచైత్ర
మునందు। శుద్ధపాడ్యమిసత్రికిసొంపుగానయ్యె॥౭౨॥ సారెకును వి
ప్రూరి నారాయణారాజు। ఈకథయు తెనిగించె ఎలమిమీరగను
॥౭౩॥ బాతువపురంబులో ప్రఖ్యాతివెలసిన। యీకథయు చిత్రం
బుఇదిమెట్టదసన॥౭౪॥ ఒకనాడుగౌతముం డకలంకచిత్తుడై। తన భా
ర్యహల్యతో తానుగూర్చుండి॥౭౫॥ వధువునువరుడును వనరుగా కూ
ర్చుండి। సొగటాలుఆడుచును సొంపుమీరంగ॥౭౬॥ ముచ్చటాడుచు
పత్నిముదముతో నడిగెను। వినవయ్యనామనవి విశదంబుగాను॥౭౭॥
గౌతముండవునీవు ఘనపుణ్యమూర్తివి। నీకుతెలియని కథలులోకము
నలేవు॥౭౮॥ తారమండోదరి ద్రౌపదికుంతియును। పతిభక్తిగలిగినప
డతులేవీరు॥౭౯॥ అతిపతివ్రతలంట అఖిలజగములయందు। వినుచుం
టినేనును విశదంబుగాను॥౮౦॥ వీరికంటెనుమిగుల విశ్వంబులోపల।
పతిభక్తిగలిగినపడతులున్నారా ॥౮౧॥ అనియిటులనడిగ్బలుక నానంద
ముగనవ్వి। గౌతముడుతా బలికెఘనముగానపుడు॥౮౨॥ వీరికంటెనుమి
గులవీరపతివ్రత। కథచెప్పెదనువినుముకలికిరోనీవు॥౮౩॥ భువిలోన కా
శ్మీరపుణ్యదేశమునందు। అట్టిదేశములోనుఅధికమైనట్టి॥౮౪॥ కనకపురం
బనగ ఘనపట్టణముగలదు। అలకాపురముకన్న నధికమైయుండు॥౮౫॥
ఆపురంబందున అందమంతయుదెల్ప। అజునికైననుగాని అలవిగాద
నెను॥౮౬॥ సంగీతసాహిత్య సరసవిద్యలుగల్గి। వేదాలువల్లిం
చు విప్రులేగలరు॥౮౭॥ చదువుసాములచేత చాలపెంపొందుచును।
రాజులాపురిలోను తేజముగగలరు ॥౮౮॥ అల కుబేరుని రాజ్య
మతనిపట్టణమెల్ల। కొదువ బట్టగజాలు కోమట్లు గలరు ॥
౮౯॥ పలుకు బొంకులులేక బలుసంపదలతోను। శూద్రులాపు
రిలోను సొంపొందగలరు।౯౦॥ కోడిపుంజులకన్న క్రొవ్వాడిమదిగ
లిగి। భటులుందురాపూర పటుతరంబుగను ॥౯౧॥ వాయువేగముక
న్న వడిలావుమదిగలిగి। గుఱ్ఱాలుకోటాన కోట్లుగానుండు ॥౯౨॥
కులగిరులనయినను కూలదన్నగజాలు। మదపుటేనుగులందు మరిచాల
గలవు ॥౯౩॥ పవీధిజూచిన ఎడతెరపిలేకుండ। రథములేతిరుగును
రాత్రిబగలనక ॥౯౪॥ యతులకైననుగాని మతులుభ్రమయించెడి। నె
రజాణవేశ్యలు నీటుగాగలరు ॥౯౫॥ వీరగంధములతో వీరశిఖలనుగ

లిగి। మెరయుచు విటకాళ్లు తిరుగుచుండు వీధులను ॥౯౬॥ రత్నా
లమేడలు రంగైన చావళ్లు। ఏవీధిజూచినను ఏమిగానుండు॥ ౯౭॥ వి
మలంబైనట్టి నీళ్లబావులుగలవు ఏవిధివారలకు ఆవీధిలోన ॥౯౮॥
ఇంటింట పెరటిలో నంటుమామిళ్లుండు। నేలకేజీరాడు చాలఫలముల
తో ॥౯౯॥ కదళికాతరువులు ఖర్జూరవృక్షములు। నారికేళములుం
డుకోరినట్లుగను ॥౧౦౦॥ ధనధాన్యములచేత। దనరారుచున్నది। క
నకాపురము పేరు ఘనులు మెచ్చగను ॥౧౦౧॥ ఆపురంబేలెడి ఆ
వనీతలేంద్రుండు। ధర్మాంగరాజనగ ధరణిప్రఖ్యాతి ॥౧౦౨॥
ఆరాజు ఏలెటి ఆరాజ్యమందున: ధర్మహీనులు లేరు తలచిచూడగను
॥౧౦౩॥ పెద్దలుండగ చావు పిన్నలకు లేదాయె। ఆరాజుపరిపాల
నచియే మొకాన ॥౧౦౪॥ పేదబాధలు లేవు బీదలును లేరాయె। ఊహార
శభము లేకో చూడగను ॥౧౦౫॥ ధర్మాంగదుడు ఏలుధరణిలో ప్రజల
కును। ధర్మబుద్ధులుగాని తటవిటలు లేవు॥౧౦౬॥ ఆరాజునకు భార్య
అర్థిలిదేవినా। పేరుగలభామిని పెంపొందుచుండె ॥౧౦౭॥ అదంపతు
లిపాంచమంతింతయనరాదు। పార్వతీశంభులపగిదిగానుండు॥౧౦౮॥ ఆరీ
తిధర్మాంగుడవనిపాలింపుచున। మరికొన్నిదినములకు మంత్రులను
జూచి॥౧౦౯॥ మంత్రిశేఖరులార మామాటవిన్నారా। మాకుపిన్తులొట
చేమికుజెప్పెదను॥౧౧౦॥ మిసహాయముచేతమేదనిపాలన। సకలసంప
దలెల్ల చాలగాగలిగె॥౧౧౧॥ సకలభాగ్యముగలదు సంతానమే లేదు। పు
త్రసంతతిలేని భూభారమేల॥౧౧౨॥ వారు లేలకను లేల అతిరథంబులు ఏ
ల। పాతులేలస బులేల ఈభాగ్యమేల॥౧౧౩॥ పుత్రులేలేకుండ పుణ్యం
బులేదని। వేదవాక్యంబులు విన్నారుగారా॥౧౧౪॥ సుతులు లేకున్న సద్గ
తులు లేవను మాట। లోకవార్తకయనిప్రాకటంబుగను॥౧౧౫॥ అనిమం
త్రీశ్వరులతో ఆరాజుపలుకగ। సంతానమునకు చింతింపుచుండె
॥౧౧౬॥ ధర్మాంగరాజుండు తలపోయుచుండగ। కొంతకాలంబు
నకుకోరినట్లుగను॥౧౧౭॥ దైవయోగంబున తనభార్యఅర్థిలికి। గ
ర్భంబుసిద్ధించెను గతిమాత్రమునను ॥౧౧౮॥ చాలకాలంబునకు చానఅ
ర్థిలిదేవి। నెలదప్పెనను మాట నెలతలందరును॥౧౧౯॥ రాజుగారి
తోను రహస్యముగజెప్పంగ। వినిరాజుమితిలేని వేడుకతోనుండె
॥౧౨౦॥ పురజనులు ఈమాటపొందుగావిన్నారు। ఆనందముగనుండె

సు ॥౧౬౯॥ లేపున్న నపకీర్తి లోకమున మనకబ్బు। అనువుగా
జూతురు జనపతులు మనల॥ ౧౭౦॥ అనియిట్లు తగజెప్ప ఆతఁడు ణఘఁపం
పి। తనపురోహితులను తానురప్పించె ॥౧౭౧॥ విప్రపుంగవులార వే
గ మేమీరిపుడు। చప్పన్న దేశముల నొప్పుగా వెదకి ॥౧౭౨॥ సాంప్ర
దాయికమైన సామంతగృహములను। సాగసైనమరి చిన్న సుదతినే
చూచి॥౧౭౩॥ హస్తంబుపరికించి ఆయుర్దాయము జూచి। అయిద
వతనము జూచి అనుబలము జూచి ॥౧౭౪॥ తలిదండ్రులను జూచి తార
తమ్యము లెంచి। వారివంశములోనివరుసపరికించి ॥౧౭౫॥ గోత్రం
బుపరికించి పాత్రతనెంచి। మాట్లాడవలెనట్టి మహిమలయిందు
॥౧౭౬॥ పదహారువన్నెమేల్పసిడి బొమ్మలకన్న। మిసులచక్కని
యట్టి మగువనే చూచి ॥౧౭౭॥ మనరాజుకొమరునకు మాట్లాడి రా
వలెను। మీ నేర్పుమహిమలు మేలుదేలియగను ॥౧౭౮॥ కొట్టకొనకు
నామీద మాటొకటి చెప్పెదను। నేరుపున వారితో కోరచెప్పండి॥౧౭౯॥
నారాజవంశపు మర్యాదవినరయ్య। విశ్వంబులోతేసి వింతొకటగల
దు ॥౧౮౦॥ అత్యంతసుకుమారుడతి ముగ్ధబాలుండు। పట్నంబువెలు
వడి పరదేశమునకు ॥౧౮౧॥ తలిగించవాసకు తండ్రిగారొప్పరు।
వారివంశపురిలో వేలుగానుండు ॥౧౮౨॥ తమచేతికత్రికే తగుబా
లికమగఁ। సకలసంపదలతో చాలతలిరించి ॥౧౮౩॥ కత్రికినికాంత
కనుడ దరిముష్టత బాలు। పోయించితగుపెళ్లి చేయించెదరుగా
॥౧౮౪॥ బుద్ధిమంతులు మీరు బోధయిననివ్వండి। ఇలువరసనడుపళ్ళ
ఇలలోనుగలవు ॥౧౮౫॥ ఇసియిట్లు వారితో వినయంబుగాబలికి। నేను
పునసభలోన నిలచియుండండి ॥౧౮౬॥ తిరుగమరుగులు లేక నేటగ
నఖండించి। అతివేగరావలెను మతిమంతులార ॥౧౮౭॥ అరీతిగామం
త్రి అన్నిసూతులు చెప్పి। వారికర్చుప్పించె కోరినట్లుగను ॥౧౮౮॥ రా
జమంత్రులయొక్క తేజముగ నలవండి। భూసురులు వెళ్లిరి భాసురంబు
గను ॥౧౮౯॥ కాశ్మీర దేశంబు కడు వేగమేగడచి। మరునాడు వెళ్లిరిమ
సలదేండగను ॥౧౯౦॥ అంగవంగకళింగ బంగాళనేపాళ। పాంచా
ళపోళ్లాది బహురాజగృహముల ॥౧౯౧॥ కాంభోజసింహళ కామ
రూపాఖ్య। శృంఖాలసౌవిర జననాథులిండ్ల ॥౧౯౨॥ మాళవమహా
రాష్ట్ర మలయాళ్యపరుభోజ। ద్రావిళాంధ్రకర్ణాట ధరణీశులిండ్ల॥

౧౯౩॥ కరహాటవైదర్భ గంధర్వవిదేహ। పాంచాలయుతపాండ్య
బలరాజులిండ్ల ॥౧౯౪॥ భల్లూకకోసలుల బాహ్లైన కేకయుల। దా
శార్ణపౌధార ధరణీశులిండ్ల ॥౧౯౫॥ శూరసేనులయిండ్ల సారదిని
శోధించె। మత్స్యరాజులయింట మరలశోధించె ॥౧౯౬॥ తేంకణ
దేశంబు తెగివిత్తోశోధించె। కొంకణదేశంబు కోరిశోధించె ॥౧౯౭॥
సకలదేశములందు సరగుననుశోధించి। తగినచిన్నదిలేకతటపటలుపడు
చు॥౧౯౮॥ మనమువచ్చినరాక మరికూడరాదాయె। ఏమనుచురాజుతో
నెఱిగింతుమనుచు ॥౧౯౯॥ ఖిన్నమానసులగుచుతిన్నగాతమయూరు। తి
రిగివచ్చుచునుండమరిదారిలోన ॥౨౦౦॥ వారికొకవిప్రుండుకోరినట్టు
గవచ్చి। ఎదురుకొనివృత్తాంత మిదియంతయడిగి ॥౨౦౧॥ మీరువచ్చి
నపనికి మేలుచెప్పెదనేను। ఓనరయ్యబ్రాహ్మణులు వేడుకలమీర ॥
౨౦౨॥ సౌరాష్ట్రదేశాన చక్కగావిలసిల్లు। మాణిక్యపట్టణము మరియు
విలసిల్లు॥౨౦౩॥ ఆపట్టణంబేలు నవనీతచంద్రుండు। రత్నాంగుడను
పేర రంజిల్లుచుండె ॥౨౦౪॥ ఆరాజునకుకూతు రగుచుత్రైలోక్యసుం
దరియనిపేర శోభిల్లుచుండు ॥౨౦౫॥ ఆకన్యకాపూబోడి అందమంతయు
దెలుప। బ్రహ్మదేవరకైన పాటిగాదయ్య॥౨౦౬॥ ఆపట్టణంబిటకు
అయిదామడలనుండు। వేగిరము వెళ్లినను వెలదిసమకూడు॥౨౦౭॥ అని
యిట్లు విప్రుండుఅతిశయింపగబలుక। మాణిక్యపురమునకు మళ్లి రావే
ళ॥౨౦౮॥ అతివేగమునవచ్చి ఆపట్టణముజేరి। రత్నాంగుడున్నట్టి
రచ్చకేతెంచి ॥౨౦౯॥ తమరాక రాజునకు తక్షణంబెరిగించి। సన్నిధి
కిజేరిరి సరసములరగను ॥౨౧౦॥ రాజుగారునుమొక్క రభసముగవి
వించి। కోర్కెతోవిప్రులు కూర్చుండిరచట ॥౨౧౧॥ మఱికొంతతడ
వునకు మండలాధిపుడైన। రత్నాంగరాజుతో రాజసంబుగను ॥౨౧౨॥
తమరువచ్చినరాక తగజెప్పదొడగిరి। నేరుపుగవిప్రులు కోరికలరగ
ను ॥౨౧౩॥ కామితార్థములిచ్చు కాశీకదేశమున। కనకాపురం
బన్న ఘనపట్టణంబు ॥౨౧౪॥ ఆపట్టణంబేలు అతిధర్మనిరతుండు।
ధర్మాంగదుండనగధరణిప్రఖ్యాతి॥౨౧౫॥ ఆరాజునకును భార్యఅర్మిలి
దేవియు। అత్యంతగుణవతియు అతిపుణ్యవతియు ॥౨౧౬॥ ఆదంప
తులకును అతిసుందరాకారు। డైనట్టికొమరుండు అవనిజన్మించె॥౨౧౭॥
ఆచిన్నబాలునకు ఆవనిరాజులయిండ్ల। బాలనేచూడుమని పంపె

మా రాజు ॥౨౧౮॥ ఆరీతిగా మేము అవనిలో గలయట్టి। దేశ దేశము లె
ల్ల తిరిగి వేసారి ॥౨౧౯॥ మా దేశమునకు మేము మరలిపోవుచుండ।
మార్గమున విప్రుండు మాకు జెప్పెను గా ॥౨౨౦॥ మాణిక్యపురమం
దు మండలాధిపునింట। సొగసుతో నమరెడి సుదతి గలదనుచు ॥౨౨౧॥
నమ్మకము చెప్పంగ నిమ్ముగా నిలువజేచి। తమ దర్శనము సేయ తడయక
వస్తిమి ॥౨౨౨॥ తమ చిన్నబాలకను తడయక నుతిచ్చుటకి। తోడి తె
ప్పించుడీ మా దేవ లెన్నగ ॥౨౨౩॥ ఆమాటకును రాజు ఆనందమును గ్రుడై।
బాల నే తెమ్మనుచు పంపె దాదులను ॥౨౨౪॥ దాదులే పరుగెత్తి తగన
య్యగారితో। నీ వార్త చెప్పిరి ఎలమి మెరగగను ॥౨౨౫॥ చెప్పగా
నే వారు ఒప్పగా సుందరికి। ముస్తాబు చేసిరి ముదితలందరును ॥౨౨౬॥
కురులు నున్నగ దువ్వి కొప్పును సవరించి। జటయుని రోకవింత చెలు
వు మీరగను ॥౨౨౭॥ తలయందు శశిపువ్వు నెలవంకయును నిచి రత్నా
లు చెక్కిన రాగిడీ నునిచి ॥౨౨౮॥ చేమంతి బొట్టుతో చెన్నొందు
చున్నట్టి। పాపిటబిందీలు బాగుగా దిద్ది ॥౨౨౯॥ కమ్మలను బవిరిల
కర్ణపుష్పాలమర్చి। దుద్దులును జూమకాలు దిద్దినట్లుంచి ॥౨౩౦॥ నా
లు పొందరతనాల బొగడలను పొందించి। వద్దికాయలు బెట్టి మురుగు చె
వులకును ॥౨౩౧॥ చిమ్నిటి బావిళ్లీలు చిన్నారి చెవినుంచి। నీలంపు బా
విళ్లీ సొగసుగా నుంచి ॥౨౩౨॥ కొనబావిళ్లను కోమరికి చెవి బెట్టి। అన్నికబా
విళ్లీ పైననుంచి ॥౨౩౩॥ ముత్యాల బావిళ్లీ ముదిత చెవులను ఉంచి
పుడకల బావిళ్లీ పొలతికుంచిరిగా ॥౨౩౪॥ చెంప శేక్యము గాను కొప్పు
గొలుసులనుంచి। నత్తు బావిళ్లు తరుణికుంచిరిగా ॥౨౩౫॥ మున
మిసల్ జళుకొత్త మెప్పుబులాకు దరికి నిడి। తోడనుంచిరి దిం తోంతో
జాజికిని ॥౨౩౬॥ మురుగులును గొలుసులు ముదితకు పోచీలు। మణి
కట్టుగట్టిరి మాకువ హస్తముల ॥౨౩౭॥ గరగజయములు నుంచి గాజు
లను దొడిగిరి। చిన్నారి చేతులను చెలువు మీరగను ॥౨౩౮॥ బాజబందు
లు నుంచి బాహైనయా దండ। కడియాలు బెట్టిరి కాంతలందరును ॥౨౩౯॥
గొప్పకుత్తికంటు ఒప్పుగా మెడనుంచి। కడ్డికలు బెట్టిరి ఆకివకంఠము
న ॥౨౪౦॥ చంద్రహారాలపుడు చెలియ మెడలో వేసి। నవరత్న హారము
లు నాతికుంచిరిగా ॥౨౪౧॥ చిలుకల తాళీలు చిన్నారి మెడనుంచి। గి
లకసరి పేటలు కలికి మెడవేసి ॥౨౪౨॥ పులిగోరుపతకంబు పొలతికితో

డిగించి। హారాలపేరులు అతిపసమరించి ॥ ౨౪౩॥ కమ్మమేలు
బంగారు కత్తానగుళ్లుంచి। మిరియాలపేరులు మిళితముగవేసి
॥ ౨౪౪॥ నల్లపూసలదండ నాతిమెడలోవేసి। సందపూసలపేర్లు
పొంకముగవేసి ॥ ౨౪౫॥ పెద్దాలుదిద్దిన పట్టుతాబొందపుడు చిన్న
సుందరి మొలకు వన్నెమీరగను ॥ ౨౪౬॥ బంగారువిడిగెయు రంగుమీ
రగగట్టి। చూపరులునాశ్చర్య చోద్యమందగను ॥ ౨౪౭॥ సింహమధ్య
ముబోలు విన్నారినడుముకును। వడ్డాణముబిగించిరి వన్నెమీరగను ॥ ౨౪౮॥
మొలకట్లొడ్డాణంబు మురుపుగా తొడిగించి। అల్లికల మొలత్రాడు ఆ
పైనిడుంచి ॥ ౨౪౯॥ కమ్మనైన మొలపైని కమ్మసరము బెట్టి। పిలుకయుడ్డా
ణంబు చెరియుశమరించి ॥ ౨౫౦॥ పాపడాలవ్రేళ్లకును పాంజేబుల
నుతొడిగి। అందెలను మువ్వలును అమరదొడిగిరిగా ॥ ౨౫౧॥ వేళ్లకు
సుపిల్లాండ్లు వెండిమట్టెలుబెట్టి। గజ్జెలెగట్టిరి కాంతకాళ్లకును ॥ ౨౫౨॥
ఈరీతిగను సొమ్ములిమ్ముగా తొడిగించి। సంపెంగనూనెను చెంపదొర
చి ॥ ౨౫౩॥ వంకవన్నెము దిద్ది పరవాశికనుదుంచి। ముద్దుగైన బుగ్గల
చేముద్దుబుగట్టి ॥ ౨౫౪॥ నవరత్నమయమైన నత్తుముక్కున బెట్టి।
ముక్కుపుడకనుడుంచి ముత్తెపుకవంక ॥ ౨౫౫॥ [illegible]
అగుపకంఠంబులను। మయూరపూసల కంటెలను ॥ ౨౫౬॥
అద్దమునందు ముఖము ఆరివ నెమ్మోము చూచె। కస్తూరితిలకము ఘనమ
ముగా దిద్ది ॥ ౨౫౭॥ అద్దాల నెత్తిపోలు అంటిపెట్టెలను। [illegible]
నేత్రాలు కొప్పుదిద్దిరిగా ॥ ౨౫౮॥ అనిపిమ్మలిబోలు వాలుగన్నులకపు
డు। కొట్టుచుండిరి యెంతొ సొంపుమీరగను ॥ ౨౫౯॥ పనడిబోన్నలుబోలి
భామిల్లు సుందరికి। మేలైన వెలుజున్న మెలుసుపక్కిల్లి ॥ ౨౬౦॥
కప్పి పుపిడియంబు కళికి చేసినిచ్చి। తల్లిగారు పిరి తండ్రిసభకు
ను ॥ ౨౬౧॥ ఈరీతిగను బాల ఇంపుసొంపులు కలుక। ముసిముసినగవు
లో ముందరను పడతె ॥ ౨౬౨॥ చెలికత్తెలిరుగడల చేతులూతగాగొం
చు। నడచివచ్చిరి చాల నవరత్నములగను ॥ ౨౬౩॥ కాళ్లనందెలు ఘ
ల్లుఘల్లనుచుమ్రోవంగ। నడుగడుగనకు ముద్దులొలగంగాను ॥ ౨౬౪॥
హంసనడకలరీతి నతిబాలసుందరియు। అడ్డాటనీలు చుండె అతివింత
గాను ॥ ౨౬౫॥ పున్నమచంద్రుతోపుల్లాకనిందమో। మనుబిచేముగికి

మోహాకలికియనగ ॥౨౧౬॥ సుందరంబైనట్టి సుదతియీరీతిని। తన
తండ్రియొద్దను తానునిలుచుండె ॥౨౧౭॥ నిలుచున్న బాలను నందార
గనుబిలిచి। తనతండ్రితొడలపై తగనుంచుకొనెను ॥౨౧౮॥ భూసురో
త్తములెల్లబాలతిలకము జూచి। మూర్ఛిల్లిరొకకొంత మూఢమతులగు
చు ॥౨౧౯॥ అంతలో నిటదెలిసి యింతినిపరికించి। తలయూచి రాజుతో
తగగపలికిరిగా ॥౨౨౦॥ మా చిన్నిరాజునకు మీ చిన్నిసుందరి। రతిమన్మ
థునకట్లు రమ్యముగనుండు ॥౨౨౧॥ ఈయందమీచంద మీవన్నెచి
న్నెలును। ఇద్దరికినొకరీతి దిద్దినట్లుండె ॥౨౨౨॥ ఈరీతిగను పలికి ఇం
తిహస్తముబట్టి। ఆయురాదిక రేఖలపుడు పరికించి ॥౨౨౩॥ ఐదు
వతనమును ఆబాలికకుజూచి। సంతానరేఖల చాలపరికించి ॥౨౨౪॥
సతికిపతిసంయోగ సంతసంబులుజూచి। సంతోషమునవారు సకియ
చెయివిడిచి ॥౨౨౫॥ ధర్మాంగరాజుతో రభసమున బలికిరి। మీబాల
హస్తంబు మేలుగానుండె ॥౨౨౬॥ మీసుందరిని ఇపుడు మాటిమారాజు
నకు। ఇప్పించకోరెద మొప్పగాననిరి ॥౨౨౭॥ అనియిట్లు బ్రాహ్మణు
లు వినయంబుగాబలుక। ధర్మాంగరాజపుడు రాజసంబుగను ॥౨౨౮॥
ధర్మాంగరాజిపుడు ధరణిలో పుణ్యాత్ము। డెరుగుదుము ఆమాట మరిచె
ప్పనేల ॥౨౨౯॥ మీరిటను మాబాల మేలెల్ల జూసితిరి। మీరాజుకొ
మరుని మేముపరికించి ॥౨౩౦॥ చూచినపయిగదా సుందరినియి
చ్చుట। లగ్ననిర్ణయమపుడు లలితంబుగానగును ॥౨౩౧॥ ఆరీతిగను
బలికి ఆలిన్న్యకంబైన। తనపురోహితులను తగనుబిలిపించి ॥౨౩౨॥
విప్రపుంగవులార విన్నారయొకమాట। మనచిన్నిసుందరినిమాను
గానిపుడు ॥౨౩౩॥ తమరాజుసుతునకు తప్పకిప్పించుమని। అడగవచ్చి
రియిదిగో అవనిసురలిపుడు ॥౨౩౪॥ వారుమనబాలికమేలెల్ల జూచిరి।
మీరిపుడుఆరాజు మేలుచూడుండీ ॥౨౩౫॥ ధర్మాంగుడుండతడు ధరణీ
శులకుమేటి। గనుకవేగమె వెళ్ళికనుగొనగవలయు ॥౨౩౬॥ మీరుచూ
చినవెనుక మేలుగామరిలగ్న। పత్రికలువ్రాసెదము పరమహర్షమున
॥౨౩౭॥ ఆరాజసుతునకు అందచందముజూచి। బుద్ధులనువిద్యలను
శుద్ధులనుజూచి ॥౨౩౮॥ హస్తంబుపరికించి ఆయుస్సుపరికించి। ని
ర్ణయించుకమీరు నేడురావలెను ॥౨౩౯॥ తగనిట్లు సెలవిచ్చి తమ
పురోహితులనంపి। అచ్చటికివచ్చిన అవనిసురలకును ॥౨౪౦॥ ఘనము

గాకట్నాలు కడువేగఁ జెప్పించి। సెలవిచ్చి పంపిరి శీఘ్రంబుగాను
॥౨౯౧॥ వారు వీడుకొని దారిబడి నడచిరి। పెద పెద్ద మజిలీలు
పెంపుతో నంతను ॥౨౯౨॥ అతివేగమున నడచి ఆనందమున వారు। కనకా
పురము జేరి కనువేగమునను ॥౨౯౩॥ రాజమంత్రులతోడ బ్రాహ్మణు
లు వచ్చుటను। చెవిలోన జెప్పిరి చేరి యాభటులు ॥౨౯౪॥ చెప్ప
గా నారాజు తప్పక మూర్ఛిల్లి। కొంతదడవున లేచి చింతింపదొణగె
॥౨౯౫॥ ఏమి సేయుదు మంత్రి యేలోకమున జొత్తు। లోకమున నప
కీర్తి నాకు వచ్చెనుగా ॥౨౯౬॥ పెళ్ళికొడుకును వారు ప్రేమతో జూ
తురు। ఎవ్వరిని జూపింతు నీవేళ నేను ॥౨౯౭॥ చింతనొందుచు
రాజు వింతగా బలుకంగ। మంత్రిపుంగవుఁ డపుడు మానుగా బలికె
॥౨౯౮॥ ఇంత మాత్రముచేత చింత మీకెందుకు। నా కొడుకు చూపెదను
భూసురావళికి ॥౨౯౯॥ నా కొడుకు నే జూపి నెలతనిటు దెచ్చెదను। నీ
కింక మీకిక చింత నేడు రారాజా ॥౩౦౦॥ అనుచు దిగ్గున లేచి అతిసుంద
రాకారు। డైన తన సుతుని అపుడు బిలిపించె ॥౩౦౧॥ మేలుగా మ
స్తాబు పిల్లగా జేయించె। రచ్చలోనుంపించె రాజసంబుగను ॥౩౦౨॥
చూడవచ్చినవారి తోడుకొని రమ్మంచు। అరకాల నేపంపె అతిశీఘ్ర
మునను ॥౩౦౩॥ పంపగా నే వారు పరుగెత్తి పిలువంగ। భూసురులు వ
చ్చిరి భాసురంబుగను ॥౩౦౪॥ వచ్చిన వారిని వన్నెయైన స్థలమందు।
కూర్చుండ నియమించె కొంతతడవుండి ॥౩౦౫॥ మారాజు సుతు జూ
డ మీరు వచ్చితిరిగనుక। చూడుండి బాలుని సుందరంబెల్ల ॥౩౦౬॥ విద్యల
బుద్ధులను విరత్వము చాల। పరికించి చూడుండి బాలునికమీరు
॥౩౦౭॥ చదువు సాములు మిగుల సంగీత సాహిత్య। చతురత్వములు
జూచి చెలగి మీ రివ్వుండి ॥౩౦౮॥ విద్యలందున సభమి కొరతైన నుంటేను।
మా రాజుకేవలదు మనవ నేమీరు ॥౩౦౯॥ అని యిట్లు తగు మంత్రి అను
కూలముగ బలుక। విని బ్రాహ్మణోత్తములు వేడుకను బలికె ॥౩౧౦॥ ఓ
మంత్రి పుంగవా యేమి మునితోడ। మీ రాజు కొమరునికి తీరేటి కొ
దువ ॥౩౧౧॥ అనుచు ఆ బాలునిది అప్పుడు చెయి పట్టుకొని। హస్త రేఖ
లు జూచి అనుకూలపడిరి ॥౩౧౨॥ ధర్మాంగదుని సుతుడు నిర్మల చిత్తుం
డతడు। మా రాజుతో జెప్పి మనువు చేచ్చెదము ॥౩౧౩॥ తిరుగు మరు
గులు లేక తీరైన సుందరిని। ఇప్పించెదము ఇంక బప్పకో బడిరో ॥౩౧౪॥

ఆమాటకును మంత్రి యానందమగ్నుడై। వారితో డుతబలికె నేరుపు లరగను
॥౩౧౪॥ భూసురోత్తములార బుద్ధిమంతులుమీరు। మా రాజుగారిం
ట మాకమొకటిగలదు ॥౩౧౫॥ వారింటియిలువవన్నె వేసగానున్నది।
లోకమున నెన్నట్టి యాకారమొప్ప ॥౩౧౬॥ ఆమాటకనుమీరు యే
మంఘ రోయికన్న। చెప్పేను విన యొక్క చిత్రతి యొకటి ॥౩౧౭॥
పేరైనవారైన బెండ్లికొడుకునుపిచి। పరదేశమునకును పంపుట
యొలేను ॥౩౧౮॥ కత్తికి బాసికము కట్టతగినంచుకొని। సంభ్రమమును
తో రాకచక్కగా జరుగు ॥౩౨౦॥ కత్తికిని కాంతకును కంకణములతల
బ్రాలు। పోయించుతగబెళ్లి చేయింతురరవుడు ॥౩౨౧॥ మీరువంశమునం
దుత్తమ ఈలాగుండె। వారేమియంచురో మీరాజుగారు ॥౩౨౨॥ ఇలు
వరసునుడువళ్లు ఇంలోన నెవ్వరైన। తప్పించజాలరు ఎప్పటికైనన
॥౩౨౩॥ మీరాజుగారితో మేలుగామామావి। ఒంగినిప్పించి యీతె
ర గెల్లజెప్పి ॥౩౨౪॥ మీకాలనేర్పునమీరు మేదినీపతితోను। సంతసంబు
న జెప్ప సముహూర్తమయు ॥౩౨౫॥ తగిన కార్యంబులు మీకులసమకూ
చినా। పుణ్యంబుగలదనుచుబుధులు జెప్పెదరు ॥౩౨౬॥ ఈకార్యమం
తయుఇకనుమెవలన। మరివేగరావలెన్ను మంటలకాని ॥౩౨౭॥ మం
త్రిపుంగవుడిట్లు మాయపలుకులుబలుక। విని గమ్మునుండిరి విప్రపుంగ
వులు ॥౩౨౮॥ కట్నంబులనుఇచ్చె ఘనవస్త్రములనిచ్చె। భూసురు
లకావేళ అశ్వపరగను ॥౩౨౯॥ రాజమంత్రులయొద్ద సెలవుగైకొనినాల
వంది। తిరిగిచనుచెంచిరిమరి వారి పురికి ॥౩౩౦॥ నూరోక్తపురమునకు
మరివేగమే చేరి। రత్నాంగరాజుతో రాజసంబుగను ॥౩౩౧॥ ఓరా
జదేవేంద్ర బ్రహ్మగామీసెలవు। శిరసునధరియించి శీఘ్రంబుగాను
॥౩౩౨॥ కనకాపురమునకేగి ఘనుడైనధర్మాంగ। రాజునేమూపిచ్చిమేటిజ
ములరగను ॥౩౩౩॥ ఆ రాజుకొమరుని అతిసుందరాకారు। జైనట్టి
బాలుని ప్రపుటముంటమిగా ॥౩౩౪॥ విద్యలకవిజయించు బుద్ధులకుబృ
హస్పతి। ప్రజ్ఞలకు ఇంద్రుడై పెంపొందెనతడు ॥౩౩౫॥ మన్మథాకా
రుండు మరిచెప్పగానేల। ఆపాటిబాలుండు అవనిలోలేడు ॥౩౩౬॥
పదిథంబునమైననౌపుడు మనసుందరిని। ఇచ్చుటమంచిదె యెంచిచూడగ
ను ॥౩౩౭॥ అన్నిబాగున్నవి భువనిలోలేనట్టి। ఇంతొకటి వారింట వేరు
గానున్న ॥౩౩౮॥ పేరైనవారైన బెళ్లికొమరునివారు। పరదేశములకు

నుబంపకుండుమురు ॥౩౩౯॥ కత్తికేబాసికము కట్టించుకొని వేగ। సకల
సంభ్రమము లల. చాలగాతలిరా ॥౩౪౦॥ కత్తికకాంతపను కరమొప్ప
తెల్లబ్రాలుపోయుచు వితగబెల్లి చేయుంబ్రువారు ॥౩౪౧॥ ఈరీతి త్రయుం
ట లువరుసనుని పలికి। మరిమరియుతనతోడ మనవి చేసికొనిరి
॥౩౪౨॥ ఇలువరుసనడువక్లు ఇలలో నెవరైరి। తప్పించ వాల్లకు సుబ
ప్రసుంమరుగా ॥౩౪౩॥ ఘనము గాత్రమును ఘనచిత్తమందున। చిం
చివేగమే సెలవు ఈవలెను ॥౩౪౪॥ ఈరీతి బ్రాహ్మణులు నేప్పనబలు
కంగ। ఆరాజదేవేంద్రు డంతరంగమున ॥౩౪౫॥ కడుహర్షించి
చిగ్రక్కునుపలికెను। విప్రపుంగవులార నయ్యమియ ॥౩౪౬॥ రాజు
లరా రాజురాజు ధర్మాంగుండు। అరాజుతోనయ్య మందు మేము
॥౩౪౭॥ నడువడియెల్లు వారితో చినమాట। సుంప్రసిద్ధముగ
మాటి చేయుమయె ॥౩౪౮॥ అనుచుమంత్రులబిలిచి ఆలోచనలు చేసి।
వినయపుజాబు [illegible] సెబుగా వ్రాసె ॥౩౪౯॥ ఆజాబు చూచి చదివి ధ
ర్మాంగుండు। తనమంత్రి సేనాని ఘనము గా బలికె ॥౩౫౦॥ వినయ
యపుజాబులు నేడుమనకవివచ్చె। లగ్నము నేర్పరిచి లగ్నపత్రికను
॥౩౫౧॥ పనిబట్టిలు వ్రాయించి పంపించుమరి వేగ। తనవుసేవకమును
తలివావలెను ॥౩౫౨॥ అనుచు బ్రాహ్మణులతో నతివేగముననెంచు।
పత్తి లగ్నంబు పరికింపుడనగా ॥౩౫౩॥ భూసురోత్తములెల్ల పం
చాంగమిగూడి। పంచాంగము విప్పి పరికించిరపుడు ॥౩౫౪॥ కా
ర్తిక మాసమున కృష్ణపక్షము। గురువాసరమునందు శుభల
గ్నంబు ॥౩౫౫॥ చిత్తనక్షత్రంబు చెప్పుచున్నది। చంద్ర తారా
బలము చాల బాగుండె ॥౩౫౬॥ వేదశాస్త్రమునతేప మోదమున పరికిం
ప। మనసముహూర్తంబిది మంచిదేయనుచు ॥౩౫౭॥ విప్రులారా
జుతో వేడుకను జెప్పంగ। అప్పుడే వ్రాసి ఆశ్చర్యము ను ॥౩౫౮॥ తి
థివారనక్షత్ర విధులెల్ల వ్రాసిరి। లగ్నరాసులు చాల రాజసంబుగ
॥౩౫౯॥ రాజుగారీరీతి లగ్నపత్రికబంపి। అలరగా తన పెళ్లి యత్న
మునసుంచె ॥౩౬౦॥ రత్నాంగరాజచట లగ్నపత్రిక జూచి। తమవారి
తో జెప్పి తత్క్షణము లేచి ॥౩౬౧॥ తనమంత్రి సేబిలిచి తత్క్షణము
మనపురము। ముస్తాబు చేయుమని ముందు సాటించె ॥౩౬౨॥ తమ

వాతమీరలు తన పెళ్లి యత్నముకై। తగినబందోబస్తు తగ చేయవలెను
॥౩౬౩॥ లగ్నంబుదగ్గరయెను దివ్య రథ సముగనతివేగ। పందిళ్లు పాటలు
పరగ వేయించుము ॥౩౬౪॥ చుట్టాలకును వేగ శుభరేఖలను వ్రాసి। మన
సకలయత్నములు జరియుండగాను ॥౩౬౫॥ అని రాజు మంత్రులు అతి
యత్నమున గాంచి। అచట ధర్మాంగుండు సామంతవరులు ॥౩౬౬॥
చుట్టాలబంధువుల సూటిగా రప్పించి। పెళ్లియత్నము నపుడు వే
గ చేయించె ॥౩౬౭॥ పురముశృంగారించి పాలుపొందనొకవింత। మా
మిడితోరణాలు మానుగా గూర్చె ॥౩౬౮॥ ము. దుత్తగొడిసి పొందుగా
డేరాలు। వేయించు మనిపంపె వేగోంతరిని ॥౩౬౯॥ అపుడు
అంబారులు అశ్వాలుగట్టించి। చుట్టాలకొప్పించె సూటిమీరగను
॥౩౭౦॥ సొగసైన మంగోప్ప జున్నతి గుర్రాలు। వేలకొ
లదిగముందు వేగ నడిపించె ॥౩౭౧॥ అందలంబుల నుండి పొందైనపా
లకీల్। మండొందరికిచ్చె మానుగానపుడు ॥౩౭౨॥ పాలకీ మేనాలుల
క్షులు వేలిచ్చె। బంటువుల నడిపించె బాగుమీరగను ॥౩౭౩॥ సింహాత
లాటమూల్ అమరించె తోట్లకును। ఆగపల్లకివారు అపుడు దప్పించె
॥౩౭౪॥ తనుచేక కత్తికిని తగస్నానమాడించె। ముత్యాలబాసికము
మురుపుగాను ॥౩౭౫॥ పట్టు పరుపులమీద పల్లకీలోనుంచి। సిందూ
రతిలకంబు నొసటనుంచిరిగా ॥౩౭౬॥ భేరీడమామీలు పెద్దబూరలు
మ్రోసె। గనక పుత్రునేనాడు తరలించిరపుడు ॥౩౭౭॥ ఈ పెళ్లి కెల్ల లవా
రుఇరు బాగులను గొలువ। తురుపు గుర్రము చుట్టు మారినవఁ వగాను
॥౩౭౮॥ దొరలు సామంతులు బిరుదు గొడుగులుబట్ట। మన్నెరా
జులపముజు మారిచుట్టు నడువ ॥౩౭౯॥ ఈరీతి పెండ్లికి ఎలమిగాబం
పించి। తనమంత్రితో పల్కె ధర్మాంగదుండు ॥౩౮౦॥ నీ నేపుణ్యప్ర
జ్ఞయు నేడు గనబడెగాను। ఇంతిని దేవతెను ఇక జెప్పనేల ॥౩౮౧॥
మంత్రికిని రాజిట్లుమరి సెలవులివ్వంగ। సెలవందియామంత్రి వెల
మిగానపుడు ॥౩౮౨॥ అద్దాలపల్లకిని అపుడుతా గూర్చుండి। తరలిం
చుకొనివెళ్లె తనకత్తినపుడు ॥౩౮౩॥ పెదపెద్దమజిలీలు పెంపుగాన
డిపించి। మరివేగముగ జేరె మాణిక్యపురము ॥౩౮౪॥ పట్నంబు
పైగాను పట్టుసెమేనాలు। వేయించె జనమెల్ల వీలుగావిగిరి ॥౩౮౫॥
పెళ్లివారల రాక సేరైన రత్నాంగ। రాజుగారికి కబురు రావే

గబంప ॥౩౮౬॥ ఆకబురు వినగానె అతి వేగమున రాజు।
తనమంత్రివరులను తగబిల్వనంపి ॥౩౮౭॥ పెళ్లివారికి మీరు ప్రేమ
తో నెదురేగి। వేగవోయి కరండివిడిదికి వేళ ॥౩౮౮॥ అనిరాజు చెప్పంగ
ఆమంత్రివరులపుడు। సకలసంపదలతో చాలవేంచేసి ॥౩౮౯॥ పెళ్లి
వారిని చాల ప్రేమతో మన్నించి। విడిదిలోనికి వారు వేగరమ్మనగ
॥౩౯౦॥ ఆమాటకును వారు అతివేగమున లేచి। భేరీమృదంగాలు భో
రుమని మ్రోగ ॥౩౯౧॥ తమ్మటంబులు పెద్ద తాసమర్పాలును। రమ
డోళ్లుడక్కీలు రభసమున మ్రోగ ॥౩౯౨॥ ఇన్నివాద్యంబులును ఏక
మై చెలగంగ। తళుకొంచికొని వచ్చె తగకత్తినపుడు ॥౩౯౩॥ భోరుమను
నాదంబు ఘోరముగ పురినిండె। అప్పుడా పురజనులు ఆనందముగను
॥౩౯౪॥ పెళ్లివారలరాక ప్రేమతో జూడంగ। తమగృహంబులు వె
డలి తత్తరంబుగను ॥౩౯౫॥ చెంగావిచీరెల చెంగు లేపిడంగ। రవిక
ముడులునుపిడ రభసంబుగాను ॥౩౯౬॥ కొప్పు లేపిడంగ కుచములల్లా
డంగ। నడుములేయసియాడ నవకమలరగను ॥౩౯౭॥ పయ్యెదలు జా
రంగ పరుగెత్తి వచ్చిరి। కాళ్లనందెలు ఘుల్లు ఘుల్లు మనగాను ॥౩౯౮॥
ఆవచ్చు స్త్రీలను ఆ పెళ్లివారపుడు। కళ్లుకరువులు దీర గనివారలచ్చరి
॥౩౯౯॥ మాణిక్యబొమ్మలో మరునిపూములుకులో। వీరియందము
జూచి వింతయేయనిరి ॥౪౦౦॥ ఈలాటి యింతులు ఇటనుండగా బోలు।
మాణిక్యపురమని మరిపేరు గలిగె ॥౪౦౧॥ పేరుకన్నను మిగుల తీరుగ
నమరుచుండె। పట్నంబు పడతులు పరగనొకరీతి ॥౪౦౨॥ ఈరీతిగా
పెళ్లివారంత భ్రమపొంద। పల్లకీచుట్టున పణతులనుమూగి ॥౪౦౩॥
పెళ్లికొడుకును జూడ ప్రేమతో వారలు। ఒకరిమీదను ఒకరువంగి
చూచుచును ॥౪౦౪॥ అటుతిరిగి యిటుతిరిగి యెటుతిరిగి చూచినను। క
న్పించనబడె వారి కండ్లకంతటను ॥౪౦౫॥ ఇదియేమియో యక్క యిది
యేమి చెల్లెలా। కత్తికే బాసికముగట్టినారక్క ॥౪౦౬॥ ఇదియేమి మా
యమో యిదియేమి చిత్రమో। పెళ్లికొడుకే లేక పెళ్లియెట్లగును ॥౪౦౭॥
ఈలాటి పెళ్లిళ్ల నేలోకమున నైన। కనలేదు వినలేదు కలికిభువిలోన
॥౪౦౮॥ ఒకరి మొగములనొకరు వనితలటు జూచుకొని। తమలోన తమ
రిట్లు తలపోసికొనిరి ॥౪౦౯॥ అందులో నొకప్రౌఢ అందరిని విసుమను
చు। వారితో డను బలికె నేరుపలరగను ॥౪౧౦॥ వనితలారా మీరు ఒ

స్వాగానరన్న। ఇది మాయ పెండ్లియే యిది నిజము గాదు ॥౪౧౧॥ ఎంత
జేసినను హాయి యిలపతులు చేతురు। పాపకార్యంబులకు పాలుబడు
దురు గా ॥౪౧౨॥ పూర్వకథలను మీకు పొందుగా జెప్పెదను। వినర
మ్మన్నియంత వీనులలరగను ॥౪౧౩॥ పుడమిలో ప్రఖ్యాతి పుష్కరుండ
ను రాజు। మాయజూదంబాడి మహిమగల్పించి ॥౪౧౪॥ పతిభార్యలిద్దర
కు పటమొకటి కట్టించి। నలరాజు నేపంపె నాడు అడవులకు ॥౪౧౫॥
రాజులరా రాజు రాజు దుర్యోధనుడు। కపటజూదంబాడి కసికము లేక
॥౪౧౬॥ పంచపాండవులను వంచించి అడవులకు। పయనాలు గేడాలు
పంపెనా లేదా ॥౪౧౭॥ శ్రీరామచంద్రుండు సీతను వెదకుచు।
పొంచియుండియు వాలి ద్రుంచెనా లేదా ॥౪౧౮॥ తమలంక గుట్టంత
గ రామునకు జెప్పి। అన్నను జంపించె ఆ విభీషణుడు ॥౪౧౯॥ శని రాజు మా
యచేసును హరిశ్చంద్రుని। సకల బాధలు బెట్టి జగతిలో పలను ॥౪౨౦॥
ఈలాగునొక వనిత యిల సాటువలు చెప్ప మరియొక్క చెలి పలికె మా
నుగాన పుష్ప ॥౪౨౧॥ నగవారమాయలనె మగుప జెప్పితివిపుడు। అడవా
రల మహిమ నత్తి వివిన్నావా ॥౪౨౨॥ ముగని సెలవునకుంతి మనివెనటము
స్తురికి। పెళ్లియను కటసుమునాపె [illegible] నొకమనువు ॥౪౨౩॥ ఆతిపతిప్రతలం
టకవనిలో జెప్పెదరు। అత్రి పూర్వపుకథలు అలించ లేదా ॥౪౨౪॥ పంచపాం
డవులకు పడతి ద్రౌపదియనగ। నొక్కతే మరి పెనటవసితవిన లేదా
॥౪౨౫॥ ఘనపతివ్రతలంచుజనులు బొగడెదరిపుడు। భారతము వినరె
పుష్పపరిక్షించ లేదా ॥౪౨౬॥ కన్యప్రాయమునాడు కాంతెమంబోదం। ఆ
వాసితో పొందు అనుకునిగనెను ॥౪౨౭॥ తరువాత రావణుని సతిగ
భార్యయాయెను। వారి తప్పులు బట్ట వశము గాదరి ॥౪౨౮॥ గౌతము
ని భార్యయహల్యాయు [illegible] ఇంద్రుని గూడెనే యుండిన లేదా
॥౪౨౯॥ పరపురుషునితోటనే పదనెలలు తానుండి। మగడియు యోధ్య
ల [illegible] పరిణామునాడి ॥౪౩౦॥ కాపురంబులు చేసిరనెనులపకుశులను। చి
న్నా [illegible] సీతాదేవి ॥౪౩౧॥ పంచకన్యలు వారలెంచంగ
[illegible] మరి చెప్పగలరా ॥౪౩౨॥ ఈలాగునొక వనిత
యు [illegible] లు రెప్ప। మరియొక్క కాంత [illegible] మానుగా బలికె ॥౪౩౩॥
[illegible] మరి [illegible] వారి పరసలు లేవు పసిత
[illegible] ఒప్పు మున [illegible] అన్నైన

కృష్ణునిఅప్పుడు పెళ్లాడె ॥౨౩౫॥ అవనిలో ప్రఖ్యాత అపుడు రాధాదేవి।
అల్లునిజెళ్లాడెలతిపరోపెనవే ॥౨౩౬॥ కోమరొప్పశిష్యుని గూడదనకను
తార। చంద్రునిగూడినది చెలియవినలేదా ॥౨౩౭॥ ఈలాటివరుస
లు ఇలపతులయింటను। మరిపెక్కులున్నవి మాటలికనేటికి ॥౨౩౮॥
అనుచుపురజనులపుడు ఆవలీపలబుడుక। తలిరంచుకొనివచ్చె తగకత్తి
నపుడు ॥౨౩౯॥ పేరైనవిడిదిలో పెళ్లివారనిడింది। రత్నాంగిధరుడ
పుడు రాజసంబుగను ॥౨౪౦॥ రత్నాలపీటలను తగువరుసవేయిం
చి। వెండిఅరిటాకులు వేయించిరపుడు ॥౨౪౧॥ పిండివంటలుమిగుల
శ్రేష్ఠఫలములు। పచ్చళ్లునడియాలు హెచ్చుగాదెచ్చె ॥౨౪౨॥ సన్న
నియున్నములు చాయపప్పులునెయి। సకలపదార్థములు చాలవడ్డిం
చె ॥౨౪౩॥ పెళ్లివారినివేగ పిలుచుకొనివచ్చిరి। కాళ్లకునసీళ్లిచ్చి
కావించిబొట్లను ॥౨౪౪॥ కూర్చుండనియమించె కొదువేమిలేకుండ।
పంక్తిపంక్తికిదిరిగి పరికించిచూచి ॥౨౪౫॥ నేతులేమరితెచ్చి చేతుల
నుదగజార। వడ్డించిరొకకొంత వసితలందరను ॥౨౪౬॥ ఆరీతివడ్డిం
ప నారగించుచునుండిరి। ఆపెళ్లివారంత ఆనందముగను ॥౨౪౭॥ ప
సిడిపళ్లెంబుల పణతులేతెచ్చిరి। మారువడ్డనసేయ మరిపదార్థ
ములు ॥౨౪౮॥ గురుసుచంబులపైట కొంగులేదిగజార। పంక్తిపంక్తి
దిరిగి పణతులందరును ॥౨౪౯॥ తేటపుసోలింపు వాలుచూపుల
తోడ। పసిడిపళ్లెంబుల వడ్డించిరపుడు ॥౨౫౦॥ ఓరచూపులతో
డ జారుకొప్పులతోడ। పలపుబుట్టిపడంగ వడ్డించిరపుడు ॥౨౫౧॥
తప్తకాంచనకాంతి దళుకొత్తుమేనులతో। మెరుపుతీగెలలాగు వెలసి
దాసకులు ॥౨౫౨॥ వారిపన్నెలుజూచి వారిచిన్నెలుజూచి। మతి
భ్రమసుచుండిరి ఆపెళ్లివారు ॥౨౫౩॥ ఒకటికావలసి వేరొకటదె
మ్మనబోయి। మరియొకటితెమ్మని మరిపిల్తురపుడు ॥౨౫౪॥ ఏమికావ
లెననుచు ఇంతులుసుడుగంగ। మరియేమిలేదంచు మరుగుచెందుదురు
గా ॥౨౫౫॥ మొగమునుజూడంగ ముచ్చటలతో చాల। పనిలేకపిల్తు
రాపద్మగంధులను ॥౨౫౬॥ సరససల్లాపముల చాతుర్యములతోడ।
సకియలతో గూడిమాటలాడుదురు ॥౨౫౭॥ రత్నాంగినియింట ర
త్నంబులున్నట్టి। తళతళత్తళమెరయు తరుణిలోప్పచును ॥౨౫౮॥
ఈరీతివడ్డింప నెలమిగామరిపెండ్లి। వారంతతృప్తిగా ఆరగించిరిగా

॥౪౫౯॥ ఘుమఘుర్రుఘుర్రుమని తేజ్జిగ్రిక్కున లేచి। చేతులేగడిగిగ్రచె
లగివచ్చిరిగా ॥౪౬౦॥ పసిడిచెంబులనీళ్లు పణతులేవడ్డింప। హస్త
ములుగడిగిరి అతివింతగాను ॥౪౬౧॥ రతనాలపళ్లెములరాజురత్నాం
గదుడు। విడియంబులందించె వేగమందరకు ॥౪౬౨॥ తరువాతనారా
జుతడవుసేయకవేగ। కాళ్లగోళ్లనుమొదలుగలకార్యములను ॥౪౬౩॥
అతివేగచేయించి అప్పుడొప్పుగపెళ్లి। వారికేకబురంపె కోరికలుమీర
॥౪౬౪॥ సందెలగ్నముగనుక మరిజంపుసేయక। తలఁబ్రాలవేళనంచు
తగకబురులంపె ॥౪౬౫॥ కబురువినివారలు కడువేగమునలేచి। ప
దివేలదివిటీలు పరగవెలిగించి ॥౪౬౬॥ పెళ్లిపల్లకియపుడు ప్రేమ
తోనెత్తిరి। భేరీమృదంగాలు భోరుమనిమ్రోవ ॥౪౬౭॥ చె
ప్పశక్యముగాని చక్రంబులేకాల్ప। చిచ్చుబుడ్లేమొగసె చిత్రంబు
గాను ॥౪౬౮॥ ఆకాశమునమూసె అవలమూసెనోయనగ। రివ్వలే
యెగిరెను రువ్వుమనగాను ॥౪౬౯॥ ఇమ్ముగాపదివేలు కొమ్ములేగా
లెను। పూలవానను బోలి పొలుపుమీరగను ॥౪౭౦॥ మరితేరిపేలెన
ట్టి మహతాబులనుగాల్చి। పురమంతటనుపట్టపగలుగానపుడు ॥౪౭౧॥
బుల్లకట్టులమీద భాసిల్లగను మేజు। వాణీలుచేసిరి వారకాంతలును
॥౪౭౨॥ సకలసంభ్రమముల శంఖాలుపదివేలు। తలిరించి తెచ్చిరి తగ
కర్తినపుడు ॥౪౭౩॥ నీటుగాపురజనులు నివాళ్లిబట్టంగ। వరహాలు
మొహారీలువరుసనిచ్చిరిగా ॥౪౭౪॥ ధర్మాంగమండన్న ధరణిలోప్ర
ఖ్యాతి। పొగుడనిప్పించెపురజనులకపుడు ॥౪౭౫॥ ఈరీతిగానిచ్చి
యెలమిగామరిసింహ। ద్వారంబువాకిట కోరికలుమీర ॥౪౭౬॥ పే
రైనరతనాల పెళ్లియరుగులమీద। పసిడిపీటలువేసి బాగుమీరగను
॥౪౭౭॥ కర్తినచటనుంచి కడుహోమములుచేసి। శాస్త్రపద్ధతి
విధులుజరిగించిరపుడు ॥౪౭౮॥ కర్తితరపునమంత్రి కర్తవ్యమునకును।
శతమానమేగట్టె చెలియమెడనపుడు ॥౪౭౯॥ కర్తిచేతబుట్టి కర
మొప్పముత్యాల। తలబ్రాలబోసెనుతగమంత్రియపుడు ॥౪౮౦॥ పెళ్లి
కూతురుచేత ప్రియముగాముత్యాలు। కర్తికివేయించి కాంతలందగు
ను ॥౪౮౧॥ వారితరపునవీరు వీరితరపునవారు। దోసిళ్ల తలబ్రాలు
పోసిరావేళ ॥౪౮౨॥ ఈరీతితలబ్రాలు యింపొంగవేయించి। చక్క
జూపించిరి సుందరికినపుడు ॥౪౮౩॥ ఆయిదురోజులపెళ్లి అగున

రుసతప్పకను పెళ్లిచేసిరివారు ప్రఖ్యాతిగాను ॥౪౮౪॥ కొట్టకొస
రోజున నాగవెల్లియుజేసి। అపుడువసంతాలు అతిమోదమునను
॥౪౮౫॥ వారిమీదనువీరు వీరిమీదను వారు। జల్లులాడిరియెంతొసరస
ములరగను ॥౪౮౬॥ ఈరీతిగనుపెళ్లి అయిదురోజులుగడువ। తరు
వాతనామంత్రితగపయనమాయె ॥౪౮౭॥ రత్నాంగరాజపుడు రాజ
సంబలరంగ। కట్నంబులిప్పించెఘనమంత్రికపుడు ॥౪౮౮॥ సొగసైన
త్రైలోక్య సుందరికినప్పుడు। దాసదాస్యాదులను తరుచుగానపుడు
॥౪౮౯॥ పాడిమొదవలుగూడ పదివేలుఇప్పించె। గుర్రాలుయేనుగు
లుగొప్పగానిచ్చె ॥౪౯౦॥ మొహరీలుమూడలు కోరినట్లుగనిచ్చె।
సుందరికినావేళసూటిమీరగను ॥౪౯౧॥ తల్లిగారునుచాల తనచిన్న
సుందరికి। బుద్ధులుచెప్పంగబూనెనావేళ ॥౪౯౨॥ నాతల్లినాయ
మ్మ నాముద్దుబాలరో। నాచిన్నిరత్నమా ననుగన్నతల్లి ॥౪౯౩॥
చిన్నారిపొన్నారి చిన్నిముద్దులగుమ్మ। ననువిడిచివెళ్లెదవా నాతల్లి
కానా ॥౪౯౪॥ అత్తమామలమాట ఆటుగుదాటగరాదు। పొరిగిళ్ల
కెన్నడునుబోరాదుసుమ్మి ॥౪౯౫॥ వదినెమరదళ్లెల్ల వావివరుసలచే
త। ఏమాటలన్ననుఎదురాడబోకు ॥౪౯౬॥ మరుదులును భావలును
మరిహాస్యములుజేయ। చిన్నబోరాదమ్మచిన్నారిచిలుక ॥౪౯౭॥ పు
రజనులుఎవరైన పాలతిజూడగరాను। ఎమరేగరాదమ్మ ఇమిడియుండ
గవలెను ॥౪౯౮॥ పతికన్నముందుగా పవ్వళించగరాదు। పతిదైవమ
నిచాలభావించవలెను ॥౪౯౯॥ సూర్యోదయముదాక సుదతిపండ
గరాదు। పలువిచ్చిపలుమారుబలుకంగరాదు ॥౫౦౦॥ పతికన్నముందు
గా సతిభుజింపగరాదు। పతిమాటకునుమారుపలుకంగరాదు ॥౫౦౧॥
మాకుఅపకీర్తులు మరితేకఓయమ్మా। మాకుకీర్తులుతెమ్ము మాచిన్ని
చిలుక ॥౫౦౨॥ సొంపుగాత్రైలోక్య సుందరీనామము। లోకవాడి
కనువమ్మాలోలాక్షినీకు ॥౫౦౩॥ వాడికలుపోకుండ వసుధలోనీపాటి।
స్త్రీలకన్ననుమిగులవెలుగనుమమ్మ ॥౫౦౪॥ పుట్టిల్లుఎరువమ్మపొలతులకు
ధరలోన। అత్తిల్లునిత్యంబుఅబలలకునిజము ॥౫౦౫॥ ఈరీతిగనుబుద్ధి
ఇంపొందజెప్పుచును। మంత్రితోబలికిరి మానుగానపుడు ॥౫౦౬॥ ఓ
మంత్రిపుంగవా వరగుణధీరుండ। నీమాటనమ్మిమా నెలతనిస్తిమిగా
॥౫౦౭॥ మీరాజుమీయయ్య మీపెళ్లికొడుకును। మేముచూడగలేము

నీమహాత్మ్యమున॥౫౦౮॥ అదిగాకసుందరిని అప్పగించితిమిప్పు। ఇం
దనుకమాపట్టియిపుడుమీపట్టి॥౫౦౯॥ మీరాజుగారితో మీయయ్యగారి
తో। మానునవిగామీరు మఱ్ఱిచెప్పండి ॥౫౧౦॥ ముద్దరాలీబాల బు
ద్ధులేమెరుఁగదు। గనుక నేలాగైన గడుపుకొండనుము॥౫౧౧॥ ఆమం
త్రిచేతిలో ఆబలహస్తముపెట్టి। అప్పగించిరివారు అతిచింతగాను
॥౫౧౨॥ వాలుగన్నులనీరు వరదలైపారంగ। తలిదండ్రులకుచాలదం
డములుబెట్టె ॥౫౧౩॥ తగుపెద్దలకునెల్ల దండంబులనుబెట్టి। అత్త
వలందరియొద్ద అపుడుసెలవంది ॥౫౧౪॥ ఆవలీవలచెలులు హస్త
ములుబట్టుకొని। తీసుకునివచ్చిరి దేవిడీవరికి ॥౫౧౫॥ రత్నాలపల్ల
కిలో రమణికూర్చుండెను। బంగారుబొమ్మవలె భాసిల్లెనపుడు
॥౫౧౬॥ అరణవరణములతో అతివసుందరికపుడు। అంపకముచేసిరి
ఆతల్లిదండ్రి ॥౫౧౭॥ భేరీమృదంగాలు భోరుమనిమ్రోవంగ। త
ర్లించెనావేళ తగమంత్రివరుడు ॥౫౧౮॥ కత్తిపల్లకీముందు కాంతప
ల్లకివెనుక। నడిపించెనావేళ నాడెమలరగను ॥౫౧౯॥ అంతింతమ
జిలీలు వింతగానడిపించి। శీఘ్రముగతనపురము చేరువకునేగె॥౫౨౦॥
పెళ్లివారలరాక ప్రేమతోడనువారు। తగజాబులంపిరి ధర్మాంగ
దునకు ॥౫౨౧॥ ఆకబురువినగానె ఆనందమునుబొంది। తగినసంభ్ర
మముతో ధర్మాంగదుండు ॥౫౨౨॥ ఎదురుగావేంచేసి ముదమొ
ప్పుమంత్రిని। అతిమన్ననలుచేసి హితవుమీరగను ॥౫౨౩॥ ఓమం
త్రిపుంగవా ఓకీర్తిగుణధామ। సుందరినిదెస్తివిసూటిమీరగను॥౫౨౪॥
నీనేర్పుప్రజ్ఞయు నేడుగనబడులాగు। బాలనిటుదెస్తివి బాగుమీరగ
ను ॥౫౨౫॥ మంత్రిపుంగవుడిట్లు మన్ననలుగాంచి। మఱిమంచిదే
యంచు మంచిదేయనుచు॥౫౨౬॥సకలసంభ్రమయుక్తి సానిమేళా
లతో। త్రైలోక్యసుందరినీ తీసితెచ్చిరిగ ॥౫౨౭॥ పెళ్లికూతురున
పుడు ప్రియముతోచూడగను। కనకాపురపుప్రజలు కలవరముపడి
రి ॥౫౨౮॥ పడుచుతేచుచువారు పరుగెత్తివచ్చిరి। పసిడిబొమ్మలలా
గుభాసిల్లగాను॥౫౨౯॥ పురజనుల్లుఈరీతి మరిచుట్టుకొనినవుడు। తీ
సుకొనివచ్చిరి దేవిడీవరికి ॥౫౩౦॥ ఎరపప్పనాన్నలు ఇంతులేడిగద్దు
డిని। సారవేసిరివారు బాజుబాజులను ॥౫౩౧॥ సొగసైనత్రైలో
క్యసుందరికపుడు। చేతులూతలనిచ్చి చెలులుదెచ్చిరిగా ॥౫౩౨॥

మెరుపు మెరసినలాగు మెంతవెడలెనుగా। పల్లకీలోనుండి భామవిం
తగను ॥౨౩౩॥ చూడవచ్చినయట్టి సుదతులకందరికి। స్మృతిభ్రమము
జెందెను మరిచెప్ప నేల ॥౨౩౪॥ జిగ్గనకళ్లకు చీకట్లుగప్పెను। చూ
డజాలకవారు సొమ్మసిల్లిరిగా ॥౨౩౫॥ ధైర్యంబులందుకుని తమలో
నతమరపుడు। వర్ణింపవొడగిర వనితనంతటను ॥౨౩౬॥ ఇదియేమి
యోయక్కా యిదియేమిచెల్లెలా। ఈలాటిసుందరము యెన్నడెరుగ
ముగా ॥౨౩౭॥ తీర్చివ్రాసినయట్లు దిద్దిచెక్కినయట్లు। ఈబాల
సౌందర్యమింపొందుచుండె ॥౨౩౮॥ ముల్లోకములయందు ముఖ్యసుం
దరియనగ। నామముంచినవారునా కేశచంద్రులే ॥౨౩౯॥ పేరుకన్న
నుమిగుల తీరుగానున్నవి। ఈరూపమీరేఖ ఇపుడుచూడగను ॥౨౪౦॥
ఈబాలశృంగార మింపుగాజూడంగ। యతులకైననుగాని మతులుబో
వటవే ॥౨౪౧॥ సదతిరోయీబాల సౌందర్యమునుజూచి। సన్యాసి
యైనను సంసారిగాడె ॥౨౪౨॥ ఈవన్నెయీచిన్నెయిపుడుపరికింపం
గ। అవధూతలైనను ఆసపడరటవె ॥౨౪౩॥ నెలతరోయీబాల
యేతీరుజూచినను। జడలవారికిగూడ చెడిపోవుమనసు ॥౨౪౪॥ పాల
కాలకన్నుజూపితే పుణ్యములసుభువిలోన। ప్రీతిపుట్టునిజము పేదలకు
నైన ॥౨౪౫॥ ఈబాలచందంబు ఇపుడుజూచినయట్టి। స్త్రీలకేభ్రమ
మపుట్టె చెప్పసిగ్గౌను ॥౨౪౬॥ ఇంతచక్కనిబాల యేయింటనుండి
నను। కీరువెందుకుండును మరివారికెల్ల ॥౨౪౭॥ యెన్నెన్నిజన్మాలు
యికమనముయెత్తినను। ఈలాటిసుందరినిక జూడమమ్మ ॥౨౪౮॥ మన
రాజుకొడుకును మనముచూడగలేదు। కోడలునుజూస్తిమికోరికలరగ
ను ॥౨౪౯॥ ఆరీతిపురజనులు ఆశ్చర్యముగబలుక। సొగసైనత్రైలో
క్యసుందరియెయపుడు ॥౨౫౦॥ అత్తగారికిమ్రొక్కి అతిభక్తిమీరంగ।
మరిపెద్దలకుమ్రొక్కె మానుగానపుడు ॥౨౫౧॥ మ్రొక్కగానేయత్త
ముదితకౌగిటజేర్చి। కోడలినిముద్దాడి కొంతదీవించె ॥౨౫౨॥ అ
లయరుంధతియట్లు అయిదువతనముగలిగి। వసుధలోనిప్పుడు వర్ధి
ల్లుమమ్మ ॥౨౫౩॥ శచిదేవియింద్రుని చందమునవర్ధిల్లి। పుత్రసంతా
నంబు పొందుదువుగాత ॥౨౫౪॥ గౌరీశులనుబోలి మీరుమైత్రి కలిగి।
వర్ధిల్లవలెనమ్మ వసుధలోపలను ॥౨౫౫॥ అమ్మీలదేవియును యపుడు
దీవెనలిచ్చి। కోడలినితీసికొని వేడుకనుజనియె ॥౨౫౬॥ అత్త [illegible]లుని

ట్లుఅంతఃపురముచేర। ఎవరియిళ్లకువారు పగిరంతటను ॥౫౪౭॥ తను
వాతసుందరియు తగభక్తిమీరంగ అత్తమామలయొద్ద ననుకూల
యయ్యె ॥౫౪౮॥ తల్లిచెప్పినకన్న తగినభయభక్తులను। అత్తింటమె
సలుకొనె అపుడుసుందరియు ॥౫౪౯॥ తనతోడిచెలులతో తానుఘ
నముగనుండె। పవిధపునడువడి యెంచిచూచినను ॥౫౫౦॥ లోకవి
ఖ్యాతిగా లోలాక్షిసుందరియు। అత్తింటకొన్నాళ్లు అతిభక్తినుండె
॥౫౫౧॥ ఈరీతికొన్నాళ్లు ఇంతికేగడువంగ। పట్టశక్యముగాని
ప్రాయంబువచ్చె ॥౫౫౨॥ తీరైనకన్నుల నోరచూపులుబుట్టె। న
డకమరియొకవింత నవకమలరగను ॥౫౫౩॥ నడుముసన్నముదేరె
నాతిమైతీరపుడు। పసిడిచాయలుమించి భాసిల్లుచుండె ॥౫౫౪॥ ర
తిబంధములుచాల వ్రాయబడియున్నట్టి। చిత్తరువులనుజూచి చెలి
యనవ్వుచును ॥౫౫౫॥ పతిసతియున్నట్టి పద్ధతులుతాజూచి। తన
సాటిచెలులతో తానునవ్వుచును ॥౫౫౬॥ పట్టశక్యముగాని ప్రా
యమునకన్నులను। పొగరెక్కియాబాల మిగులదుఃఖించె ॥౫౫౭॥
పతిని జూచెదనన్న భావమున మదిలోన। వెదకుచుండెను చాల
యింతి వింతగను ॥౫౫౮॥ మేడలను మిద్దెలను మించుచావ
డివెంట। సందులనుగొందులను సకలగేహముల ॥౫౫౯॥ ఇరుకు
మరుగులువెదకి యెచ్చోటఁగానక। తనలోనతానపుడు తలపోయు
చుండె ॥౫౬౦॥ ఇదియేమిమాయయో ఇదియేమివింతయో। నేనువచ్చి
నమొదలు నేటిదాకయును ॥౫౬౧॥ మాటైనవినలేదు మరికన్లగన
లేదు। తల్లియునుదండ్రియును తలచరెన్నడును ॥౫౬౨॥ దాసదా
స్యాదులను తలచలేదెన్నడును। మాదిన్నరాజనుచు మరియెవ్వరై
న ॥౫౬౩॥ అనియిట్లుచింతించి అపుడుసుందరివేగ। కల్లనిజములు రెం
డు గానవలెననుచు ॥౫౬౪॥ గుణవంతురాలైన కొమ్మనొక్కతెఁబిలి
చి। యేకాంతమునతాను యిట్లనుచుబలికె ॥౫౬౫॥ నాయమ్మనా
తల్లి నాకుచెలికత్తెవు। నీకంటెచుట్టంబు నాకెవరుగలరు ॥౫౬౬॥
తల్లివైననునీవె తండ్రివైననునీవె। తోడబుట్టువుగూడ వేడుకలరగ
ను ॥౫౬౭॥ నేనువచ్చినమొదలు నేటిపర్యంతంబు। కలికిరో నాపతి
ని కనలేదునేను ॥౫౬౮॥ పరదేశమునకును బంపియున్నారేమొ। త
ల్లియునుదండ్రియును దలచరెన్నడును ॥౫౬౯॥ చుట్టాలుబంధువు

లు చూడవచ్చిరినన్ను। వార్లైననాపతిని వర్ణించలేరు ॥౫౮౦॥ ఇ
దియేమిమాయయో యిదియేమివింతయో। నాపురుషుచందంబు నాకింక
చెప్పుము ॥౫౮౧॥ నాతల్లి నాయమ్మ నావిన్నచేడెరో। ఉన్నదు
న్నట్లుగానొప్పుగాచెపుము ॥౫౮౨॥ అటపైసినాకిమ్మ మేలాగునుం
డునో। తరుణిరో యెవ్వరైనతప్పించలేరు ॥౫౮౩॥ అతఁడెట్లునుండ
రి అతిదీననుబాలిక। చెలికత్తెయటుపైని చెప్పదొడఁగెనుగా ॥౫౮౪॥
నా [illegible] పున్నాతల్లి నన్నడిగితివిగనుక। వినవమ్మచెప్పెదను వీనులలరగ
ను ॥౫౮౫॥ పాలకన్నెరుపుండు పున్నభోగియెతల్లి। పరీక్షించిచూడ
[illegible] ॥౫౮౬॥ ఇందుపాదములుగల్గు [illegible] వాలుక
లుండు। [illegible] వాడె నెలతనీమగడు ॥౫౮౭॥ [illegible]
[illegible] భూభారమెల్లను బూనగలవాడు
॥౫౮౮॥ శ్రీవిష్ణు [illegible] శివునికే కంకణము। నాగ [illegible] నా
[illegible] వాడు ॥౫౮౯॥ వసుధలో జనియించి [illegible] లో మూడు। పె
ద్దలోకనాయకుడు [illegible] నీమగడు ॥౫౯౦॥ పితృధనముగా [illegible] విప్పి చె
ప్పిననువు [illegible] నదికి తెలియక [illegible] గానడిగె ॥౫౯౧॥ చెలికత్తె
[illegible] చెప్పరావే [illegible] నాకేమి తెలియును నా [illegible] ॥౫౯౨॥
[illegible] అతిదీనతను బాలిక। [illegible]
తేటగాజెప్పె ॥౫౯౩॥ [illegible] నేల।
అత్త [illegible] ॥౫౯౪॥ నా [illegible] చెప్పక
[illegible] ॥౫౯౫॥ [illegible] సభ
[illegible] ॥౫౯౬॥
[illegible] కదుపిగు
నొంది ॥౫౯౭॥ [illegible] చెప్ప నా [illegible] నేనువాడు
[illegible] ॥౫౯౮॥ [illegible] నన్న।
[illegible] ॥౫౯౯॥ [illegible] వారి
[illegible] ॥౬౦౦॥ [illegible] సము
[illegible] ॥౬౦౧॥
[illegible] బాలిక। [illegible] చెలికత్తె [illegible] తేటగాబ
లికె ॥౬౦౨॥ [illegible] రత్నము [illegible] నీవిభునినడ
గుటనీవు [illegible] ॥౬౦౩॥ [illegible] బయ

పడకఅడుగుము భామరో యనిన ॥౬౦౪॥ ఆమాటకును లేచి అతివేగ
సుందరి। అత్తయుండెడిదరికిఅపుడు చనుదెంచె ॥౬౦౫॥ అత్తరో మా
యత్త ఆలింపుమీ మనవి। ఉన్నచందము నేను విన్నవించెదను ॥౬౦౬॥
నేను వచ్చిన మొదలు నేటిపర్యంతంబు। నావిభుని గనలేదు నాభాగ్యమే
మొ ॥౬౦౭॥ తల్లిదండ్రులు మీరు తలచరెన్నడు సుతుని। దాసదా
స్యాదులు తలచరెన్నడును ॥౬౦౮॥ పరదేశములకైన పంపించియుం
టిరో। ఏమాయెనో నాథుడెక్కడుండెనుగా ॥౬౦౯॥ ఉన్నదున్న
ట్లుగా నొప్పుగా చెప్పండి। చెప్పకున్నను నేను శీఘ్రంబుగాను ॥౬౧౦॥
ప్రాణేశ్వరై యిపుడు ప్రాణంబు విడుతును। అనుమానమిక వద్దు అత్తరో
వినుమా ॥౬౧౧॥ త్రైలోక్యసుందరియు తెంపుగా బలుకంగ। అమిత
లీదేవపుడు అవనిపై వ్రాలె ॥౬౧౨॥ కొంతసేపునకు దెలిసి అంతరంగము
నందు। చింతించి పలికెను వింతగా నపుడు ॥౬౧౩॥ చెప్పననేమౌనో
చెప్పకయు నేమౌనో। యికనేమి చేతునని యింతిచింతించె ॥౬౧౪॥ ఇ
ట్టపైనియిక నేను మఱుమాయలుంచితే। సుందరి బ్రతుకదు యెంతకీమా
య ॥౬౧౫॥ అనినానవములో తాను అధికసాహసమూని। కోడలా వి
నుమనుచు గొబ్బున నెయ్యెడ్చె ॥౬౧౬॥ నాపూర్వపుణ్యంబు నాభా
గ్యమేనందు। విశ్వంబులో తెలియంగ జరిగెనుగా ॥౬౧౭॥ నాగర్భవా
సమున నాగరాజే పుట్టె। పుట్టగానే మంత్రి పుడమిలో పలను ॥౬౧౮॥
పుత్రుడంచును వేగ పురములో చాటించె। మఱుమాయ గప్పించె
మంత్రిపుంగవుడు ॥౬౧౯॥ కత్తినే చూపించి కాంతరో నినుదెచ్చె। నే
మందు నేతల్లియిక జూడుమనుచు ॥౬౨౦॥ మూలనుండిన పెట్టె మంగ
ళికి తా దెచ్చి। కన్నీరులొలుకంగ కాంత తా బలికె ॥౬౨౧॥ పద్మరో
నీవిభుడు ఫణిరాజు చూడుమనుచు। దానిసుందరియెదుట ధరణిపైడించె
॥౬౨౨॥ పెట్టెమూతయు దీసి యిట్టట్టు కదపంగ। ఫణిరాజు పెర్వ
నిపగడెత్తి లేచె ॥౬౨౩॥ నాలుకలు గ్రక్కుచును నాశిపైనురుకంగ। ద
బ్బునను సుందరి ధరణిపై బడెను ॥౬౨౪॥ మొదలు తెగిపోయిన్న కదళి
కాంతరువట్లు। నిలుచున్నపాటున నె వెలతపడిపోయె ॥౬౨౫॥ తలకా
యు తెగినట్టి తగురు మొండెము లాగు। తరుణీమూర్ఛయు జెంది ధరణిపైబ
డెను ॥౬౨౬॥ గడ్డ దరివృక్షంబు ఒడ్డు తెగిపడ్డట్లు। చుక్క తెగిప
డ్డట్లు సుందరియు బడెను ॥౬౨౭॥ పడియొక్క జామునకు పడతిమూ

ర్భను దెలసి। దిగ్గనను తా లేచి గగ్గోలు పెడుచు ॥౬౨౮॥ అత్తగారి
నిజూచి అచట చెలులను జూచి। గుండెపై మొత్తుకొని కొమ్మయిట్లనియె
॥౬౨౯॥ అత్తరో మాయత్త అన్నలీదేవనుచు। పేరు జగతిని గలదు ప్ర
ఖ్యాతిగాను ॥౬౩౦॥ నీవంటి పాపిష్ఠ యేలోకమున లేదు। పాము కేన
న్నిచట పడతి జేసితివి ॥౬౩౧॥ నీయొద్దనున్నట్టి నెలతలకునైనను।
కనికరము లేదాయె కఠినాత్మురాలా ॥౬౩౨॥ ధర్మాంగ రాజపుడు తగ
దనకయీలాగు। పాపిష్ఠ మగుపనికి పాలుబడెనమ్మ ॥౬౩౩॥ పూ
ర్వజన్మమునందు పొలతిరో మీరిట్లు। ఈలాటి కార్యములు ఎన్ని చేసితి
రో ॥౬౩౪॥ ఆపాపఫలమిదియె అదిమిము వదలక। ఈజన్మమున మీకు
యిట్లకాపండె ॥౬౩౫॥ నరులగర్భమునందు నాతిరో యిదివరకు। శే
షుడు పుట్టుట జగతిలో లేదు ॥౬౩౬॥ శాస్త్రపురాణాలు చదివిం
చి విన్నాను। ఈవింత లేదెచట నెంతైనగాని ॥౬౩౭॥ చెప్పెడు కథలైన
చెప్పుకొన విన లేదు। పాడుపుడు కథలైన పాడుచుకొన లేదు ॥౬౩౮॥ నా
ల్గు యుగములయందు నడువళ్లు విన్నాను। ఈరీతి లేదుగా యెంతైనగాని
॥౬౩౯॥ బుధులు పండితులైన భువిలోన నిదివరకు। ఈవింత జెప్పుట
ను ఎప్పుడు విన లేదు ॥౬౪౦॥ పజాతి గర్భమున ఆజంతువులు బుట్టు। ఇతర
జంతువు పుట్టు పిలలోన లేదు ॥౬౪౧॥ మీనాడు ఈపింత మేదినిని జరిగె
ను। ఎంత పాపిష్ఠులో యీ జగములోన ॥౬౪౨॥ ఈవింత జూచిన
ను ఎంతమాత్రము మీకు। బుద్ధి రాదయ్యెను పొలతి యేమందు ॥౬౪౩॥
పూర్వకర్మ ముతమకు పుడమిలో జూపెనని। సిగ్గు లేదాయెను జేస్త్రి
రీపనులు ॥౬౪౪॥ నాయుసురు మీవెంట నాతిరో వదలకను। పదునా
ల్గు జన్మములు పట్టి కుడుపును గా ॥౬౪౫॥ ఇది ఘోర పాపంబు ఇది వద్దు త
గదనుచు। పట్నమున నొకరయిన పలుకలేదటవే ॥౬౪౬॥ ఇంతకఠినాత్మకు
లు ఈపురిని ఉండంగ। కనకాపురాఖ్యయు గలిగె గాబోలు ॥౬౪౭॥ పట్నం
బులోనున్న ప్రజలెల్ల నొకబుద్ధి। పుట్టి వ్రాసిన యట్టి బ్రహ్మ నన వలెను ॥౬౪౮॥
పంచమహాపాతకుల పట్నమందురుగాని। ఈపట్నమే కాని ఇట్టిదికగల
దా ॥౬౪౯॥ పామునకు మనిసిక్కని పరిణయము భువిలోన। తగదనుచు
నొకరైన తప్పించరైరి ॥౬౫౦॥ మాయమందులు కొన్ని మహిలోన జె
ప్పుదురు। నీకిటా బుద్ధిని గల్పించెననుచు ॥౬౫౧॥ రామరావణులకు
రణము గలిగించెనని। చుప్పనాతిది మహిమ జెప్పెదరు తొల్లి ॥౬౫౨॥

అర్థరాత్రిని నేను అనిరుద్ధు దెచ్చెనని। చిత్రరేఖను తొల్లి చెప్పుకొందు
రుగా ॥౬౫౩॥ అవనిలో నెవ్వారు అతిబుద్ధిమంతులని। కథ [illegible]రీతిగా వా
రుబుధులు చెప్పుదురు ॥౬౫౪॥ ధైర్యవంతగాను బోరుమని ప్రమోదం[illegible]గ।
నెలమి రావణుతో నలపుడు దలిరి గా ॥౬౫౫॥ పుట్టపగ లేమీరు గుట్టముగ
కత్తికిని। పెళ్లి జేసిరి రఘుపుంగవ ప్రజ్ఞ మీకౌను ॥౬౫౬॥ మీమాయ ప్రజ్ఞలను
మేము నిసరి రారు। నేడైన నాయొద్ద నాయుక నేల ॥౬౫౭॥ ఈయంబర
ముతోడ ఇలలోన బుట్టించి। బ్రహ్మ నాకిపుడిట్లు పవిత్రము జేసె ॥౬౫౮॥ రా
క్రిమికీటకాదుల క్రిందిజన్మమునందు। పుట్టుచు సుగిట్టుచును పొరలు
చుంటిరిగా ॥౬౫౯॥ ఈనాటికిని నన్ను ఇలలోన సిగొప్ప। నరజన్న
మెత్తించె నలినగర్భుండు ॥౬౬౦॥ పురములో పలనున్న పుట్టించె సె
బ్రహ్మ। విభుని సౌఖ్యంబులు ఇపుడివ్వరాదా ॥౬౬౧॥ పతిలేని యు
టువంటి పడతి యాపన్నమేల। పొడింటికెపుడంబు పగడగా నుండు ॥౬౬౨॥
విభుడు బొడ్డను లేని వెలగపండంగా నుండు। అపవిలో పలనెమ [illegible]డిన
ట్లుండు ॥౬౬౩॥ పతిసతి యనిసద్దరు పవిత్రింపని బ్రతుకు। అడవిగాచి
న వెన్నెలట్లుగా నుండు ॥౬౬౪॥ నాముద్దు ముచ్చటలు నా[illegible]మా
వారు। మారుపలెనసి మగుల వేడుక నేనాగ్రడి ॥౬౬౫॥ అలుగ సిహాఖ
రిని అతిమోహ్యాగ్నిన। [illegible] ॥౬౬౬॥
నావాంఛ ప్రియాంశలు నాయెడాలు నాకూడ। బాగ దగ్గున్న [illegible]
ట్లాయె ॥౬౬౭॥ దైవయత్నము ఇట్లు [illegible] ॥ పసిన [illegible]
ము వెళ్లు [illegible] ముప్పాలు ॥౬౬౮॥ చేసినసను [illegible] దే [illegible]।
నాకమల ఫలమిట్లు సన్నజెందదనుగా ॥౬౬౯॥ [illegible]
[illegible]నవస్త్ర। నాకులోక్షినమాలు మీరు చే [illegible] ॥౬౭౦॥ నా
[illegible] నాగరాజుని తోను। దివ్య [illegible] చ్చె [illegible]
॥౬౭౧॥ [illegible] చెప్పని మరి [illegible] చెప్పక [illegible] ట్టి [illegible]
ము [illegible] ॥౬౭౨॥ [illegible] గాని [illegible]బలు
క। [illegible] దని అపుడు ము [illegible] ॥౬౭౩॥ [illegible]
ని కన్నగులాగులుక [illegible]। సుందర [illegible] ॥౬౭౪॥
[illegible] విల్లు గొప్పగా బలి [illegible]। [illegible] నా
॥౬౭౫॥ కొడుకువైననుసే [illegible] నే। నిను [illegible] ని నే
టివాకయును ॥౬౭౬॥ దివ్యతిర పతు [illegible] చ్చె [illegible]। నే

డుపలికితివమ్మ నెలత నాతోడ ॥౧౭౭॥ తిరుపతులు తిరుగంగ తరుణు
లకు వశమగునా। కొండలును అడవులును గొప్పనదులుండు ॥౧౭౮॥
ఘోరమృగములు గలవు చోరులును గలరమ్మ। ఆడవాండ్రకు వశ
ము ఆదివట్టి మాట ॥౧౭౯॥ ఈ పేరు బెట్టుకుని ఇల్లు వెడలుచు నీవు
డు। పాము నొకపుట్టలో పారంగదోలి ॥౧౮౦॥ వ్యభిచారివై నీవు వ
ర్తించుటకె యిపుడు। ఈ బొంకు బొంకితివి ఇది నిజము గాదు ॥౧౮౧॥ అ
త్తగారీరీతి అతికఠినముగ బలుక। సుందరియు మూర్ఛిల్లి సూటిగా బలి
కె ॥౧౮౨॥ అత్తరో మాయత్త అవనిలో లేనట్టి। కఠినంబులాడెదవు
కాంతతగునటవే ॥౧౮౩॥ నా మంచిచెడ్డలు నా మదియు తెలియక।
యీరీతి బలుకంగ నోరెట్లు వచ్చె ॥౧౮౪॥ పంచభూతము లెరుగు పర
మేశుడెరుగును। నెలతరో నా మనసు నీకేమి దెలియు ॥౧౮౫॥ ఫణిరా
జు అయినట్టి పతితోడ నేగూడి। లోకమున తిరిగిన నా తప్పేమి
॥౧౮౬॥ పతిదైవమని చాల పాలించనటువంటి। పడతులకు తప్పేను
పరగ భువిలోన ॥౧౮౭॥ పతికి మారాడిన పడతులిట భువిలోన। కాకు
లై పుట్టెదరు కాంతరో వినవే ॥౧౮౮॥ పతికన్న ముందుగా సతి భు
జించినగాని। కుక్కజన్మంబౌను కొమ్మరో వినుమ ॥౧౮౯॥ పతికన్న
ముందుగా పవ్వళించిన యట్టి। పడతులె భువిలోన పందులౌదురుగా
॥౧౯౦॥ విభుడు చెప్పిన మాట వినని కాంతలు భువిని। కొండచిలువలు
గార కొమ్మరో ముందు ॥౧౯౧॥ మగనికిని వెన్నిచ్చి మారునడచిన గాని
గాడిదై పుట్టును కాంత ధరలోను ॥౧౯౨॥ నాథుండు బిలిచిన మోద
మున బలుకని। దోసకారే భువిని ఊసరిల్లౌను ॥౧౯౩॥ ఈలాగు మరి
కొన్ని యింతులకు తప్పులను। నాకేమి తప్పన్న నాతిరో వినుమా
॥౧౯౪॥ పతితోడ నేగూడి సతులు ముల్లోకములు। పరిత్రితిరిగిన నేమి
తప్పమ్మ ॥౧౯౫॥ అని యిట్లు సుందరి అత్తతో బలుకంగ। నీవా
తనాచాపులు అతివేగమునను ॥౧౯౬॥ సభలోను కూర్చున్న జననా
థునకు జెప్ప। ధర్మాంగుడు అపుడు తత్తరంబుగను ॥౧౯౭॥ మంత్రి
పుంగవులతో మరి పెద్దబుధులతో। అంతఃపురిముజూచి అతిశీఘ్ర
మునను ॥౧౯౮॥ అత్త కోడలు నిట్లు అపుడు బలుకుచు సుండ। ఆచో
టికే తెంచె ఆ మహారాజు ॥౧౯౯॥ మామగారిని జూచి మగువ సుందరి
యపుడు। గుండె బాదుకొనుచు గోలుమని యేడ్చె ॥౨౦౦॥ కోడలేరీతిగా

పెట్టెనెత్తి పైబెట్టె ॥౨౪౯॥ మంత్రిపుంగవులార మరిబుధులు పండితు
లు। శీఘ్రముగ మీరంత సెలవులివ్వండి ॥౨౫౦॥ అనుచు సుందరియ
పుడు అతి తెంపుగా నడువ। ఘోరమని వారంత గోలు పెట్టిరిగా ॥౨౫౧॥
దేవిడీలను దాటి దేదీప్యమానముగ। రాజవీధుల గడచె రంగుమీరగను
॥౨౫౨॥ పాలతి నడచుట జూచి పురజనులు యావత్తు। పర్వగెత్తి వచ్చిరి
పురవీధిలోన ॥౨౫౩॥ గుంపులను గూడుకొని గుజగుజలు పోయుచును।
కాంత నొకతెను జూచి కన్నీరు లొలుక ॥౨౫౪॥ తమలోన తమ రపుడు
తలపోయ దొడగిరి। స్త్రీలు పురుషులు గూడి విలుగాన పుడు ॥౨౫౫॥
ఇంత చక్కని బాల కీకష్టమబ్బెను। బ్రహ్మ వ్రాసిన వ్రాలు పాయ దేరి
కిని ॥౨౫౬॥ మంత్రిపుంగవు డిట్లు మటుమాయ గల్పించి। బాలనిచ్చ
టదెచ్చి బాగు జేసెను గా ॥౨౫౭॥ ఘోరపాపంబిది తెగడు తగదనకను।
ధర్మాంగ మం డపుడు తానొప్పుకొనెను ॥౨౫౮॥ రాజమంత్రులు ఇపు
డు రహస్యములు జేసిరి। గొప్పింటి నడువడికి తప్పులవి లేవు ॥౨౫౯॥
ఈలాటి కృత్యంబు ఇలజనులు చేసినను। అదిమి శిక్షింపను అధికారులు
వారు ॥౨౬౦॥ కొండంత తమ తప్పు కొద్దిగా నితరుల। గోరంత తప్పును
కొండ సేయుదురు ॥౨౬౧॥ అధికార్ల తప్పులు కనలేరు ఎవ్వరును। ఈ
ఘోరకృత్యంబు ఇలమీద గలద ॥౨౬౨॥ ఈలాగు కొందరు విలుగాబ
లుకంగ। అందులో మరి పెద్దలపుడు ఇట్లనిరి ॥౨౬౩॥ ఎందుకా రాజు
ను నిందింపబని లేదు। పూర్వకర్మంబిట్లు పోదు ఎవ్వరైన ॥౨౬౪॥ రా
వణాదుల ద్రుంచ రాముండు జనియించె। కైకను సందాయె కానరా
తొల్లి ॥౨౬౫॥ కురుసేన కూలంగ దరియయ్యె కాలంబు। శకుని కనినిం
దాయె చెప్ప నేటికిని ॥౨౬౬॥ ఘోరపాపము తాను కోరి చేసినయట్టి।
తొల్లి జన్మము కర్మ మెల్ల తప్పకను ॥౨౬౭॥ కరమొప్పు సారంగు కాళ్లుచే
తులు బోయె। చిత్రాంగికిని నింద శీఘ్రమున వచ్చె ॥౨౬౮॥ ఈలాటి నింద
లు ఇలలోన మరి కొన్ని। గలవ ద్రపరికింప కారణంబేల ॥౨౬౯॥ ఎవరిక
ర్మము వారి కెప్పుడును తప్పదు। నింద పైవారలకు జెందుచుండెను గా
॥౨౭౦॥ ఈరీతి కొందరు ప్రాకటంబుగ బలుక। మరికొందరప్పుడు మహా
నుగా దెలుప ॥౨౭౧॥ ఈలాటి పాపంబు ఇలలోన లేదగ్ర। ఒంటరిగ
నా బాలవనముకే పోగా ॥౨౭౨॥ రామావతారాన రమణి సీతాదే
వి। వనవాస మేగిన వాడుకం దురుగా ॥౨౭౩॥ రామలక్ష్మణుల తోర

మణి వెలసెనుగాని। ఒకరైన వెళ్లుటవార్త వినలేదు ॥౨౨౪॥ నలరాజు పాండవులు వాహరిశ్చంద్రుండు। మొదలైనవారలు ముదముతోడ తను దంపతులుజత గూడి వనముకెళ్లి నగాని। చెప్పకుండురు తొల్లి యెవ్వ రైనను ॥౨౨౫॥ ఈలాటి పాపంబు ఇలలోన ఎవ్వరికి లేదర్రి చూడగా లోకమైనను ॥౨౨౬॥ పురజనులు ఈరాగు మరిమరియు దుఃఖంపు। నాతి వెను వెంటను నడువ జొచ్చిరిగా ॥౨౨౭॥ జనులెల్ల యీరీతి తను వెంట నడువంగ। పణతి సుందరి యప్పుడు। పట్టణముదాటె ॥౨౨౮॥ మర్రిచెట్టుక్రింద మరి పెట్టె యునుదించి। తనతోటి చెలులతో తా బలికె నపుడు ॥౨౩౦॥ నాతులారా నాదు నగలు భూషణములెల్ల। రుద్రాక్షపేరులు భూషిగా తెండి ॥౨౩౧॥ అతిసుందరంబైన అంబరాలిక నేల। కాషాయవస్త్రములు గట్టుతానమ్మ ॥౨౩౨॥ అగరుగంధములెల్ల అతివేగము నదెచ్చి। విభూదిపాయ్యరే వేగనాకనెను ॥౨౩౩॥ అనియట్లు చెప్పించి అతివేగసుందరి। కాషాయవస్త్రములు కడువేగదాల్చి ॥౨౩౪॥ మే నిండవిభూది మేలుగా తాబూశి। మెడను రుద్రాక్షలు తడయకను దాల్చి ॥౨౩౫॥ చుట్టకుదురుగబట్టి గట్టిగా తాచుట్టి। నెత్తిమీదను బెట్టె నెలత త్రొక్కనను ॥౨౩౬॥ సూర్యచంద్రాదులకు సూటిగా తామ్రొక్కి। గగనభూదేవులకు కడువేడ్క మ్రొక్కి ॥౨౩౭॥ తలిదండ్రులకు మ్రొక్కి। తగ పెల్పులకు మ్రొక్కి। నాగరాజును మ్రొక్క నాతిగ్రక్కనను ॥౨౩౮॥ పెట్టెగ్రక్కున యెత్తి పెంపొందశిరసుపై। చుట్టుకుదురుశివముట్టుగానుంది ॥౨౩౯॥ నలుదిక్కులను జూచి నాతిఅంత రివద్ద। సెలవందుకుని నడచె శీఘ్రంబుగాను ॥౨౪౦॥ ఇంద్రియంబులుదుర్రించి ఏకచిత్తంబుగా। పతిభక్తి మీదనే పణతి నడచెనుగా ॥౨౪౧॥ యేచింత్తలునుమాని యెటువరిగిచూడకను। ఉత్తరాదికి నడచె తత్తరంబుగను ॥౨౪౨॥ అడవులను కొండలను అపుడు సుందరిగడచి। అతివేగమున నడచె। అబలయానపుడు ॥౨౪౩॥ సింహాద్రి మలయాద్రి నేపైనమలయాద్రి। ద్రోణాద్రి మొదలైన దొడ్డకొండలను ॥౨౪౪॥ కులపర్వతములెల్ల కొమ్మ గ్రక్కున నడచి। అతిఘోరవనములు అబలతాజూచి ॥౨౪౫॥ ఒకటిరెండును మూడునాలుగనాళ్లు డు॥ పదిరెండుదినములు పణతి తానడచె ॥౨౪౬॥ ఇదిరాత్రి ఇదిపగలు ఇదిరాయిముళ్లనక। అతివేగమున నడచె అతివసుందరియు ॥౨౪౭॥

ఈరీతిగానడచి హిమగిరికి తా నేగి। గంగబుట్టినచోటు గంగోత్రిజూ
చి॥౭౮॥ విష్ణుపాదమునుండి వెడలినదియౌగంగ పావనాకారను
చు పణతిగ్రికొనను॥౭౯॥ దండంబులనుబెట్టి నిండువేడుకతో
డ। పతిభక్తితోనందు పణతిములిగెనుగా॥౮౦॥ స్నానంబుచేయం
గ చలిచేతవడబట్టి। వద్దునున్నావారువనిత నేదిశి॥౮౧॥ మంటద
రినుంచంగ వెండ నేవడదీరే। తెలవచ్చియాబాల తేరిజూచెనుగా
॥౮౨॥ నాగరాజునుజూచి నాతిసంతోషించి। గంగనటుప్రార్థించె
గ్రకొననునడచే॥౮౩॥ గంగ నేధ్యానించి కడుదండములుబెట్టి ఆ
చోటతా వెడలిఅబలతామనుడి॥౮౪॥ అతివేగమునడచి ఉటహా
రిద్వారమునపట్నంబుతా జేరి పణతియావేళ॥౮౫॥ పరమసంన్యా
సులను బైరాగులున్నట్టి। మఠముతా జూచి మగువతానడచె॥౮౬॥
సూటిగాత్రిపురములు। కడువేగద్రుంచినాఘనుడనన్నేలు ॥౮౭॥
హరిమూర్తియున్నట్టి ఆలయముదరికేగ। విష్ణుమూర్తినిదలచి ని
వ తోడుతను॥౮౮॥ సాష్టాంగదండములు చాలగానర్పించి వేడు
కొనినా వెళ వెలజివింతగను॥౮౯॥ అలనాడుగజరాజు నాపదలుగ
డిపిన। ఆదివిష్ణుడునన్ను అరసిరక్షించు॥౯౦॥ మత్స్యావతారమున
మరిసోమకునుద్రుంచి। వేదములుదెచ్చినా వేల్పురక్షించు॥౯౧॥
కూర్మావతారమై కొండవీపునదాల్చి। సురలుగాచినతండ్రి అరసిర
క్షించు॥౯౨॥ దశరూపధరనీవు దయతోడరక్షించు। దీనపోషకనాకు
దిక్కునీవనుచు॥౯౩॥ హరిమూర్తికీరీతి అతిభక్తితో మొక్కె।
అచ్చోటతా వెడలి హెచ్చుగానడచె॥౯౪॥ బదరినారాయణముభా
మతా సేవించి। బదరికేదారంబు పణతిసేవించె॥౯౫॥ బ్రహ్మకపా
లంబు ఇమ్ముగాతా జేరి। అచ్చటనుస్వామిలకు అతిభక్తిమొక్కి
॥౯౬॥ పదునెనిమిదక్షోణి పోంచుకూలినచోటు। ఆకురుక్షేత్రంబు
అబలసేవించె॥౯౭॥ అచ్చోటనే వెడలి అతివేగమునడచి। చిత్రి
కూటముకేగెచెలియగ్రికొనను॥౯౮॥ ఒకరాత్రియచ్చోట నొప్పు
గాశయనించి। తులసిబృందావనము తొందరగ జేరె॥౯౯॥ శ్రీ
కృష్ణుపూజించి స్థిరముగాయింటింట పణతిగ్రికొనచూచి దండము
లుపెట్టె॥౧౦౦॥ కృష్ణవాసుదేవ కేశవ పరమాత్మ। అతివేగమునన
న్నునరసిరక్షించు॥౧౦౧॥ పూతకాంతకనన్ను పోషించురక్షించు।

కంసమర్దననన్ను కాసిరక్షించు॥ర౨౧॥ పాంచాలఆపదలు బాపి
నాతండ్రి। కరుణించురక్షించు పరమపావనుడ॥ర౨౨॥ శ్రీకృష్ణ
హరికృష్ణశ్రితజనపాలకా। పతిదానమిప్పించుపరగనన్నేలు॥ర౨౩॥
అనియిట్లుధ్యానించి వనితగ్రక్కునవెడలి। అతివేగముననడచి ఆ
యోధ్యజేరి॥ర౨౪॥ సరయునదియులోని సఖియస్నానము చేసె।
శ్రీరాముకోపలకు చేరెగ్రక్కునను॥ర౨౫॥ శ్రీరామజయరామ సీతా
పతేరామ। దానవాంతకరామ దయచూడునన్ను॥ర౨౬॥ ఇక్ష్వా
కకులతిలుక ఇందిరాపతిరామ। తారకాంతకనన్ను దయచూడుస్వా
మి॥ర౨౭॥ యీరీతియును కాంత సారెకును ధ్యానించి అచ్చోటతా
వెడలి అబలతానడచే॥ర౨౮॥ ప్రయాగపట్నం బుప్రియముతోడు
తచేరి। తిరివేణిస్నానంబు సఖియచేసెను॥ర౨౯॥ అచటస్నాము
లకెల్ల అతిభక్తితో మొక్కి। గ్రక్కుననుతా వెడలి కాంతతానడచే॥
ర౩౦॥ పవనాశనీ కాశీ పట్నంబుతాచేరి। కాశిగంగాలోను చేసె
స్నానంబు॥ర౩౧॥ కాలభైరవనపుడు కనుపెన్న సేవించి। అన్న
పూర్ణకు మొక్కె అతిభక్తితోను॥ర౩౨॥ విశ్వనాథునిగుడికి వెల
దిగ్రక్కునచేరి। సాంబమూర్తికితాను సాష్టాంగబడెను॥ర౩౩॥ ప
డిచేతులను మొగిచి పణతితాజోడించి। వేడుకొనినావేళ వేయువిధ
ములను॥ర౩౪॥ భూచక్రమేనీకు పాందుగారథమయ్యె। చక్రములువే
దములుకోరిచూడగను॥ర౩౫॥ కొమరొప్ప బంగారుకొండనీకునుయి
ల్లు। వేయ్యిజిహ్వలుభోగి వింటినారాయెను॥ర౩౬॥ అంబుజాక్షుడునీ
కు అతిఘోరశరమయ్యె। బ్రహ్మసారథియయ్యె. బాగుమీరగను॥ర౩౭॥
నుకలుబయలుగూర్చి సూటిగాత్రిపురములు। కడువెగ్రసించినాథు
డనన్నేలు॥ర౩౮॥ ఆదిదేవుడవీవు అప్రమేయుడవీవు। పార్వతీశు
డవీవు పరగరక్షించు॥ర౩౯॥ హాలాహలమ్ముమింగి అమరులనుగాచి
న। దయశాలినంనిపుడు దయజూడవయ్య॥ర౪౦॥ విశ్వనాథునియి
ట్లు వెలదిస్తోత్రముజేసి। కోటిలింగాలపుడు కొమ్మదర్శించి॥ర౪౧॥
పంచక్రోశముదిగిరి పణతిగంగయుదాటి। రామనగరను చేరగనేగ్ర
క్కునను॥ర౪౨॥ అచ్చోటవ్యాసులకు। అతిభక్తితో మొక్కె। తడ
యకను ఆవేళ తరుణినడచెనుగా॥ర౪౩॥ ఘనపట్నముకుజేరి గ్రక్కు
ననుసుందరి। అప్పగయలనుతిరిగెనిప్పతోడుతను॥ర౪౪॥ పాల్గా

ణానదిలోన పణతిస్నానముజేసి। విష్ణుపాదముజూచివేగసేవించె
॥౨౪౫॥ అచ్చోటనే వెళ్లిఅతిగ్రక్కునడచి। వైద్యనాథముజేరె। వ
నితతానపుడు॥౨౪౬॥ అచటున్న స్వాములకు అతిభక్తితో మ్రొక్కి।
మరునాడుబయలెళ్లె మగువతానపుడు ॥౨౪౭॥ కపిలముని అలనాడు
జపముచేసినచోట। కలకత్తపట్నంబు కలికిజేరెనుగా॥౨౪౮॥ వే
యుమోములతోడ వెలయంగనంబుధిలో। గంగాసంగమువద్ద కలికితా
ములిగి॥౨౪౯॥ సాగరంబుకుపదియు సాష్టాంగములుచేసి। గంగకు
నుతా మ్రొక్కి గ్రక్కునను వెడలి॥౨౫౦॥ పణీతివ్రాయారను పాలడిగి
మరి వెచ్చి।ఫణిరాజు క్షేపట్టెపః భక్తితోను॥౨౫౧॥ తారసిల్లినయట్టితగు
ఫలంబులుతానుభక్షింపుచును వేగపణతితానడచే॥౨౫౨॥ కడువేగము
ననడచి కటకంబుతా చేరె। రెండుమహానదులలో మెండుగాములిగి॥౨౫౩॥
పాలతివేగమెనడచి భువనేశ్వరముజేరి। అచ్చోటస్వాములకు అబలతా
మ్రొక్కి॥౨౫౪॥ అచటనుండి గడచె అతిభక్తితో వేగ। పురుషోత్తము
ను జేరె పాలతియా వేళ॥౨౫౫॥ మార్కండేయములోను మరిసీతగుం
డములో। యింద్రద్యుమ్నములోను యింతితాములిగె॥౨౫౬॥ ఆమహా
నదిలోను అబలస్నానముజేసె। ఆవటావృక్షముకు అతిభక్తిమ్రొక్కి
॥౨౫౭॥ కోపిలకుమున్నారు కోమ్నతావలగాని। గర్భగుడిలోకేగి
కాంతగ్రక్కునను॥౨౫౮॥ స్వామికినిపదివేలు సాష్టాంగములుజే
సి। వేడుకొనినా వేళ వెలదిపించతగను॥౨౫౯॥ శ్రీజగన్నాయక శ్రితజన
పాలక। భువనరక్షణకు బుద్ధావతార ॥౨౬౦॥ మధుకైటభా
దులనుమదములణచినతండ్రి। శీఘ్రముగజతకూచు శ్రీజగన్నా
థ ॥౨౬౧॥ నీలాచలనివాస నిఖిలజనరక్షక। దీనపోషకనాథ దయ్యా
సేకను॥౨౬౨॥ మరికొన్ని యీలాగు మనసులోనిడికొని। శ్రీజగ
న్నాథంబు శీఘ్రముగనడచే। ॥౨౬౩॥ గంజాముచత్రిపురి కనుమోడ
మ్మునడచే। ఆబరంపురమపుడు అబలతానడచే॥౨౬౪॥ అతివేగ
మునడచె ఆదికూర్మముజేరి। కూర్మగుండములోను స్నానముతాములి
గె॥౨౬౫॥ ప్రాకారముకుచుట్టు ప్రదక్షిణముచేసి। గర్భగుడిలోజే
రె కాంతగ్రక్కునను॥౨౬౬॥ శ్రీకూర్మనాయక శ్రితజనపోషక।
శ్వేతాచలనివాస। శీఘ్రముగబ్రోవు॥౨౬౭॥ మందరాద్రినెత్తి
మరిహరలుగావినా। ఆదికూర్మవతారా అరసిరక్షించు॥౨౬౮॥ మూడు

మూతులు నీవె మూడు గుణములు నీవె మూడులోకములకు మూలంబు నీ
వె॥౧౯॥ పతిదానమిప్పించి పరగ నన్నేలంగ। దిక్కు నీవిక నాకు దీన
పోషకుడ॥౨౦॥ ఈరాగుమరి కొంత ఇంటితా వేడుకొని। ఆపవూ
ర్ణము వెడలె మోదమున నడచె॥౨౧॥ అరసవిల్లియు జేరి అతిభక్తితో
నుతను। సూర్యనారాయణుని సూటిగా మ్రొక్కె॥౨౨॥ ఆశ్రీకాకో
ళంబు అతివేగమున జేరి। నాగవళినదిలోన నాతితా మునిగె॥౨౩॥
ధర్మేశ్వరునకపుడు కోటిదండంబులెట్టి। ముఖలింగమును జేరి ముదితగ్రు
క్కునను॥౨౪॥ వంశావళీనదిని వనితస్నానము జేసి। ముఖలింగమూ
ర్తికి మోదమలరగను॥౨౫॥ పదివేలు దండములు భక్తితో నర్పించి।
అబలతా నడచెను సంగాము జేరి॥౨౬॥ మూడేళ్ల సందున ముదితశ్రీ
కృష్ణునిగ। సంగమేశుని మ్రొక్కె సాష్టాంగములను॥౨౭॥ అచ్చో
టనే వెడలి హెచ్చుగా తానడచి। రామతీర్థము జేరె రమణి గ్రక్కున
ను॥౨౮॥ రామకుండములోను రమణి స్నానము జేసి। గర్భగుడికే
తెంచె కడుభక్తితోను॥౨౯॥ రామమూర్తికి వేగ రమణి చేతులు
మోడ్చి। అతిభక్తితో మ్రొక్కె అతివసుందరియు॥౩౦॥ రఘుకులాం
బుధిసోమ రామావతారుండ। హరధనుఃఖండన యరసి రక్షించు
॥౩౧॥ ఖరదూషణాదులను మదమణంచి కూల్చిన। శ్రీరామమూర్తి న
ను శీఘ్రమున బ్రోవు॥౩౨॥ బలశాలియగువాలి బలమణంచిన తండ్రి
ఈపట్ల నను బ్రోవు ఇందిరారమణ॥౩౩॥ కపిసేనతో నేగి కడలిక
ట్టగగట్టి। లంకపై నేగిన రామ నన్నేలు॥౩౪॥ కుంభకర్ణాదులను
కూల్చిరణమున నీవు। రావణుని గొట్టిన రామ నన్నేలు॥౩౫॥ రామ
మూర్తికి అపుడు ప్రేమతో నుతమొ్రక్కి। అచ్చోటనే వెడలి శీఘ్ర
ముగను॥౩౬॥ పద్మనాభము జేరి పణతి అతివేగమున। కొండమీదకు
నెక్కి కొమ్మ స్వామికిని॥౩౭॥ పదివేలు దండములు పణతి వారపించు
చి కొండదిగి శీఘ్రమున కొమ్మ తా నడచె॥౩౮॥ సింహాచలము వెళ్లి
శీఘ్రముగ కొండెక్కి। హనుమంతు ద్వారంబు నటు తా నడచె॥౩౯॥
గంగధారలోను గ్రక్కునను తా మునిగి। గర్భగుడికే తెంచె కాంత
ఆవేళ॥౪౦॥ మున్ముందు తా దిరిగి ముదిత సాష్టాంగములు। అతిభక్తితో
మ్రొక్కి అబల తానపుడు॥౪౧॥ ఉగ్రనరసింహామై ఉక్కు స్తంభము
నందు। ఉదయించితివి తండ్రి మదనజనక॥ ౪౨॥ పరమభక్తులగాచ

ప్రహ్లాదుగావిన। నరిసింహామూర్తియైకనన్నేలుకోస్వామి॥౭౯౩॥ కన కకశిపునిబట్టి కడువేగమ్రింగిన। నరహరిఅవతారనన్నేలుకోస్వామి ॥౭౯౪॥అప్పన్నకీలాగు అతిభక్తితోమ్రొక్కికొండదిగినడచెకోమ్మగ్ర కర్కనను।౭౯౫॥ అతివేగఉప్పాక అబలగ్రక్కునజేరి। వెంకటేశ్వరుని। అబలతామ్రొక్కి ౭౯౬॥ అచ్చోటవెడలి హెచ్చుగాతానడచి వంటి మామిడిదాటె వనితయావేళ॥౭౯౭॥ శ్రీరామమునుజేరి। శీఘ్రమున సేవించి। సర్పవరమునుజేరెసఖియతానపుడు ॥౭౯౮॥ తరుణిఅచ్చ టవ్వెడలి ద్రాక్షారమునజేరి। భీమేశ్వరుని మ్రొక్కెభామయావేళ ॥౭౯౯॥ అమరరామంబును కొమరరామంబును। నందిగ్రామంబును నాతిసేవించె॥౮౦౦॥పంచరామములిట్లు పణతితాసేవించి। కోటిపల్లి యుజేరెకొమ్మతానపుడు ॥౮౦౧॥ మాతృద్రోహముబాపు। మరిగౌత మిగంగ గోదావరీలో నాకొమ్మతామునిగె ।౮౦౨। సోమలింగానకు భామగ్రక్కున మ్రొక్కి। ముక్తేశ్వరముజేరె ముదితతానపుడు॥౮౦౩॥ అచ్చోటసేవించి అతివేగమునడచి। అంతర్వేదియుజేరె అబలతాన పుడు ॥౮౦౪॥ లక్ష్మినరసింహులకులలనతాసేవించి।ధవళేశ్వరముజే రి తక్షణంబునను ॥౮౦౫॥సాంబమూర్తికిచాల సాష్టాంగములజేసి రాజమహేంద్రము వెళ్లెరమణియావేళ ॥౮౦౬॥ కోటిలింగాలపుడు కొమ్మసేవించి। కొవ్వూరుగోవూరుకోరిసేవించె॥౮౦౭॥తరుణిఅట్టుపై నడచి దక్షిణాదియునున్న।ఉరపకులుయాపత్తుతిరిగితామగుడి॥౮౦౮॥ ఇంద్రపాలంబునూఇంతిశేవించి। శ్రీవెంకటాద్రియును శీఘ్రముగనడ చె ॥౮౦౯॥ శ్వేతాద్రిసేవించి చేడెవేగమెనడచె। భద్రాద్రికినిజేరె భామయావేళ ॥౮౧౦॥ గోదావరిలోన కొమ్మస్నానముజేసి। రా మమూర్తిగుడికిముదితతాచేరి ॥౮౧౧॥ గుడిచుట్టుదండాలు కోమ లొప్పముమాన్యా। కొమ్మతాలలనాకోర్కెసేవించె ॥౮౧౨॥ సాష్టాం గదండములు చాలగానర్పించి। వేడుకొని నావేళ వెలదివింతగను ॥౮౧౩॥ శ్రీరామజయరామ శీతాపతేరామ। లోకపావనరామ నీ కుదండంబు ॥౮౧౪॥ మూడుమూర్తులకెల్ల మూలమైనటువంటి। ఆ దివిష్ణుడవన్న దరసిరక్షించు ॥౮౧౫॥ పదునాల్గుభువనములు పాలిం చినాశ్రీపతిదానముప్పింపరగనన్నేలు ॥౮౧౬॥ ఈరీతిమరికొ న్నిరీతులావేడుకొని। అచ్చోటనేవెడలెఅతివనడచెనుగా॥౮౧౭॥కొం

పలునూతనపులనుగొన్నకొన్నియుగడచి। నైమిశారణ్యంబునాతి చేరెను
గా॥౯౧౭॥దైవఘటనము చేతతారసిల్లిరితనకు। మునులుకొందరుఆచట
ముదితకావేళ ॥౯౧౮॥ మాండవ్య కౌండిన్యమౌద్గల్యగార్గేయకపి
లుండుచాండిల్యకౌశికుడుమొదలు ॥౯౨౦॥ వాసిష్ఠఆత్రేయవాల్మీక
జమదగ్ని। మొదలయినమునులకునుముదితదర్శించె॥౯౨౧॥ పాముపె
ట్టెనుడించి పడిపడియుసాష్టాంగ। దండంబులనుబెట్టెతరుణియావేళ
॥౯౨౨॥ మునులారఘనులార ముల్లోకవందితులు। మొరలించపినరయ్య
ముదితఅన్నియును॥౯౨౩॥ అనియిట్లుధ్యానించి తనపుట్టుపూర్వం
బు। యావత్తుతాజెప్పె ఇంతియిట్లనియె ॥౯౨౪॥ పరమపావనులా
రపతిచావనమిప్పింపి। కరుణతోనన్నేలుకర్తలనుమీరు॥౯౨౫॥ నాకు
పతియైనట్టి నాగరాజునుమీరు। పత్రగించండని చెలియగ్రక్కునను॥
౯౨౬॥పాముపెట్టెయుమూత పణతిగ్రక్కునదీశి। మునులముందర
బెట్టె ముదితతానపుడు॥౯౨౭॥ పెట్టగానేపాము దిట్టముగపడగెత్తి।
మునులుమీదికినడచెఘనపింతగాను॥౯౨౮॥ఫణిరాజునేజూచి పరమపా
వనులయ్యి। మునులంతఆశ్చర్యములబొందెనపుడూ॥౯౨౯॥ యీచి
లువరాజుతో యిలలోనగలయట్టి। దివ్యతిరుపతులన్ని తిరిగితినితం
డ్రి॥౯౩౦॥ యేచోటతిరిగినా యేనదిలోమునిగిన। మొదటినాకమంబ
బువదలలేదయ్య ॥౯౩౧॥ అనియిట్లుసుందరి అతిదీనతనుబలుక।
మునులంతకనుగొంచి ముదితకిట్లనియె ॥౯౩౨॥ దివ్యతిరుపతులంటతి
రిగినానంటివి। పేరుపేరులుమాకుకోరిచెప్పుముగా ॥౯౩౩ ఘనపతి
వ్రతసీపు గనుక సీనోటను। వాటిపేరులు విన్న కోటి పుణ్యంబు
॥౯౩౪॥ పుణ్యంబుమాకబ్బు పాలతిసీనోటను। తిరుపతులు పేరుల
సుతేటగాదెల్పు ॥౯౩౫॥ అనియిట్లుమునులంత ఘనముగాబలుకంగ।
చేతులనుజోడించి చేడెదెల్పెనుగా ॥౯౩౬॥ వినరయ్యము [illegible] రఘున
చిత్తములతోడ। భువిలోనుతిరిగినా పుణ్యభూములను ॥౯[illegible] ఆకా
శగంగయు అతిపాపనాశనియు। పంపాసరోవరము [illegible]గసేవిస్తి
॥౯౩౭॥ హేత్రావదికముద్యవేగవతిహేమవతి। గాయి[illegible]చకా
పిలవారాహి ॥౯౩౯॥ తామ్రపర్ణియుసింధు [illegible]యును
గోముఖియుస్వర్ణముఖికోరిసేవిస్తి ॥౯౪౦॥ పరపినాకి[illegible] వారా
హిగరుడాది। కాళిందినదిలోనగ్రక్కుననుమునిగె ॥౯[illegible]॥ సప్తము

ఖిగంగయు సంగమైనా చోటు। బ్రహ్మముఖిదనచోటు పరగ సేవిస్తి
॥౯౪౨॥ మందాకినీకుబ్జ మణిముక్తనదికొంత। అగ్ని తీరుద్ధతీఅపుడు
సేవిస్తి॥౯౪౩॥ యోనందశయుబాగు వనరంగనేజూస్తి। క్ష్మాపానశని
శుభనము గాజూస్తి॥౯౪౪॥ మాదవసాయిత్రి మాలినీబలు వేణి। గావిం
నియు మొదలుగాబలు తీర్థములనూ॥౯౪౫॥ మహియేశ్వఘనదియు
మరిసింహాతత్రాణ। గోకపావనజూస్తి ప్రకటంబుగను౯౪౬॥ బ
హుక్షీరనదియును బాగుగాగుణాణు। జ్ఞానదాయినిజూచిపూని సే
విస్తి॥౯౪౭॥ చంద్రపుష్కరణీయు స్వామిపుష్కరణియు। సత్యపు
ష్కరణీయు నేను సెవిస్తి॥౯౪౮॥ హేమపుష్కరణీయు ప్రేమతో
సింహాద్రి। పుండరీకేశ్వరుని పొందుగాజూస్తి॥౯౪౯॥ కాళీశ్వరి
జూచి కడువేగగిరిజూచి। గోమతేపురిజూచి గోకర్ణమెళ్లి ౯౫౦॥
కామోదికీజూచి కడుకురుక్షేత్రంబా। బదరికాశ్రంబపుడు బాగుగా
జేరి॥౯౫౧॥ ద్వారకయును సేవించి చేరిసంగామంట। నారాయణా
శ్రమమునాడెళ్లివెళ్లితిని॥౯౫౨॥ కేదారపీశ్వరుని మోదమున సేవిస్తి।
బృందావనము పోతిపొందుగానపుడు ॥౯౫౩॥ పాండురంగుని కపుడు
పట్టుగా సేవిస్తి। వెంకటాద్రికి వెళితి వేడ్కమీరగను ॥౯౫౪॥ నైమిశ
ము సేవించి నాడుమధురకు వెళితి। శ్రీకృష్ణపురికపుడు శీఘ్రంబుగాను
౯౫౫॥ రంగనుండిరమెళ్లి రంగడిని సేవిస్తి। పంచక్షేత్రముచూస్తి బా
గుమీరగను ॥౯౫౬॥ అతివేగమునన డచి అనంతగిరి కెళితి। వృషభాచ
లంబెళితి వేడ్కమీరగను ॥౬౫౭॥ మాయావిసేవించి మరికుంభకోణం
బు। శ్రీశైలమెళితిని శీఘ్రంబుగాను ॥౯౫౮॥ కంచిపురికేతెంచి ఘ
నవరదరాజులను। అతిభక్తితో మొక్కుచోప్పటవెడలి ॥౯౫౯॥ కన
కాపురంబెళితి కడుజనార్దనమెళితి। పుష్కరుని సేవిస్తి పొందుమీర
గను ॥౯౬౦॥ కైలాసగిరికెళితి కడుహిమాద్రికి వెళితి। స్వామిశైల
ముచూస్తి ప్రేమతోనపుడు ॥౯౬౧॥ అరుణాద్రిసీలాద్రి అమంగళా
ద్రియు॥ అత్రికూటాద్రియునపుడు సేవిస్తి ॥౯౬౨॥ గోవర్ధనగిరియు
ను కోరి మైనాకంబు। గంధమాదనగిరికిగ్రక్కునను వెళితి ॥౯౬౩॥
మహేంద్రాచలంబెళితి మరిసింహగిరివెళితి। వింధ్యాచలంబెళితి వే
డ్కమీరగను ॥౯౬౪॥ చక్రవాలకమెళితి చక్రతీర్థంబెళితి। గో
మతీగిరికేగి కోరిసెవిస్తి ॥౯౬౫॥ ఘటికాచలంబును మహరంగస్థల

మును। జంబూనదికేగి జాగుశాయగను ॥౯౬౬॥ హస్తినాగిరి
చూచిఆపంచకావనం। కాంచీపురినందపురి శీఘ్రముగచూస్తి॥౯౬౭॥
మణికూటమందిరం మరికాంచపాదంబు। వేదపాదముచూస్తి మోదమ
లరగను॥౯౬౮॥ క్షీరాబ్ధివైష్ణవము। శ్రీకృష్ణతీర్థంబు।నందపాదముజూ
స్తి అందమలరగను॥౯౬౯॥ అప్పుడుసుబ్రహ్మణ్యునతివేగసేవించి।
ఆపరాపాత్రంబు అప్పుడుసేవించి ॥౯౭౦॥ స్మృతిపురంనూపురంఅతివే
గసేవిస్తి। రుద్రపాదంబెళ్లితిరూఢిమీరగను ॥౯౭౧॥ పంపాపురంవెళ్లి
పరగనేసేవించి। కాళహస్తికివెళ్లితికడువేగముననను॥౯౭౨॥కన్యాకుమా
రియు కడువటాదిపిజూస్తి। వాతపురికాశ్మీర ఖ్యాతిగాజూస్తి॥౯౭౩॥
వైకుంఠపురిజూచి వరిశంఖతీర్థంబు। వేదారణ్యంబును మోదమునజూ
స్తి॥౯౭౪॥పంచనాదంబెళ్లితి పంచతీర్థంబెళ్లితి। శ్రీమత్సగిరిజూస్తి
శీఘ్రంబుగాను॥౯౭౫॥ శ్రీనాథంజూస్తి శ్రేష్ఠమునతివేగ। అగ
నాథవారదం అప్పుడుసేవిస్తి॥౯౭౬॥ బ్రహ్మాండనదియును భగవతీన
దియును। సరస్వతీసేతువ పరగసేవిస్తి॥౯౭౭॥ ఉభయకావేరిలో
అభయమిమ్మనిఅడిగి। తిరపతులుసేవించి తిరుగజాలకను॥౯౭౮॥ దం
డకారణ్యంబు తగుగడచివస్తిని। మృగముకైనాగాని అగుపడవుతం
డ్రి॥౯౭౯॥ పులుబుకారంబైతె పుణ్యంబుగలదంచు। బుధులుజెప్పగ
వింటి హంసగాతండ్రి ॥౯౮౦॥ యిపుడుజెప్పినకన్నయిలలోనమరి
కొన్ని।తిరపతులు తిరిగినను తెరపిలేదాయె॥౯౮౧॥ వాటిపేరులుజె
ప్పవశముగాదికతండ్రి।యింతకన్ననులావుతిరపతులుగలవు॥౯౮౨॥
మేలుగానాగుణము విలుగాజూతమని। అడిగితిరఘునులార అడిగితిరి
ఇపుడు ॥౯౮౩॥ పుడమిలోపలనున్న పుణ్యభూములుచాల। తెలిపితి
నిమీకన్ని తెలియకుండినవె॥౯౮౪॥ తెరపిలేనటువంటి తిరపతులుతిరి
గితిని।కమలగర్భనికైనకరుణరాదాయె॥౯౮౫॥ఇంతశృంగారముఇ
లలోనరత్నాంగ రాజుగర్భమునందు తేజమలరగను॥౯౮౬॥ ఆడ
జన్మముగనుక జూడిటు పత్రిలేమి।సేయంగనాకిటు పరమధర్మంబు
॥౯౮౭॥ గరళకంఠునికైన కరుణరాదాయెను। పక్షివాహనుడైన ర
క్షింపడాయె॥౯౮౮॥ ఈపట్లతమ్ములైన కాపాడకున్నను।ఫణిరాజుతో
గూడి ప్రాణముల్వీడుదు॥౯౮౯॥ అనియిట్లుసుందరియు నతిదీనతను
బలుక। మునులు అతికరుణతో ముదితకిట్లనిరి॥౯౯౦॥ జవ్వనిపిస్తిని

మేము తెరిపిగా జూచితిమి। నీపతియు చందంబు నీకు జెప్పుదుము॥౯౯౧॥
పూర్వజన్మమునందు పుడమికిని రాజితడు। యేడుదీవులు తాను యేకచ
క్రిముగను॥౯౯౨॥ ఎదురునదురును లేక ఏలుచుండును కొంత। కాలం
బునకునితడు కామరంబునను ॥౯౯౩॥ బ్రాహ్మణులు భూములు పం
డనివ్వక తాను। ఆతురుబడి గాదున్న అట్లాలను బెట్టె ॥౯౯౪॥ అగ్రి
హారంబులు హత్రముగావించుచును। ఆసాపఫలమిట్లు అనుభవంబా
యె॥౯౯౫॥ బ్రాహ్మణుల శాపమున పాముదూపును గల్గె। రమణిరో
నీవల్ల రాజు యైయెయితడు॥౯౯౬॥ నీపుణ్యమునయితను నెట్లైనరా
జౌను। తప్పకుండగ గల్గు గొప్పసుఖములు యు॥౯౯౭॥ చిరకాలముగ ఇ
కను సృష్టిలోమీరలు। దంపతులు సుఖముగా వర్ధిల్లు తారు॥౯౯౮॥
పుత్రులను పౌత్రులను పొలుపొందు సంపదయు। దనధాన్యములతోను
ధరణివర్ధిల్లు ॥౯౯౯॥ అలఅరుంధతిలాగు అయిదవతనము గలిగి
ఘనపతివ్రతవీవు గనకవర్ధిల్లు॥౧౦౦౦॥ మాదీవనలు నీకు మఱువరాత
ప్పకను। దాఖలా గాముందు తరుణి గాంచు॥౧౦౦౧॥ ఇలలోన సంగ
పతులు యెన్నియును తిరిగితిమి। పడమటకు చిన్నగా పణతిరో నడుమీ
౧౦౦౨॥ తారసిల్లిన యట్టి తగితిరపతులు నీవు। శేవించుచుంటున్న శీ
ఘ్రముగ నడచి॥౧౦౦౩॥ పడమటంబు ధదిసి బ్రహ్మాసుండము గలదు।
పాము పెట్టైతో గూడి పణతిరో నీవు॥౧౦౦౪॥ తెడయకను స్నానంబు
తరుణి జేసితివేని। నాతిరో యీపాము నరనాథుడౌను॥౧౦౦౫॥ పతి
తోడనే గూడ పణతి నీనగరిని। శీఘ్రముగ వెళ్లెదవు చెలియ దప్పదుగా
॥౧౦౦౬॥ అని యిట్లు మునులంత అతివేగమున బలుక। సాష్టాంగదండ
ములు నాలనపించె॥౧౦౦౭॥ మునుల వద్దను సెలవు ముదిత తా దీసుకొని
పాము పెట్టె బట్టుకొని పణతి నడచెను గా॥౧౦౦౮॥ కడువేగమున నడ
చి ఘటికాచలము గడచి। అరుణాచలంబును అతివేగ నడచె॥౧౦౦౯॥
ఇంద్రాచలంబు నడు యింతి తా వలగొని। శ్రీవెంకటాచలము శీఘ్రమున
నడచె ౧౦౧౦। శ్వేతాద్రి దక్షిణంబి చెలనందపురి జేరి। వృద్ధపురియును చూ
చె వెలది తానప్పుడు॥౧౦౧౧॥ వ్యాఘ్రపురి గోస్తిపురి శీఘ్ర గడచెనపు।
బదరికాశ్రమము జేరె భామయా వేళ॥౧౦౧౨॥ సుగ్రీవునాశ్రమము సుదతి
కన్నులజూచి। నారాయణాశ్రమము నాతి సేవించె॥౧౦౧౩॥ ఆకాశనగ
రియు ప్రీతి భక్తిన [illegible]ము పరమదాశ్రమము గడచె భామయా వేళ ॥౧౦౧౪॥

మంగళగిరియును మరి కనకగిరియును। కనకాంబరగిరియు కాంతసే
వించె॥౧౦౧౫॥ కోదండగిరియును। కొమ్మతా సేవించె। అంజనా
గిరియును అళ్వారగిరియు ॥౧౦౧౬॥ పాండురంగాగిరియు పశుపా
లగిరియును। చెన్నకేశ్వరగిరియు చెలియతా జూచె ॥౧౦౧౭॥ కో
దండగిరియును కొమ్మతా సేవించి। గరుడగిరిసేలగిరి కాంతసేవిం
చె ॥౧౦౧౮॥ మేఘపర్వతస్థలము మెలతతా సేవించి। శ్రీనివాసస్థలము శీ
ఘ్రముగ జూచె ॥౧౦౧౯॥ వాణీస్థలంబును వరదభూస్థలమును। బ్ర
మరస్థలంబును భామ సేవించె ॥౧౦౨౦॥ అటుపైని అడవిలో అబల
తానడుచుచును। చిత్రమైనటువంటి చెట్లజూచెనుగా ॥౧౦౨౧॥ యే
మిశోభితా। వెలగమామిడిచెట్లు। కరకవుశిరకితాడి కంబతరువులు
ను ॥౧౦౨౨॥ నాగపున్నాగపి నసమామిడిచెట్లు। శాల్మలీమాకంద
చంపకంబులను ॥౧౦౨౩॥ తింత్రిణీవటకుబ్జతియ్య మామిడిచెట్లు।
తాలహింతాలాది తరువులేజూస్తు॥౧౦౨౪॥ సాలరసాలాదిచందనా
వృక్షాలు। దాలిమ్మమైమయ్యున్నదబ్బతరువులును ॥౧౦౨౫॥ ఖర్జూర
మందార ఘనసారకుందనా। నారికేళములపుడు నాటజూచుచును
॥౧౦౨౬॥ ఆశ్చర్యములు బొంది అతివేగనడుచుచును। ఘనమృగంబులు
జూచి కాంతగ్రక్కనను ॥౧౦౨౭॥ యేనుగులుసింహములు యేకమై
నొకచోటు। చెలగులాడుచునున్న చేష్టలేజూచి॥౧౦౨౮॥ పంచలను
రేచులనుపొందుగానొకచోట। కలసి మెలగుచునున్న కాంతతాజూచి
॥౧౦౨౯॥ పెద్దపులులును లేళ్లపెంపుగాజతగూడి। ఆటలాడుచునుం
డ అతిపింతజూచి ॥౧౦౩౦॥ కణుతులును దుప్పులును ఖడ్గమృగంబు
లు। కొండగొర్రెలుజూచె కొమ్మతానపుడు॥౧౦౩౧॥ కోతులును న
క్కలును కొండముచ్చులుగూడి। తనచుట్టునడుచుంగ తరుణిభయపడక
॥౧౦౩౨॥ వనములోగలయట్టి వనమృగంబులు గాంచి। నారిచాల
జూచుచును మనవభయపడక ॥౧౦౩౩॥ పక్షిజాతి మడుగులను పట్టుగా
నిలుపునని। ఏకచిత్తముతోడ ఇతినడవగను ॥౧౦౩౪॥ నెమలి
పిట్టలుచాల। నెరిపురులు విప్పుచుని। ఆటలాడుచునున్న అందముటుజూ
చి ॥౧౦౩౫॥ పిచ్చుకతెడ్డగలును పెనుకులాడుచునుండ। ఆవింతగనుగొ
ని ఆశ్చర్యపడెను ॥౧౦౩౬॥ కొంగలను బకిరెలునుగూడి వకకొలనలో।
నీళ్లుదాగుచునున్న నెలతగనుగొనెను ॥౧౦౩౭॥ కాకులను చిలుకల

ను కలసివకచోటున్న। గెద్దలును కోళ్లువకవద్దనుండెనుగా॥౧౦౩౮॥
ఈలాటిచిత్రములు ఇంతతాఁగనుగొనుచు। తనమనసులోతానుతగ
మెచ్చుకొనుచు॥౧౦౩౯॥ జాతివైరము లేదు జంతుజాలములకు। యిది
పుణ్యభూమనుచు యింతిమెచ్చుచును॥౧౦౪౦॥ ఆవనములోనున్న। ఋవ
ధూతతాపసులు। దరిశించిసేవించి తరుణినడచెనుగా ॥౧౦౪౧॥ ఘో
రవనమున యిట్లుకొంతభయపడకుండ। కమలాక్షికదలెను గడచినా
యింతి ॥౧౦౪౨॥ అడవులిట్లాగడచి అతివేగమునసడచి అంగమాళ్వి
వ. త్రిశీళవంగదేశములు ॥౧౦౪౩॥ కర్నాటమారాట కాంభోజకురు
మత్స్య। హంసలకొంకణపరదేశ్యములు ॥౧౦౪౪॥ సోఖసూరాశెనగో
శపుల్లిందాద్రిది నేపాళదేశ్యాలు నెలతకానవుచు ॥౧౦౪౫॥ యీపుణ్య
దేశ్యాలుచూపింపుచున్నట్టి। దైవాలసేవించెతరుణినడచెనుగా॥౧౦౪౬॥
అతిదూరమునసడచెలలచటనుజెంద్రంగి। అతివకష్టముజూచి అజునిదయ
చేత ॥౧౦౪౭॥ అల్లంతదూరానతెల్లని వుడకంబు। కిళ్లకునుగానొ
చ్చె కాంతకంత్రటను ॥౧౦౪౮॥ ఆగంగనేచూచిఅతివేగమునసడచి।
గుండంబుధరిజేరెకోమ్మ గ్రిక్కునను ॥౧౦౪౯॥ పముప్పెట్టుబడించి
భామగ్రిక్కునదిగిచి। దోసిళ్లతోనీరుఆనదీరగను ॥౧౦౫౦॥ దాహంబు
బుచ్చుకొని దరిజేరిగట్టునను। దబ్బనటుగూర్చుండె తరుణీవరదవి
॥౧౦౫౧॥ నలుదిక్కులనుజూచి నరులెవరులేకుండా। మనసులోభ
యమంది మగువదుఃఖించె ॥౧౦౫౨॥ నాలుగుసముద్రాల నడుమ
ధ్యనున్నట్టి। దవ్యతిరపశులెల్ల తిరిగివచ్చేనిసి ॥౧౦౫౩॥ సకలదైవా
లకు సాష్టాంగదండములు। వేడుకొంటినిచాల వేయువిధములను
॥౧౦౫౪॥ వకదేముడైనను యికనన్నుకరుణించి। రక్షించుడాయను ప
క్షినైనసిగా॥౧౦౫౫॥ యీపైనితిరిపశులు యికత్రిగఖ్యాలకన। యీగంగ
లోబడియికప్రాణమిడుతు॥౧౦౫౬॥ సాటబోటుంతోటిసరిగానుభూమి
లో। రక్షించదాయను పక్షివాహనుడు ॥౧౦౫౭॥ వసుధలోనా
యీటువసితలెల్లసుకాల। తమపతులతోగూడి ధన్యలైయుండ్రి
॥౧౦౫౮॥ భువిలోనులేనట్టి అవమానమొచ్చును। పాపము కనుగతినై
తియేమందుయికను ॥౧౦౫౯॥ యీజన్మమున నాకు యీసుఖముచా
లును। యీపైసిద్ధి[illegible] ఇదిమంచికాదు॥౧౦౬౦॥ అనియిట్లు
మరిచాల అబలతాచింతించి। నాథుడైనటువంటి నాగేంద్రుజూచి

౧౦౬౧॥ నా ప్రాణనాథుండ నా గేస్త్రిగుణధామ। నీవారలను బాపి
నిన్ను దెచ్చితిని ॥౧౦౬౨॥ ఇచ్చోటనిను విడచి ఇక నేను బోతేను। న
రులెవరు జూచినా నా గేస్త్రనిన్ను ॥౧౦౬౩॥ పామునుచూచినవారు పట్టి
చంపుదురే ముదిమ్ముమారిన చావు దేవుడిట్ల ప్రాంచె ॥౧౦౬౪॥ దంపతు
లుజతగూడి ధరనెల్ల తిరిగినా। తప్పు లేదని దెప్పి ముప్పువచ్చెనుగా
॥౧౦౬౫॥ నీతల్లి వద్దనె నిన్ను దిగనాడకను। యెద్దబాపి దెచ్చితిని క
డుపాపనైతి ౧౦౬౬॥ పూర్వజన్మమునందు పూని జేసినకర్మ। బా
యికనువచ్చిపుడు పట్టుకుడి పెనుగా ॥౧౦౬౭॥ ఈజన్మమునకిక ఇచ్చో
టవిడచినా। పాపంబు ముకనైన బాయకుండెనుగా ॥౧౦౬౮॥ యెరి
గి జేసితితప్పు యేమున్నదనుచు తండ్రి। ఆబుద్ధులు చెప్పిన మాటకి
జము ॥౧౦౬౯॥ రత్నాంగి రాజింట రంజిల్ల జనియించి। నా రాజ్యపట్ట
నైపరగన్నెనిస్తి ॥౧౦౭౦॥ ఇంతకష్టము నాకు ఇలలోన వచ్చెవి। తె
లియజాలకతండ్రి చు కన్నైతినిగా ॥౧౦౭౧॥ కలలోన ఈలాటి కష్ట
మొస్తుందని। తెలియనైతి తండ్రి ఇలలోనపుడు ॥౧౦౭౨॥ బ్రహ్మ
వ్రాసినవ్రాలు బాయదెవ్వారికిన। చింతించవలతేయు పంతగానపుడు
॥౧౦౭౩॥ దిక్కునను తాలేవి దశలెల్ల పరికించి। దైన్యమూర్తియు దీన
దిట్టతనముగను ॥౧౦౭౪॥ నాథుడైనటువంటి నాగరాజును దీసి। పుడ
మిపైదిగనాడి భుసలుభుసలనుచు ॥౧౦౭౫॥ ఘోరముగనుండెరీ గొప్ప
ట్టి మేన్వాగ హాహాకారభ్రహ్మాదులందరును నిరి॥౧౦౭౬॥ ఈరీతితను చాల
ఘోరదుఃఖమునొందె। కొండంత దుఃఖమున్నదలకొమ్మ నెలివందె॥౧౦౭౭॥
ధైర్యంబు తాజెంది దైవాలనందరికి। దప్పుగింతలు పెట్టి ఆపుడు వే
డ్కె ॥౧౦౭౮ హాహాకారబ్రహ్మాదు లందరును కరుణించి। ఘననాగరా
జును కాపాడవలెను॥౧౦౭౯॥ ముక్కోటిదేవతలు మునులంత్రపిల
రయ్య। ప్రాపుమీరలునుండి ఫణిరాజునిపుడు॥౧౦౮౧॥ దిక్పాల
కులు అష్టరుద్రులుమీరు। భోగిరాజును ఇపుడు పోషించవలెను
॥౧౦౮౨॥ సూర్యచంద్రులుమీరు సాటిగావినరయ్య। ప్రాణనాథుని గా
చి పాలించవలెను॥౧౦౮౨। గంధర్వకిన్నెర కింపురుషముఖులు। నా
నాథునకునిపుడు కాపాడవలెను॥౧౦౮౩॥ పంచభూతాలిపుడు వం
చనలు సేయక। ఫణిరాజునను ఇపుడు పాలించరయ్య ॥౧౦౮౪॥ తల్లి
దండ్రులబాపి తప్పినే దెచ్చితిని। కాపురక్షించుడీ ఘనులందరూ

॥౧౮౪॥ ఒక్కమూలినయట్టి దీనులకుభువిలోన। దేవుడేతోడనుచు
దేశవాడుకయు ॥౧౮౫॥ వాడికలుబోకుండ వసుధగానీవిప్పుడా
నాథుకాపాడి ననుబ్రోవవలెను ॥౧౮౬॥ పరదైవముఁ కిట్లు విన్న
గింతలుబెట్టి తనప్రాణనాథునకు దండమర్పించి ॥౧౮౭॥ నాప్రాణ
నాథవో నాగేంద్రఫణిరాజ సెలవుసెలవాయన్న సెలవుతానడిగి
॥౧౮౮॥ అత్తలెల్లనుమదిఁ గ్గోసియాసుందరి। ఇంద్రియంబులదుర్గం
చియుంతి తెంపుగను ॥౧౮౯॥ పద్మాసనములదుర్చి సఖియుగ్రక్కున
లేచి। గుండంబుదరిజేరె నింపువేడుకను ॥౧౯౦॥ కాశదట్టియు కట్టి
గంగవద్దనజేరి। తగిదండ్రికి చాల దండముల్బెట్టె ॥౧౯౧॥
శ్రీదేవినినిల్చి భూదేవినిదలఁచి। పార్వతీ దేవిని బాగు
గాదలఁచి ॥౧౯౨॥ ఒప్పుగా తన ప్రాణ వల్లభుని మదినిలిపి।
ఆత్తమామలకపుడు అబలతా మొక్కె ॥౧౯౩॥ అష్టదిక్కులుజూచి అ
తివదండముబెట్టి। గంగనటు ప్రార్థించి ఘనముగా మొక్కె ॥౧౯౪॥
పాదములుజోడించి పడబోవుసమయాన। అట్టెట్టె తాళుమని ఆకాశ
వాణి ॥౧౯౫॥ గంగనవాణియు బలికె ఘనమైనధ్వనితోడ। తాళుతాళు
మటంచు ధరణివణకను ॥౧౯౬॥ త్వరపడకు సుందరి త్వరపడకుచె
ప్పెదను। యీగంగమాహాత్మ్యమింతిరో వినుము ॥౧౯౭॥ స్త్రీనిజం
పినయట్టి చెడ్డపాపంబైన। బ్రాహ్మణుని జంపిన బలుపాపమైన
॥౧౯౮॥ గోవులను ద్రుంచిన ఘోరపాపంబైన। బాలులను జంపినబ
లుపాపమైన ॥౧౯౯॥ పగచేతపొరుగిళ్లతగులబెట్టినయట్టి। ఘోరపా
పంబైన గాలిపోసన్న ॥౨౦౦॥ అన్నంతంబుపలికిన అధికపా
పంబైన। కనకంబుదొంగిలి నఘనదోషమైన ॥౨౦౧॥ తలిదండ్రులకున
పుడు తప్పిదంచినయట్టి। పరస్త్రీల బట్టినబలదోషమైన ॥౨౦౨॥
ఈలాంటిపాపములుయిలలోన మ్రొక్కిన మొదలైన యాపత్తుముదిత
రోయి చట ॥౨౦౩॥ ఈగంగస్నానమున నిదిబాసిపోనమ్మ పావనం
బైనట్టి బ్రహ్మాండంబు ॥౨౦౪॥ అదిగనక సుందరీ అతివేగమున
నీప్రాణనాగరాజును యిపుడుజూడుసేయ కను ॥౨౦౫॥ కంఠమునదా
ల్చి ఈగంగలోమునిగితే నాగరాజేయిపుడు నరనాథుడౌను ॥౨౦౬॥
ఆకాశవాణపుడు అశ్చర్యముగబలుక। ఆనందమునుపొంది అపుడుగ్ర
క్కనను ॥౨౦౭॥ పరుగెత్తి వేగముగఫణిరాజునెబట్టి। కంఠమందున

దాల్చి గంగకన్న మొక్కి ॥౧౧౦౯॥ ముక్కు చెవులును మూసి మహాత్మా
రుతా ముంగిరి। దిక్కులనుతా జూచి దిశలు వెలుగగను ॥౧౧౧౦॥
తనయె మకుట ఫణిరాజు జననాథుడై నిలచె। దినకరునిచందమున తేజరి
లు చుము ॥౧౧౧౧॥ అర్థచంద్రునిబోలు ఆరాజు నెన్నుదురు। నల్ల కలువ
లుబోలు నరనాథుని కళ్లు ॥౧౧౧౨॥ శ్రీకారములుకన్న చెవులు వెలుగ
నుండ। తిలపుష్పములకన్న తీరైనముక్కు ॥౧౧౧౩॥ ఇంద్రచాపము
బోలు యిలనాథుని కన్బొమలు। అద్దంపు రేకులే అతని చెక్కిళ్లు ॥౧౧౧౪॥
కంఠమందున నాగ మణి దాల్చియున్నట్లు। నిదర్శనముచూడనీటుగా
నుండె ॥౧౧౧౫॥ దండధరునికిచాల రెండునాలుకలుండు। మండలా
ధీశ్వరుని మహిమ మాడగను ॥౧౧౧౬॥ యోగభుజమునవాడు వేము
డైనవక్షంబు। మృగరాజమధ్యంబు జగదీశునదము ॥౧౧౧౭॥ బంగారు
చాయగా బాగైనదేహంబు। నవమన్మథునివంటి నరనాథుజూచి
॥౧౧౧౮॥ చూచికన్నులమూసి చొక్కింతమూర్ఛిల్లి తెలివందియా
బాలతేరిచూచెనగా ॥౧౧౧౯॥ ఆరాజుసుందరము అంతయును పరికించి।
ఆనందమునుపొంది ఉప్పతుయిట్లనియె ॥౧౧౨౦॥ సలలితాగుణజాల స
ద్ధర్మశీలుండ। కలిగితివినాపాల కరుణాలవాల ॥౧౧౨౧॥ నవమన్మ
థాకార నరలోకజనవంద్య। రమణీయగుణసాంద్ర రాజదేవేంద్ర
॥౧౧౨౨॥ నినునమ్మితినిచాల నీకునేయిల్లాలి। మన్మథుని బాధకుమరి
తాళజాల ॥౧౧౨౩॥ ననురక్షించుము నరనాథతనయుండ। విన్నపం
బాలించివీక్షించవయ్య ॥౧౧౨౪॥ అనియిట్లుసుందరి ఆశ్చర్యముగబ
లుక। విని రాజసుతుడప్పుడు వింతగాబలికె ॥౧౧౨౫॥ వో బాలనీవెవతు
నిపూరుపేరేదో। నీపుట్టుపూర్వంబు నెలతరో చెపుమ ॥౧౧౨౬॥ నా
పూరుపేరేదో నాపూర్వస్థలమేదో। యేర్పాటుగాజెప్పు నేర్పుమీర
గను ॥౧౧౨౭॥ నిజమేది తెలియకను నీకునేపతినంట। వెర్రిమాటలు
మానుపలుకరో వనితా ॥౧౧౨౮॥ కామాంధురాలవై భామరో పలికి
తివి। నేనెట్లువొప్పుకను నెలతరో నిన్ను ॥౧౧౨౯॥ మంచిచెడ్డలు
రెండు మనుజులకుభువిలోన। తెలియదన్నమాట కలికిరో వినవే
॥౧౧౩౦॥ అనియిట్లుఆరాజు ఆబంకములుబలుక। వినిసుందరప్పుడు వే
డుకతో బలికె ॥౧౧౩౧॥ వినవయ్యవోరాజ వివరించి చెప్పెదను। భు
విలోను కాశ్మీర పుణ్యదేశ్యంబు ॥౧౧౩౨॥ ఆదేశ్యమే లేటిఅవనతశేం

ము్రింపు। ధర్మాంగరాజన్న ధరణిప్రఖ్యాతి॥౧౧౩౩॥ ఆరాజువరపత్ని
అమృతలీదేవంట। పుణ్యశాలియుగలదు భూలోకమందు॥౧౧౩౪॥
ఆదంపతులకీవు అతిఘోరపాముౖవై। కొడుకుగాబుట్టితివి పుడమిచెల
యగను॥౧౧౩౫॥ మరికొన్నిదినములు జరిగిపోయిన వెనుక। మాయ
కల్పనజేసెమీమంత్రివరుడు ॥౧౧౩౬॥ విప్రులనుబంపించి। వెదకించి
భువియెల్ల చోళదేశమునందుశోధించిజూచి॥౧౧౩౭॥మాణిక్యపట్నముకు
మండలాధిపుడైన।రత్నాంగరాజంట యంజిల్లుభువిని ॥౧౧౩౮॥ఆరాజు
కునుమాతురైనట్టిత్రైలోక్య। సుందరియు గలదనుచుసూటిమీరగను
॥౧౧౩౯॥వినిమాయకల్పించి ఘనజాబులేబంపి।మాతండ్రిగారిని మత
లేమిజేశి॥౧౧౪౦॥నిర్ణయపుజాబులనునీటుగా వ్రాయించి. ఇంద్రజాల
మురీతియేమిజెప్పుదును॥౧౧౪౧॥ టక్కుటమాములు గ్రక్కుననుయేర్ప
డగ।చతురంగబలముతో అతిసంభ్రమునను॥౧౧౪౨॥కత్తికిసిబాసికము
గట్టిపల్లకినుంచి। తర్లించికొచ్చినా ధరణివెలయగను॥౧౧౪౩॥కత్తిగారు
పువమంత్రి కర్తనైతనమెడను। శతమానమునుగట్టి చెప్పసేటకె
ని॥౧౧౪౪॥ అయిదురోజులుపెళ్లి ఆశ్చర్యముగజేసి। నన్నుతీసుకువె
ళ్లినాడుమీమంత్రి॥౧౧౪౫॥ వెళ్లింపెమొదలుగా వేడుకతోకొన్నా
ళ్లు అత్తమామలవద్ద అతిభక్తినుంటి ॥౧౧౪౬॥ చిన్నతనమునయిట్లు
కొన్నిదినములుదిరిగి। తరువాతయౌవనముతారశిల్లనుగా॥౧౧౪౭॥
పతిసతులుయున్నట్టి పద్ధతులు పరికించి। తాళజాలగలేక తత్తరంబు
గను ॥౧౧౪౮॥ పతినిజూతామన్న భ్రమపుట్టెమదిలోన। వెత్తికిన
లోగిళ్లు వేయువిధములను ॥౧౧౪౯॥ వెదకివెదకియునేను వేసారి వే
సారి అత్తగారినిజూచి అతిభక్తితోను ॥౧౧౫౦॥ చేతులనుజోడించి
సిగ్గెల్లదిగనాడి అత్తగారినిజూచి అడిగితిసిరాజా ॥౧౧౫౧॥ నాప
తియుచందంబునాకు చెప్పితేకాని। వారించుబువిడుతునని పలికితిని
రాజా॥౧౧౫౨॥ ఆమాటమీదనే అహిరాజునేదెచ్చి। పెట్టెమూత
యుదీశిపట్టిజూపించె ॥౧౧౫౩॥ నాగరాజును జూచినాకేమిత్రోచక
ను। నొక్కించి చింతించి గ్రక్కునను లేచి ॥౧౧౫౪॥ బ్రహ్మవ్రా
సినవ్రాలుబాయదనిమదినెంచి। పాముపెట్టెట్టుకొని పైనమైవెడలి
॥౧౧౫౫॥ నాలుగుసముద్రముల నడుమధ్యమున్నట్టి। దివ్యతీరపతుల
సిం తిరిగితిని రాజా॥౧౧౫౬॥ తిరిగితిరిగియు నేనుదిమ్మొత్తియున్నటి।

ఈశ్వరప్రీతిని ఎలమి [illegible]గను ॥౧౧౪౭॥ తిరిగితిరిగియుమరితి
రిగిజాలక [illegible]ము। మానసు [illegible]యమంది మదిచింతలచి ॥౧౧౪౮॥
మరితిరిగ జాలకను [illegible] [illegible]యమందె। [illegible]ము చెల్లదని పలికి
[illegible]ంచె ॥౧౧౪౯॥ ఆశలన్నియుగో[illegible]రో[illegible] [illegible]న్నంబు। ఇకచా
లు నాలుననిం [illegible]బు విడచి ॥౧౧౫౦॥ ఈగంగలోజగి విడుతు
న[illegible] ప్రాణములు। [illegible]యించితినయ్య [illegible]మహారాజ ॥౧౧౫౧॥
[illegible]ము పెట్టియుదిస [illegible] రాజు నేబుట్టి। బట్టబైటనుపడ[illegible] దిట్టతన
ముతను ॥౧౧౫౨॥ గంగ పట్టునజేరి గ్రక్కునను పడబోవ। అట్టెట్టె
తాళుమని ఆకాశవాణి ॥౧౧౫౩॥ యీగంగమాహాత్మ్య మప్పుడు
[illegible]। నాగరాజు [illegible]తిరోనెపు ॥౧౧౫౪॥ ఈబ్రహ్మ
గుండములో [illegible]లు గూను। నాగరాజెప్పుడు నరనాథు
[illegible]ను ॥౧౧౫౫॥ ఆకాశవాణి [illegible] అదినమ్మకముబలుకె। ఆలాగుజేసి
[illegible] అతివేగమున[illegible] ॥౧౧౫౬॥ [illegible] సత్యేశుదయచేత।
[illegible] ॥౧౧౫౭॥ [illegible] సుందరియాదిక
థ [illegible]। పూస [illegible] ॥౧౧౫౮॥ చెప్పగాని
రాజు బుప్పడా యనుయుంటి। [illegible] యించు
॥౧౧౫౯॥ ఆ రాజు [illegible] తరి। [illegible] నాల
[illegible] వేగ [illegible] దయ [illegible]। [illegible]
[illegible] ॥౧౧౬౦॥ ఓ రాజ దేవేంద్ర [illegible]
[illegible]। [illegible] ॥౧౧౬౧॥ నం దేవా
[illegible] మానేను
॥౧౧౬౩॥ ఆ వంక్రి [illegible] మహావృక్షణాములు। [illegible] పో
త్రిలను పుష్పపత్రాల్లు ॥౧౧౬౪॥ [illegible]
[illegible]। సకల [illegible] ॥౧౧౬౫॥ ఆకాశవా
[illegible] అడిదిని [illegible] ॥౧౧౬౬॥ ఆ
వనమున బొందిపా [illegible]। [illegible]
[illegible] ॥౧౧౬౭॥ వంశములు [illegible]। [illegible]
[illegible] బ్రహ్మహత్యలు ॥౧౧౬౮॥ [illegible]
[illegible] మొలనున్నజారీలు [illegible] ॥౧౧౬౯॥ ఆ భా
సనయుసె చిత్రాసనంబుల। [illegible]

॥౧౧౮౦॥ చమటులేగారంగ శ్రమయంబుమించెననీ। పరుగెత్తికొచ్చె
రు బ్రాహ్మణోత్తములు॥౧౧౮౧॥ వచ్చివద్దన నిలచిదంపతులనే
జూచి। అవుభళీయనువారు అందరునుదిగిరి॥౧౧౮౨॥ గంగగద్రిఁన
దీసిఘనమంత్రములుచదివి। రాజుచేతులబోసి రభసముననఁరి
॥౧౧౮౩॥ గొప్పరాజవుగనుక యిప్పుడీస్థలమందు। గుర్రాలుయేను
గులు గొప్పదానములు॥౧౧౮౪॥ భూపతులుగనుకను। భూదానమి
వ్వవలె।మణులుదానములిస్తె మామంచిదిచట ॥౧౧౮౫॥ వరహాలు
మొహిరీలు వస్త్రదానంబులును। తగినప్రభువులుగనుక దయసేయ
వలెను॥౧౧౮౬॥ ఆలాగుమరిమరియు ఆవిప్రులనుబలుక। మరియేమి
తోచకను మనువత్తాబలికే ॥౧౧౮౭॥ తనుపుట్టుపూర్వంబు తనుప
డ్డకష్టంబు పూసగూర్చినరీతి పొందుగాజెప్పె ॥౧౧౮౮॥ కాషాయ
వస్త్రమునకడచెంగుముడివిప్పి। ముత్యాలహారంబు మోదమునపట్టి
॥౧౧౮౯॥ విప్రపుంగవులార వినరయ్యమిరంత। పేదలముమేమేము
పెక్కుదానములు॥౧౧౯౦॥ యివ్వజాలముగనుక రవ్వసేయకమమ్ము।
యీపైనికరుణించి మన్నించవలెను ॥౧౧౯౧॥ ముత్యాలహారంబు
మోదమునమీకిస్తు। పదివేలుగామీరు భావింపవలెను ॥౧౧౯౨॥ బ్రా
హ్మణోత్తములెల్ల పంపకముచేసుకుని। దీవించివెళ్లండి భావించిమీరు
॥౧౧౯౩॥ అనియిట్లుసుందరి అతిదీనతగబలుక। జయముజయమనిపొ
గడెజగతిసురులంత ॥౧౧౯౪॥ వేదపాటలుచదివి వేడుకతోదీవించి।
హారంబుగైకొని ఆనందమునుగను॥౧౧౯౫॥ మీపుట్టుపూర్వంబు వెల
తరో చెప్పితిరి। చిత్రమైతోచింది చెలియరో మాకు॥౧౧౯౬॥ ఈ
గంగమాహాత్మ్యమింతిదో వినవమ్మ। బ్రహ్మదేవుడుతొల్లి ఇమ్మనగా
నిచట॥౧౧౯౭॥ విష్ణుమూర్తినికోరకు నిష్ఠతోడుతతపము।చిరకాల
మునజేసె సిద్ధిబొందెనుగా॥౧౧౯౮॥ అదిమొదలు ఈగంగ అతిపావ
నంబయ్యె। బ్రహ్మకుండముపేరుబరగెభువిలోన॥౧౧౯౯॥ అనియిట్లు
బ్రాహ్మణులు అతిదీవనలుఇచ్చి। ఎవరియిళ్లకువారు జారివెళ్లిరిగా
॥౧౨౦౦॥తరువాతసుందరియు తనపతినిగూడుకొని। దరిగానును
న్నట్టి ధర్మపురిజేరె॥౧౨౦౧॥ ఆరాత్రియావూర ఆనందముగనుం
డ। నరసింహగుడికిని నాడువెళ్లెనుగా॥౧౨౦౨॥ స్వామికినిపదివేలు
సాష్టాంగములుజేసె। మనునాడుదంపతులు మగుడినడచెనుగ॥

౧౨౦౩॥ ఒకటిరెండునుమూడునొనరంగపదినైదు। దేశదేశములన్నిటే
టగాగడచి॥౧౨౦౪॥ నదులునిధులునుగడచి నట్టడవులనుగడచి। సౌ
రాష్ట్రదేశ్యంబు సరగుననుజేరి॥౧౨౦౫॥ తనతండ్రిదేశ్యమని తరుణి
సంతోషించి ఘూర్జరకును డారికోరి నడుగుచును ॥౧౨౦౬॥
మరివేగమునననడచి మాణిక్యపట్నంబు। దరిజేరిపతితోడతరుణి
యిట్లనియె॥౧౨౦౭॥ ఓరాజదేవేంద్ర వొప్పుగావినవయ్యా। మాతం
డ్రిగారున్నమాణిక్యపురము॥౧౨౦౮॥ ఈపట్నమేయనుచు యింతితా
జెప్పచును। ఆపట్నములోజొచ్చిఅతిత్వరగనడచె॥౧౨౦౯॥ రాజమార్గ
ముబట్టి తేజముగనడువంగ। పురజనులుజూచిరా పొలతిచందంబు
॥౧౨౧౦॥ త్రైలోక్యసుందరిని తేటగాపరికించి। ఒకరినోటనుఒకరు
వొప్పుగాననిరి॥౧౨౧౧॥ తత్తరంబునజనులు తమగృహంబును వెడలి।
రాజమార్గముజేరి రమణినేజూచి ॥౧౨౧౨॥ వనితలందరుగూడి వక
చోట గూడుకొని। ఆశ్చర్యముగమాట లాడుకుందురుగా ॥౧౨౧౩॥
యేమమ్మ ఈబాల ఈలాటిరాజుతో। కాళ్లనడకనురాను కారణంబే
మి ॥౧౨౧౪॥ గొప్పరాజుకుతాను కోడలైయుండగా। దీనురాలైఇ
ట్లు తానువచ్చెనుగా ॥౧౨౧౫॥ అత్తగారింటనుఅతిలేమిజేసెనో। అ
దంపతులుగూడి అతిత్వరగవచ్చె ॥౧౨౧౬॥ మరియేమిజరిగెనో మన
కేమి తెలుసును। గొప్పరాజుల మహిమ చెప్పతరమానా॥౧౨౧౭॥
అనుచుపురజనులిట్లు ఆందోళ పడుచుండ। కొందరును పరుగెత్తిపొం
దుగానపుడు ॥౧౨౧౮॥ రచ్చలోగూర్చున్న రత్నాంగరాజుతో। ఈ
వార్తజెప్పేరు యలమిమీరగను॥౧౨౧౯॥ చెప్పగావినిరాజుచాల చిం
తించుచును। ఆశ్చర్యమునుబొంది అపుడువచ్చెనుగా॥౧౨౨౦॥ రాజు
గారితోను రాజమంత్రులగూడి। రాణివంతోచ్చిరియమిమీరగను
॥౧౨౨౧॥ కొనవిరిగివచ్చుటా కూతుర్నితాజూచి। కడువేగమునుబ
ట్టికౌంగిటనుజేర్చె॥౧౨౨౨॥ కన్నీరులొలుకంగ కడు దుఃఖమున
బొంది। అల్లుడ్నికూతుర్ని అఘుడుదోడ్కొనుచు ॥౧౨౨౩॥ తనకోట
లోపలికితక్షణమువేంచేసి। అతివలుండేటి అంతఃపురముజేరి॥౧౨౨౪॥
దిగ్గననుయాతల్లి దీనురాలైయున్న। కూతుర్నితాజూచి గోలుమని
యేడ్చె॥౧౨౨౫॥ తల్లినేబట్టుకుని తరుణిసుందరియేడ్వ। తల్లికూతు
రు లిట్లు తటవిటలుపడగా ॥౧౨౨౬॥ అక్కడుండే నకాంతలందరును

యేడ్వంగ। వారించె ఆరాజు వారి పక్షిములు ॥౧౨౨౮॥ దుఃఖించు వారించి తొడమీదకూతుర్ని। కూర్చుండ నియమించి కొంత్రడదుం డి ॥౧౨౨౯॥ తల్లిరో మాతల్లి తరుణిసుందరసిపు। యీరీతినిం దుల యెందుకొచ్చెను గా ॥౧౨౩౦॥ దంపతులు యిద్దరు వచ్చెగ జత గూడి। కాళ్ల నడకను రాను కారణంబేమి ॥౧౨౩౦॥ అత్తమామలు నిన్ను అదిమికొట్టిరియేమో। యీరీతివచ్చుటకు కారణము లేమి ॥౧౨౩౧॥ మరియేమి జరిగెనో మావద్ద దాపేమి। కూతురా జెప్పుమనిరి కొడుకు నుగా ॥౧౨౩౨॥ తరుణిదిగ్గన తేచి తలిదండ్రులకు మొక్కి। చెప్పె తా విను తండ్రీ చిత్రకథయనుచు ॥౧౨౩౩॥ మంత్రిపుంగవుడ ప్రధాని మాయ కల్పన జేసి। నన్ను తీసుకు వెళ్లినాడు మాతండ్రి ॥౧౨౩౪॥ నేను నాడు మొదలు నేటుగా వారింట। అత్తమామలవద్ద అతిభక్తినుంటి ॥౧౨౩౫॥ ఆ రీతికొన్నాళ్లు అపుడు జరిగిన వెనుక। పతిని జూడ్రాక న్నభీమ పుట్టెనాకు ॥౧౨౩౬॥ చిన్నతనము విడచి సిగ్గుల పిడనాడ। మాయత్త నడిగితిని మానుగానపుడు ॥౧౨౩౭॥ పతిజూపి లేకుండ బాల్యముల్ విడుచుకొనను। తెంపుచే నడిగితిని తేటగానపుడు ॥౧౨౩౮॥ ఆరీతి నేనడుగ అతిభయంబును బొంది। మూలనుండిన పెట్టె ముందరకీడ్చి ॥౧౨౩౯॥ కొడలా చూడుమని కొప్పుమూతయు దీసి। పాము నెజూపించె పతివిదే యనుచు ॥౧౨౪౦॥ నా పూర్వకర్మమున నాగభర్త మందున। నాగరాజును బుట్టె నాతిరో యనెను ॥౧౨౪౧॥ పుత్రుగా నేమంత్రి పుత్రుడని చాటించి। మాయ కల్పన జేసె మాకు పనిను చెప్ప ॥౧౨౪౨॥ అని చూపగా నేను నా బిడ్డకును గోడ్చి। పాము పెట్టెను పట్నంబు వెడలి ॥౧౨౪౩॥ నాలుగు సముద్రముల నడుమధ్యనున్నట్టి। దివ్యతీర్థపతులన్ని తిరిగితిని తండ్రి ॥౧౨౪౪॥ తిరిగి తిరిగియు నేనుదీ మొట్టవేసారి। బ్రహ్మనగం డములోను పడి చావబోవ ॥౧౨౪౫॥ ఆకాశవాణి పుట్టి అభివిందగా బలుక। ఆపలుకులాలించి అట్లు జేసితిని ॥౧౨౪౬॥ స్నానంబు సేయగా సర్పంబు తక్షణము। నరనాథుడైనిలచె నా భాగ్యమునను ॥౧౨౪౭॥ అపుడు సంతసపడి ఆరాజుతో గూడి। నడచి వస్తినితండ్రి కడు వేగమునను ॥౧౨౪౮॥ త్రైలోక్యసుందరటు తీరెల్ల జెప్పంగ। ఆశ్చర్యమును బొంద అప్పుడు తలిదండ్రి ॥౧౨౪౯॥ చెప్పగా నేరాజు చెరుగ్రిమనితేచెను। పుట్టపెడలిన పాము పోలెకా చందమున ॥౧౨౫౦॥ రత్నాంగసం

డొచ్చి రత్నల్లో గూర్చుండి। పితులమంత్రులజూచి అతికోపమునను
॥౧౨౫౧॥ విన్నారమీరంత వెలదిసుందరిమాట ధర్మాంగ మడుజేయు
దారుణంబంత ॥౧౨౫౨॥ తనపూర్వకర్మమున తనపత్నిగర్భమున।
సర్పంబుజనియించె జగతివింతగను ॥౧౨౫౩॥ పుష్పగానేమంత్రి పు
త్రుడని సాటించి। మాటుమాయగల్పించి మనలభ్రమయించి॥౧౨౫౪॥
మనసుందరికివారుమాయచేగొంపోయి। పాముకునుమనిషికిని పరిణి
యము చేసె॥౧౨౫౫॥ ఆపాము నేబట్టి అపనిలో గలయట్టి। దివ్యశరప
త్తులన్నితిరిగెనటుబా॥౧౨౫౬॥ తిరిగితిరిగియు బాలసురితిరగజాలకను।
పడనుటంబుధిదరిని బ్రహ్మాగుండమున॥౧౨౫౭॥ పడిచావబోవంగ పలి
కెనటగగనంబు। ఘనమైన ధ్వనితోడ కపటింతగాను ॥౧౨౫౮॥
ఆపలుకులాలించి ఆస్నానుజేసెనట। తక్షణమె ఆపాముధరణీశుడాయె
॥౧౨౫౯॥ ఆపాముతోగూడి ఆనందముగనడచి। మనయింటకొచ్చెన
టమహిమవిన్నార॥౧౨౬౦॥ ఈలాటిచిత్రంబు యిదివరకు మన మెపు
డు। వినలేదుకనలేదు విశ్వంబులోన॥౧౨౬౧॥ అదిగనకఆరాజు అతి
మాయలెట్టివో। కడువేగమునమనము కళ్లజూడాలే॥౧౨౬౨॥ చతు
రంగబలముతో అతివేగమునవెళ్లి। ధర్మాంగపురిమీద దండెత్తవలెను
॥౧౨౬౩॥ మంత్రిరిని బరిమార్చి పరిబలములనుద్రుంచి। ధర్మాంగరాజు
నతక్షణముబట్టి॥౧౨౬౪॥ మాయలన్నియుబాపి మరివేగబంధించి
తీసుకొనిరావలెను దోషమనకుండ॥౧౨౬౫॥ బుద్ధివచ్చినదాక భువి
యెల్లతెలియంగ। బందికానాలోన బడివెయ్యవలెను॥౧౨౬౬॥ అను
చుమంత్రులుజూచి ఆరాజుబలవంతో। చూడవలెననిచాల శూరుడై
పలికె॥౧౨౬౭॥ పడవాళ్లపిలిపించి బాహుబలముల కెల్ల। సాటించుమ
నిపలికె సాహసంబుగను॥౧౨౬౮॥ నెరవైనతనపెద్ద బిరుదైనజం
డాలు। అరుదుగానెత్తించు మని పలికెనపుడు॥౧౨౬౯॥ మనదేశము
లోనున్న మన్నెరాజులనెల్ల। అతివేగపిలుపించుమని పలికెనపుడు
॥౧౨౭౦॥ యేనుంబు దళలంగ విరివిగాసామాను। సేయించమని పలికె
చెలువుగా నపుడు ॥౧౨౭౧॥ చెతురంగబలములా హితపుగారమ్మను
చు। సాటించుమనిబలికె సాహసంబునను ॥౧౨౭౨॥ రత్నాంగుడీరీతి
రాజసంబుగబలుకి। ఆలాగుజేసిరీ ఆమంత్రివరుడు ॥౧౨౭౩॥ యీలా
గు సభలోను హెచ్చుగాజరిగిన। అంతఃపురిలో మాటవింతజెప్పెదను

॥౧౨౭౪॥ త్రైలోక్యసుందరిని జయముగాపుట్టించె। పతిసతులు సం
తోషభరితులైనట్టి ॥౧౨౭౫॥ పంచభక్ష్యాన్నాలు భక్షించుచును చాల।
అద్దాల మేడలో ఆనందముగను ॥౧౨౭౬॥ సతిపతులుజతగూడి సౌశీ
తిబంధములు। చతురతమరతికేళి జేయుచుండిరిగా ॥౧౨౭౭॥ యీరీ
తిసుఖముగా యిద్దరాత్రిబగలనక। భేధింపరాకుండ మోదమునసుం
డ్రి ॥౧౨౭౮॥ తనపడ్డకష్టంబు తనమదిలోదలపోశి। అత్తమామలు
జూడ ఆశబుట్టెనుగా ॥౧౨౭౯॥ వకనాడుతలిదండ్రి వద్దనేకూ
ర్చుండి। వినయంబుగాబల్కె వెలదిసుందరియు ॥౧౨౮౦॥ మాతండ్రి
మేమొచ్చి మాసంబుగావచ్చె। మాయత్తమామలును మాకొరకుయి
పుడు ॥౧౨౮౧॥ యంతదుఃఖితులైరో యేలాగువుంటిరో। చూడవలె త
క్షణము వేడుకలరగను ॥౧౨౮౨॥ అదిగనుక మాతండ్రి ఆలశ్యమికవద్దు।
సెలవిచ్చి పంపుడీ శీఘ్రముగ మమ్ము ॥౧౨౮౩॥ చతురంగబలముతో హి
తవుగామీరిపుడు। మమ్మతీసుకువెళ్లి మాయత్తయింట ॥౧౨౮౪॥ ధర్మాం
గరాజును దండించి బెదిరించి। నానాథుజూపించి నరులు మెప్పించి
॥౧౨౮౫॥ ధరణీశు లందరిని తక్షణము తెప్పించి। యీవార్త నెరి
గింది యిలకీర్తిగాను ॥౧౨౮౬॥ మాదంపతులకిపుడు మరిపెళ్లి సే
యవలె। అవనీశులకు నెల్ల ఆనందముగను ॥౧౨౮౭॥ ఆలాగు సేయించి
అత్తింటనేవుంచి। అల్లుడిని దీవించి ఆనందముగను ॥౧౨౮౮॥ మీరుబం
ధువులగూడి మీపురికి మీరపుడు। మళ్లిరావలెనయ్య మాతండ్రికాన
॥౧౨౮౯॥ అనిసుందరీలాగు ఘనముగాబలుకంగ। తల్లిదండ్రు
లావేళతనివి నుప్పొంగి ॥౧౨౯౦॥ రత్నాంగరాజప్పుడు రాజ
సంబలరంగ। సరదాలు మరప్పించి సెలవిచ్చిరపుడు ॥౧౨౯౧॥
పైనంబు రేపనుచు బాగ్గుగా సెలవిచ్చి। రణభేరి వేయించ మనిపల్కెన
పుడు ॥౧౨౯౨॥ పుడమి ఆకాశంబు బూరటిల్లగ మోగ। రణభేరి వేయించె
రాజ్యంబులోను ॥౧౨౯౩॥ బ్రహ్మాండభాండముల్ పగలబీరులువేసె।
దిగ్గజంబుల చెవులు దిమ్ము వెయ్యగను ॥౧౨౯౪॥ కులశైలములతోడ కుం
భినీలల్లాడ। సూర్యచంద్రాంగతులు సూటిదప్పగను ॥౧౨౯౫॥ చల్ల
జేసిన యట్టి సముద్రములు ఘోషించె। యల్లభూములు తల్లడిల్లెనంతటను
॥౧౨౯౬॥ ఆలాగు సెలవిచ్చె అతియుగ్రుడై తేరి। జండానిశానీలు చాలనె
త్తెంచె ॥౧౨౯౭॥ పరికేలు డేరాలు బండ్లమీదెక్కించి। ముందుగానడి

పించె మోదమలరగను ॥౧౨౯౮॥ రత్నాలపల్లకిలో రమణిసుందరినుం
చి ముద్దాలపల్లకి అల్లునకునిచ్చె ॥౧౨౯౯॥ వజ్రములయంబారీవనరం
గతానెక్కె । చంద్రహారప్రకటి చేతతాబూనె ॥౧౩౦౦॥ చతురంగబల
ములా యుతముగానడిపించి । డంకానిషాణీలు పాంకముగ నడువ
॥౧౩౦౧॥ రత్నాంగరాజు తానతి యత్నముగదలె । కనకాపురముపై
నిఘనముగా నడచె ॥౧౩౦౨॥ పినపిన్నమజిలీలు పెదపెద్దమజిలీలు । ఆ
రీతినడిపించె అపుడు సరదార్లు ॥౧౩౦౩॥ అంగవంగకళింగ బంగా
ళ నేపాళ । కర్నాటదేశములు గ్రక్కున నడచె ॥౧౩౦౪॥ కాశ్మీరదే
శంబు కడువేగమున జేరి । కనకాపురం ధరిని జననాథుడపుడు
॥౧౩౦౫॥ విలుగాడేరాలు వేయించె రత్నాంగ । యల్లకొండలరీతి
యనవచ్చు ననగ ॥౧౩౦౬॥ పట్టిడేరాలోన పరమ రహస్య
ము నుంచి । అల్లుడిని కూతుర్ని అపుడు తానుంచి ॥౧౩౦౭॥
రతనాలడేరాలో హితవుగా తానపుడు । రత్నాంగనృడు నిలచె రాజ
సంఘగను ॥౧౩౦౮॥ కనకాపురం చుట్టు కడుభయంకరముగా । యిల్లు
పిరచినలాగు వేలములు డిగ్గె ॥౧౩౦౯॥ రత్నాంగరాజపుడు రాజసం
బలరంగ । ధర్మాంగరాజుకును తగుజాబు లంపె ॥౧౩౧౦॥ పదివేలు దం
డములు భావగా రికెనుచు । చక్కగను వ్రాయించె సబబులన్నియు
ను ॥౧౩౧౧॥ తరువాత మేమిపుడు తమదర్శనానకు । వచ్చినకారణం
బానరంగ వినుడీ ॥౧౩౧౨॥ చాలకాలంబాయె చేడెమాసుందరిని । తీ
సుకొచ్చినమంత్రి తిరుగానపుడు ॥౧౩౧౩॥ అదిగనుక మేమిపుడు అల్లు
డ్నికూతుర్ని చూడవలెనని భ్రాంతి వేడుకతోబుట్టె ॥౧౩౧౪॥ వచ్చినా
రముగనుక రచ్చచేయకమీరు । కొడుకులనుకోడలను కూడవోడ్కొ
సుమా ॥౧౩౧౫॥ మాధరికి వేంచేసి మమ్మాదరించుమన్నాడు । నాతసెలవి
ప్పించమని కోరుతాము ॥౧౩౧౬॥ జరుపుతున్నదిగనుక జాగుసేయకత
ము । మా చిన్నిసుందరిని మరిపంపవలెను ॥౧౩౧౭॥ ఆలస్యమికవద్దు
అమృతంబు విషమౌను । వేగాముజూచితే విశదమవుతుంది ॥౧౩౧౮॥ ఇ
టుపైని మావద్ద మంచిమాయ లుందితె । వీరకాడిపని బీపీవాను
॥౧౩౧౯॥ తమమంత్రతంత్రములు మరిపనికిరావపుడు । టక్కు జేసితె
పరువుదక్కదిటుపైని ॥౧౩౨౦॥ అనిజాబు వ్రాసి అతివేగమున బంపె ।
రణభేరి వేయించె రణము గోపలను ॥౧౩౨౧॥ పుడమియాకాశంబు గ

డగడసువణకంగ। పట్టణముచుట్టునా ముట్టడేసెనుగ॥౧౩౨౨॥ అ
పుడుధర్మాంగుడు ఆజ్ఞాబుతేజూచి। సుందరులు మనంగ కూర్చుం
డబడెను॥౧౩౨౩॥ మరియేమిత్రోచకను మంత్రిని రప్పించి। యాజ్ఞాబు
తేజూపియిట్లనుచుబలికే॥౧౩౨౪॥మాయలేవద్దంటే మామాటవినవైతి।
కరినమొచ్చినదిపుడు కాసుకొమ్మనెను ॥౧౩౨౫॥ నీవల్లనేమాకు నే
డుమరణముగూడె। తప్పించమాతండ్రియొప్పితముగాను॥౧౩౨౬॥ ధ
ర్మాంగరాజిట్లు ధైర్యంబుచెడిబలుకగ। మంత్రియేమనలేక మూఁప
ఒకడాయే॥౧౩౨౭॥ మంత్రమవిలోనపుడు మరియేమిత్రోచకను। నిలు
చున్నపాటునే నేలకొరిగెనుగ॥౧౩౨౮॥ అలాగు తనమంత్రి అవసిపై
బడగానె। ధర్మాంగరాజపుడు ధైర్యంబుదలి॥౧౩౨౯॥ మరికొంత
తడువుండి మనసులోతలపోసి। యెటుజూచినాగాని యేమిత్రోచకను
॥౧౩౩౦॥ తనలోనతానపుడు ధైర్యంబుదెచ్చుకొని। తనమంత్రిని
జూచి యిట్లనుచు బలికె॥౧౩౩౧॥మంచిజెడ్డలు రెండు మరితెలియన
టువంటి। మంత్రిమాటలునమ్మి మాకానివచ్చె॥౧౩౩౨॥ ఈపట్లమాకి
పుడు యవరడ్డపడియేరు। సర్వేశుడేమాకు సాయముగాక॥౧౩౩౩॥
ధర్మాంగరాజొద్ద గాజసంబూడిచి। పుణ్యచందము నేను విన్నవించెద
ను॥౧౩౩౪॥విన్నపంబొకంటి మన్నించినామేలె।మన్నించకున్ననమరి
వొద్దమేలే॥౧౩౩౫॥ నేరమొప్పినదనుచు నేనొడంబడగాను।రక్షించ
చానన్నరత్నాంగ ధరుడు ॥౧౩౩౬॥ అనియిట్లుహితులతోఆలోచన
ము చేసితగినజనపక్షంతో తానుబయల్వెళ్లి ॥౧౩౩౭ ॥రత్నాంగరాజుకును
రాజసంబంధంగ।జాబుతే బంపించె జానుశాయంను॥౧౩౩౮॥ఆజ్ఞాబు
తేజూచిఅపుడంపరత్నాంగదుడు।కీర్తిశాసిల కూడవేయించె॥౧౩౩౯
ంతటనుధర్మాంగుడంతటంతటరాగ। రభసమున నేతెంచెరత్నాంగ
ధరుడు ॥౧౩౪౦॥ వీరకాసిచెయ్యిపింతగాబట్టుకొని। సరససల్లాపము
ల చాలనాడించె ॥౧౩౪౧॥ హితులుబంధులునుచాల। వింతగామ
న్నించి। తానున్నదేరాక తనుదీసుకెళ్లె॥౧౩౪౨॥ చిత్రమైనటువం
టి సింహాసనమునందు। వీరకాళ్లిద్దగు కోరికూర్చుండి॥౧౩౪౩॥ త
ర్వాత పెద్దలను తగునాసనమునందు। కూర్చుండనియమించి కొంతద
డువుండే॥౧౩౪౪॥ వీరకాసితోను నేరుపునమరికొన్ని। దేశభోగట్టా
లుచేసినపిదమును ॥౧౩౪౫॥ నీకొమారునియిటకు మీతోనుతీసుకొని

దానికారణమేమి రాజాధిరాజ ॥౧౩౪౬॥ మిగుల గేసరిగాదు మ
నుజ మాసుందరియు। మీయాజ్ఞ సెలవులో మెలగెనా లేద॥౧౩౪౭॥
అత్త మామలవద్ద ఆరమరలు లేకుండ। మసలుచున్నదదేవ మా
చిన్నబాల ॥౧౩౪౮॥ ఈరీతి రత్నాంగు డెరిగియెఱగనిలాగు। పర
కాంతని యడుగ నేరుపలరగను॥౧౩౪౯॥ ఆకబురులాలించి అపుడు ధ
ర్మాంగదుడు। కిలకలంబడి చాల కన్నీరులొలుక ॥౧౩౫౦॥ అపుడు
రత్నాంగుని హస్తములుబట్టుకొని। నేరంబుగాదితే నేను వినుపిం
తు ॥౧౩౫౧॥ నాపూర్వకర్మమున నాసతియు గర్భమున। నాగరాజు
ను బుట్టె నానాగికపుడు ॥౧౩౫౨॥ పుట్టగా నేమంత్రి పుత్రికని సా
కింది। మామాటలను వినక మాయకల్పించె॥౧౩౫౩॥ మిమ్మునటు భ్రమ
యించి మీపట్టి సుందరిని। మాయింటికిఁ దెచ్చె మంత్రిపుంగవుడు ॥
౧౩౫౪। చెప్పినది మొదలుగా త్రయిలోక్యసుందరి మావద్దభయభక్తి
మరి మసలుచుండె॥౧౩౫౫॥ పతిసేజు తామన్న భర్తమపుట్టి యొకనాడు ర
త్తినే ఆడగెను అపుడు దుఃఖించి॥౧౩౫౬॥ పాపిష్టి ఆయత్త పణతిఁ విభు
డంచు। ఫణిరాజు నేజూపె పణతి సుందరికి॥౧౩౫౭॥ ఆపాము నే చూచి అతి
ఘోర దుఃఖమున। మమ్మునందరి తిట్టె మామాట వినక ॥౧౩౫౮॥
పాము పెట్టొట్టుకుని ధామిలోనున్నట్టి। దివ్య తిరపరపతులన్ని తి
రుగు తాననెను ॥౧౩౫౯॥ ఆమాటకును మేము అందరును దుఃఖించి।
పట్టుకుందామన్న పణతి తా వినక॥౧౩౬౦॥ ఫణిరాజుతోగూడి పణతి
తా నేగెను। ఒంటరిగ యాబాల సాగి వెళ్లెనుగా॥౧౩౬౧॥ మావద్ద నేరం
బు మరి చాలగలిగుండె। మళ్లించలేనైతిమగు వసుంధరిని॥౧౩౬౨॥ కోడల
టు పోయినదని ఘోరదుఃఖముచేత। మాయింటనేమిపుడు మరుగుచుంటి
మిగా॥౧౩౬౩॥ ఈ మాత, -భువిలోన యువరుపిన్నను గాని। అతినిందప
చ్చునని అడలుచుంటిని గా॥౧౩౬౪॥ నిత్రహారము లేక నేను గుంటించుచు
న్నా। చావ తెగించి బ్రతుకు బతికితినిగా ॥౧౩౬౫॥ రాజసంబును విడచి ర
త్నాంగ రాజుతో। వినయంబుగా నిట్లు విన్నవించెనుగ॥౧౩౬౬॥ ధర్మాం
గరాజపుడు నైర్మల్యంబు చెడి బలుకు। రత్నాంగరాజపుడు రాజసంబు గను
॥౧౩౬౭॥ ధర్మాంగ [illegible] పణతిలో పత్రి [illegible]। నాడికలు నేనన్ను
సతనెప్పినగా॥౧౩౬౮॥ అలనుద్దరాలను అడుపులకు బంపితిని। మీపం
టి మానవపులు [illegible] గా॥౧౩౬౯॥ [illegible]

ధర్మాంగద చరిత్రము

చిత్రాంగ యీ రాజు సృష్టిలో బుట్టెను। చిత్రాంగదను పేరు చెప్ప
గలను॥ ౧౪౧౯॥ అని యిట్లు గగనంబునందు పలుక। పంచభూ
తాలు ప్రదా ఘల్లి ఘల్లి యనుచు॥ ౧౪౨౦॥ దేవేంద్ర దేవతలు దీవించి రావే
ళ పుష్పవానయు కురిసె భువి శేజమునను॥ ౧౪౨౧॥ హా హా గ బ్రహ్మాదుల
రీ భయంకరముగా। విను డిజయ మనుచు దీవించి విరప్పుడు॥ ౧౪౨౨॥ ఆ
తాత బంధువుల్లు ఆశ్చర్యముగ బలుక। సభ వారు మెచ్చిరి సఖియ సుందరి॥
౧౪౨౩॥ ధర్మాంగద రాజపుత్రునితో తలను జూచి। కాళ్లుగ జగ జవణ కిక్కో
గిటను జేసె॥ ౧౪౨౪॥ కోడలా నా పైని కోపించబోకమ్మ। నీ మనసు యె
టుగ నేడు మాతల్లి॥ ౧౪౨౫॥ నెంత కోనియును సెనంగత గా। లో
కంబు మెచ్చ పసాంకి తరము కున॥ ౧౪౨౬॥ అందు చేతను తల్లి అందరును
విను ముదమ। ఖండించి చిక్కితి నీ కొంత లోనున్న। ౧౪౨౭॥ అడిగిన దుష్టు
పుదు అనుమానములు దిర। జనులు కెల్లను బాల జగతిలో పలను॥ ౧౪౨౮॥
ఇటు పైని నీకు తీర్థయిలలో నా తల్లి। కథలు గ్రితిగ ముందు బుధులు జెప్పుదు
రు॥ ౧౪౨౯॥ కోడలా నీవల్ల కుదురుని ల్పెను గా। నీవంటి గుణవంతురాలు లో
మున గలద॥ ౧౪౩౦॥ సుందరి నియీలా నుపొందుగా మన్నించి। చిత్రాంగ
రాజు తో రాజసంబు గను॥ ౧౪౩౧॥ భావరో సుతో టి బంధుత్వమును జే
సి। పుణ్యంబు మాకొచ్చె పుడమిలో పలను॥ ౧౪౩౨॥ తమ వల్ల నే మాకు ధ
రణి పాలన గలిగె। ఇష్టభోగము లిచ్చె సృష్టిలో పలను॥ ౧౪౩౩॥ చిత్రాం
గ రాజు వసి రంజిల్లు మీకీర్తి। ఆచంద్ర తారార్క మభివృద్ధిగాను॥ ౧౪౩౪॥
చిరకాలమని యిట్లు సెరుపు నమన్నించి సభ వారి నే చూచి జననాథుడనెను
॥ ౧౪౩౫॥ సభ వారు నా పైని చాల దయలను గలిగి। చిత్రాంగ రాజు కును
శుభ రీతి బుగాను॥ ౧౪౩౬॥ లోకప్రఖ్యాతిగా లోలాక్షి సుందరిని। పెళ్లి
చేయగ వలెను ప్రఖ్యాతిగాను॥ ౧౪౩౭॥ అనియిట్లు ధర్మాంగద రాజు కిప
నుపించి। తన మంత్రి సామంతులతో యోచన చేసెనుగ॥ ౧౪౩౮॥ మంత్రి పుం
గవులారా మన పురమునందున మిముస్తాంబు సేయ్యమని యిందు సాటిం
పి॥ ౧౪౩౯॥ [illegible] అలంకారంబిని [illegible] బంధువులను పి
లిపించి॥ ౧౪౪౦॥ [illegible] మేలుగా నిప్పించి [illegible] పురుగయ
త్నాలు జరిగించుమనెను॥ ౧౪౪౧॥ [illegible] ముగ ప
రికే। [illegible] సంతసమున॥ ౧౪౪౨॥ చిత్రాంగ సుతుని పెళ్లి
శుభ రీతి [illegible]॥ ౧౪౪౩॥ అపలు [illegible]

పౌరజనులు ఆనందముగ బొంది। యవరిగృహములు వాకి యలమిమీరగను
౧౪౪౪॥ అంగటను పందిళ్ళు అతివేగ వేయించి। మెరుగు సున్నాలప్పుడు
మేడలకు నలది ॥౧౪౪౫॥ నీలంపు గోడలకు నెనైన ముత్యాల। ముగ్గులె
బెట్టిరి మురువు మీరగను ॥౧౪౪౬॥ వీధివాకిళ్లంట వింతగా పన్నీరు। కళ్లాపు
లేసిరి కడు వల్లగాను ॥౧౪౪౭॥ పచ్చతోరణములు పందుళ్ల కేగట్టి మేల్క
ట్టు గట్టిరి మేడలంతటను ॥౧౪౪౮॥ రతనాల చాపుళ్లు రంగురంగులు వేసి।
చిత్రమువు వేశిరి చిత్రముగ నపుడు ॥౧౪౪౯॥ యీరీతి పురజనులు యవరి
గృహములు వారు। ముస్తాబు జేసిరి మోదమలరగను। ౧౪౫౦॥ అటుపై
నకోటలో ఆస్నాలి దేవపురమున। కొడుకు కోడలు కబురు గొన్నా తావినెను॥ ౧
౪౫౧॥ ఆనందముగ పొంగి అప్పుడు దాదులు జూచి। లోగిళ్లు ముస్తాబు చే
గ చేయించె॥ ౧౪౫౨॥ కోటప్రాకారపు దూసిసైన మరిపాల। సున్నం
బు మెరుగపుడు సూటి వేయించె ॥౧౪౫౩॥ అన్ని వాకిళ్లంట ఆందమైనటు
వంటి। పందిళ్లు వేయించె బాగుమీరగను ॥౧౪౫౪॥ కస్తూరిపన్నీరు కల
లిపి భవనము నెల్ల। అలుకులు లికించిరి అతివింతగాను ॥౧౪౫౫॥ చిత్రమై
నటువంటి చిత్రవిచిత్రాలు। ముగ్గులను మురువుగా ముదమొప్ప దాస్స
॥౧౪౫౬॥ ఆవనిలో గలయట్టి అతిబంధుకోటులను అతివేగ రప్పించె పెహత్తు
వు మీరగను ॥౧౪౫౭॥ కొదవ వేమి లేకుండ కోట్లగా సామానులు। జేయించె
సామానులు చాలు కొలదిగను ॥౧౪౫౮॥ ఆర్మిలి దేవపురము అతివేగమున పె
ళ్లి। యత్నములు జేయించె యలమిమీరగను ॥౧౪౫౯॥ రత్నాంగు రాజపు
డుసగు మూతమున నప్పుడు। వజ్రాలు అంబారి పరదంతి పైన॥ ౧౪౬౦॥
చిత్రముగ కట్టించి ధర్మాంగు రాజుకును కూర్చుండ నియమించి కోరికలరగ
ను ॥౧౪౬౧॥ అష్టాలపల్లకీలో అప్పుడు సుందరిని ఉంచి। తలిరించు కోచ్చరి
శగుపు నముసకూ ॥౧౪౬౨॥ మండలాధపు తెల్లమదిచుట్టు నడుమ వారి ప్రేమ
కాడును తా వికోరిము ఎంచగను ॥౧౪౬౩॥ భేరీడ నూమిలు పెద్ద బూర
లుమ్రోవ। డంకా నిశాని ఘ పొంకముగ చలగ ॥౧౪౬౪॥ రథములు
కీరాలు రథసముగ మోగ్రపంగ। బొంకాలు నప్పులు చాగుగా మోగిప ॥౧౪౬
౫॥ పట్నంబు చుట్టు నాపది వేలు పదిలక్షలంకిపులు నుగా లెపొంకిమలగ
గను ॥౧౪౬౬॥ ఆటు నాదంబులు కొలబులంతరి త్తూలంట। గవ్వ లేమెగరే
నురువ్వమనగాను ॥౧౪౬౭॥ కోటానకోటూ లేకొమ్ము లేగాలెను। మల్లిపు
వ్వులు వానమరిగురిశినట్లు ॥౧౪౬౮॥ చిత్రమైన టువంటి చక్రింబులే

గాలె । అబ్బురదంబులకోలది అదివింతగాను ॥౧౪౭౯॥ మరితెరపిలే
నట్టి మహాతాబు కాలె । పట్నమంతటపట్టపగలాయె నపుడు॥౧౪౮౦
ధర్మాంగ రాజపుడు తగిన సంభ్రాలతో । తగపెద్దవీధిని తర్లించుకొ
చ్చె॥౧౪౮౧॥ బల్లకట్లమీద పసిడి బొమ్మలలాగు । వారకాంతలు
మెజువాణీలు చేసె ॥౧౪౮౨॥ అప్పు డాపురజనులు ఆనందముగవా
రు । హెచ్చుముస్తాబులను శీఘ్రముగదాల్చె ॥౧౪౮౩॥ రత్నంపు ప
ళ్లెమున రాణించు కపురంపు । దివ్యమైనటువంటి దీపంబు లుంచి ॥
౧౪౮౪॥ వారకొప్పులతోను జారపయ్యదలతో । హస్తకంకణములు
నతిపింతమ్రోవ ॥౧౪౮౫॥ నీటుగా పురజనులు నివ్వాళులెబట్ట । దే
దీప్యముగ తేజరిల్లగను ॥౧౪౮౬॥ ధర్మాంగరాజపుడు తనరెండు
పిడికెళ్ల । వరహాలు మొహిరీలు వరుస నిచ్చెనుగా ॥౧౪౮౭॥ ధ
ర్మాంగరాజింట తనకీర్తి బోకుండ కోరినట్లుగనిచ్చె కోమలాంగులకు
౧౪౮౮॥ వందిమాగధులపుడు వరస్తోత్రములుసేయ । మోదమునబ్రా
హ్మణులు వేదములు చదువ ॥౧౪౮౯॥ ముత్యాలశాసలే ముదిత
లానజల్లగను। వరభట్లు మేలైనకైవారములు సేయ ॥౧౪౯౦॥ సకల
సంభ్రాలిట్లు జగతి ప్రఖ్యాతిగా । తర్లించుకొనివచ్చె తన కోటలోకి
౧౪౯౧॥ దేవతలు యావత్తు దివినుండి యావ్వూల । వానకురిపించి
రివసుధపైనపుడు ॥౧౪౯౨॥ చిత్రాంగదుని పెండ్లిచిత్రంబు చూడమని
। దివినుండి దేవతలు దిగివచ్చిరపుడు ॥౧౪౯౩॥ హంసవాహన మె
క్కి యాబ్రహ్మదేవుండు । భారతీదేవితో బాగుమీరగను॥౧౪౯౪
వైనతేయుని నెక్కి వైకుంఠవాసుండు । ఆదిలక్ష్మితోను అపుడువేం
చేసె ॥౧౪౯౫॥ నందవాహనమెక్కి నగరాజసుతవరుడు । పార్వ
తిదేవితో బాగుగా నొచ్చె ॥౧౪౯౬॥ ఐరావతము నెక్కి అపుడు
దేవేంద్రుండు । శచీదేవితోగూడి శీఘ్రముగవచ్చె ॥౧౪౯౭॥ వీణెలను
మీటుచును వేడుకగ పాడుచును । నారదుడు తుంబురుడు కోరి వ
చ్చిరిగా ॥౧౪౯౮॥ రంభాదిమొదలుగా రమణులువచ్చిరి। చిత్రాం
గదుని పెండ్లి చెలువు జూడగను ॥౧౪౯౯॥ దేవతలనందరిని తేటగా
పరికించి । ధర్మాంగదుండపుడు తనిసి మహాప్రేమ ॥౧౫౦౦॥ తనవార
లనుజూచి తానుసెలవిచ్చె। కాళ్లగోళ్లూ వేగకానివ్వమనగ ॥౧౫౦౧॥
చిత్రాంగ రాజునకు చిన్నసువర్ణకపుడు । చేయబూతలు గొంచు

చెలులు దెచ్చిరిగా ॥౧౪౯౨॥ పేరైనరతనాలపీటలుమీద । కూ
ర్చుండబెట్టిరి కోరికలరగను ॥౧౪౯౩॥ శ్రీదేవితావచ్చె చిత్రాంగ
రాజుకును । కుడివైపు కూర్చుండె కొమ్మవింతగను ॥౧౪౯౪॥ వామ
భాగమునందు వరపార్వతీదేవి । వింతగా కూర్చుండె వేడుకలరగ
ను ॥౧౪౯౫॥ ఈరీతిగూర్చుండ నేలమిగా మంగళ్లు । కాళ్లగోళ్లు
తీసి కడుపింతగాను ॥౧౪౯౬॥ రంభ వూర్వశి మొదలు రమణులునుగూడు
। కోని కోట్నాలుదంపగను కూడివచ్చిరిగా ॥౧౪౯౭॥ హస్తకంకణ
ములనతివింతగామోగ్రవ । రోకళ్లబట్టిరి లోలాక్షులెల్ల ॥౧౪౯౮॥
కొప్పులేపిడంగ కుచములల్లాడంగ । నడుములే వసియాడ నవకమలర
గను ॥౧౪౯౯॥ కలకంకణములును ఘల్లుఘల్లనమ్రోగ్రవ । కోట్నాలు
దస్తిరి కాంతవింతగను ॥౧౫౦౦॥ కోట్నాలపాటలను కోరిపాడెదమ
నుచు । వకరికన్నను ముందువకరుపాడుదురు ॥౧౫౦౧॥ సువ్విసువ్విసు
వ్విసువ్విసువ్వాలాలిసువ్వర్ణ । సువ్విసువ్వి సువ్వి సువ్వి సువ్వాలాలి ॥౧
౫౦౨॥ సువ్విసువ్విరామచంద్ర సువ్వి । సువ్వినీలివర్ణ సువ్విసువ్వాలాలి ॥
౧౫౦౩॥ సువ్వినీలకంఠసువ్విసువ్విఫాలనేత్రసువ్వి । సువ్వికాపాలహ
స్తసువ్వాలాలి ॥౧౫౦౪॥ వాలుకంటినీవు రావె వరసకోట్నములు దంచ
నీలవేణిరావే నేడుదంచగను ॥౧౫౦౫॥ బొమ్మంచుచీరెగట్టి బుటాదా
రురెవికెదొడగి । కొమ్మనీవును రావె కోరికలరగను ॥౧౫౦౬॥ సాలం
చుచీరెగట్టి శారదాంబనీవురావె । ఈతంచుచీరెగట్టి యింతిరావె ॥
౧౫౦౭॥ తెల్లంచుచీరెగట్టి మల్లిమొగ్గలరెవికెతొడగి । పల్లవాంఘ్రినీ
వురావె బాగుమీరగను ॥౧౫౦౮॥ ముద్దిపువ్వుచీరెగట్టి నిద్దంపు రెవి
కెదొడగి । ముద్దుగుమ్మనీవురావె మోదమలరను ॥౧౫౦౯॥ చెలగిపు
వ్వురవికదొడగి చెంగావిచీరెగట్టి । తలిరుబోణినీవురావె దంపుదంచ
ను ॥౧౫౧౦॥ తొగరుచీరెగట్టుకొని అగరుగంధమలదిమేను । చిగురుబోణి
నీవురావెచెలువుమీరను ॥౧౫౧౧॥ భోడసరముచీరెగట్టి చేడెనీవువేగ
రావె । వేడుకలరకోట్నములు వేగదంచను ॥౧౫౧౨॥ నీలిచీరెగట్టి వే
గనిరజాక్షినీవురావే । విలుగాసుకోట్నములు వేగదంచను ॥౧౫౧౩॥
ముక్తసరిచీరెగట్టి ముఖ్యపువ్వులరవికెదొడగి । ముదితరో నీవురావె ము
ద్దుసుందరి ॥౧౫౧౪॥ నీలవేణినీవురావె నవరధాన్యములు తేవె । విలు
గానుకోట్నములు చాలదంచను ॥౧౫౧౫॥ గుజ్జుమల్లెలిపుడు తేవేము

త్రమూగమున్నమంత। పొత్తుగూడి కోట్నములు పొలతిదంచను ॥౧౫౧౬॥ చిత్రాంగి నీవు రావే శింబి ధాన్యములు తేవే। చితిమూగ కోట్నములు చెలియ దంచను ॥౧౫౧౭॥ కంబుకంఠి నీవు రావె కాశిసన్నాలు తేవె। అంబుజాక్షి కోట్నములు అవుడు దంచను ॥౧౫౧౮॥ మందయాన నీవు రావె మల్లె ఛిన్నెలూను తేవె। అంచ మూగ కోట్నములు అప్పుడుదంచనూ॥౧౫౧౯॥ కీరవాణినీవు తేవె నాకృష్ణప్రియమూగములు మంచి। కోరికలర కోట్నములు కొమ్మ దంచను॥౧౫౨౦॥ మహారాజుభోగములు మగువనీవు వేగ తేవె। మోహమలర కోట్నములు వేగదంచను॥౧౫౨౧॥ రంభనీవు వేగ రావె రాజనరిగ ధాన్యములు। కంబుకంఠినీవు తేవె కాశిసన్నాలు॥౧౫౨౨॥ వృర్వశిరో నీవు తేవె వూదసన్నధాన్యములు। శార్వాణినీవు తేవె శాల్య ధాన్యములు॥౧౫౨౩॥ ముద్దుగుమ్మనీవు రావె సుద్దిమహాపాళి తేవె। సుద్దిగాలకోట్నములు సుదతిదంచను ॥౧౫౨౪॥ రత్నసరులునీవు తేవె రమణికోట్నములు దంచ। దుంపభోగములు తేవె మోదమలరను॥౧౫౨౫॥ పాలకంఠి ధాన్యములు పద్మాక్షినీవు తేవె। నిలకంటెలూను తేవె వేగదంచనూ॥౧౫౨౬॥ రాజసన్నవేగ తేవే రాజసముగ కోట్నములు। రాజవదననీవు రావే రమణిదంచను॥౧౫౨౭॥ వారిజాక్షినీవు తేవె వజ్జాణి ధాన్యములు। హంసగమననీవు తేవె అజ్జాడలూ॥౧౫౨౮॥ బోటనీవు వేగ తేవె బొబ్లికంటె ధాన్యములు। సింహమధ్య నీవు తేవె చిట్టిమల్లెలూ॥౧౫౨౯॥ సువ్వాలవార్ధి శయన సువ్వి పక్షిరాజగమన। సుస్వసార సాక్షిపినుత సువ్వాలాలి ॥౧౫౩౦॥ రంభాదికాంతలూరకధాన్యమునుతెలూగు। కోట్నములు దంచి కోరికలరగను॥౧౫౩౧॥ శశిదేవి భారతి పాటలు ఎబట్టుకొని। త్రైలోక్యసుందరి నితీసుకొన్నపుడు॥౧౫౩౨॥ అంతఃపురికి తెంపు అంగనామణులంత। నలినాక్షి మందరికి నలుగుపెట్టిరిగ॥౧౫౩౩॥ మేలైన కస్తూరి మిళితమైనటువంటి పుష్పపిండియుదెచ్చి పెలియకలదిరిగ ॥౧౫౩౪॥ హస్తకంకణాలు అమరుచు ఘల్లుసల్లమోవ। నాథులందరుగూడి నలుగుపెట్టిరిగ॥౧౫౩౫॥ చిత్రాంగునకు రాజుసును [illegible] గూడి నలుగుపెట్టిరి చాలసపక [illegible]॥౧౫౩౬॥ మంగళస్నానంబు మతివగావించి। స్నానంబు చేయించె ముదితలందరును॥౧౫౩౭॥ దంపతులు ఇద్దరు ప

రుసగొప్పటపై। కూర్చుండబెట్టిరి కోరికలరగను ॥౧౫౩౭॥ సూర్య
వంశముకెల్ల ఆర్యుడైనటువంటి। వాశిష్ఠముని వచ్చె వనితతోగూడ
॥౧౫౩౮॥ అరుంధతీదేవి ఆవశిష్ఠుడు వచ్చె। హోమములు చేయింప
నియమములరగను ॥౧౫౪౦॥ దేవముని తాగనుక దివ్యమైనటువంటి।
మంత్రతంత్రాలపుడు మరితప్పకుండ ॥౧౫౪౧॥ చిత్రాంగురాజు చేచి
న్నిసుందరి మెడను। ఘనమంగళాసూత్రం గట్టించిరపుడు ॥౧౫౪౨॥
బంగారుచాటలా రంగైనమరి ఆణి। ముత్యాలు దెచ్చిరి ముదితలందరు
ను ॥౧౫౪౩॥ చిత్రాంగురాజపుడు చిన్నిసుందరితలను। దోసిళ్లతల
బ్రాలు బోసినావేళ ॥౧౫౪౪॥ శశిదేవి భారతి చిన్నిసుందరి చేత। త
లబ్రాలు బోయించె తక్షణంబునను ॥౧౫౪౫॥ యీరీతి తలబ్రా
లుముసుపురిపైబోయించి। మిగిలిన ముత్తైములు మెలతలందరును ॥౧౫౪౬॥
వారిమీద సువీరు వీరిమీద నువారు। జల్లులాడిరి యెంతో సరసములర
గను ॥౧౫౪౭॥ రతనాలపళ్లాల రాజు ధర్మాంగుడు। పసిడి అక్షతములు
బాగుగా దెచ్చె ॥౧౫౪౮॥ తనపురోహితుడైనతగవసిష్ఠునకిచ్చె। అం
దుకు నివసిష్ఠుండందరిని జూచి ॥౧౫౪౯॥ హెచ్చుతగ్గులు జూచి హెచ్చుఅ
క్షతములు। అందరికి తప్పకను అందిచ్చెనపుడు ॥౧౫౫౦॥ వారంతనం
దుకుని దంపతుల। శిరసులను దీవించి వేసిరి దివ్యాక్షతలను ॥౧౫౫౧॥
ధర్మాంగరాజపుడు తనబంధుకోటులకు। భోజ్యము వడ్డించనపుడువూ
హించి ॥౧౫౫౨॥ వేయుగన్నుల వాని వేడుకొనెనావేళ। కామధేనువు
తనకు ప్రేమనివ్వనుచు ॥౧౫౫౩॥ ధర్మాంగరాజపుడు తను వేడుకోగా
ను। దయవచ్చి యింద్రుండు దయచేసెనపుడు ॥౧౫౫౪॥ స్వామి సెల
వందితా కామధేను వవచ్చి। అందరిని పరికించి అతి వేగమునను ॥౧౫౫౫॥
పంచభక్ష్యాన్నములు పరమాన్నములు చాలా పేరయిన హారలు పెరుగు నే
తులను ॥౧౫౫౬॥ అన్ని పదార్థంబులునందరికి తగినట్లు। కామధేనువు చా
లకల్పించెనపుడు ॥౧౫౫౭॥ అదిజూచి ధర్మాంగుడానందమునపొంగి।
వారచాపులు తెచ్చి బంతు లేపగది ॥౧౫౫౮॥ మూడుసూతుకలుగూడ
ముక్కోటి దేవతలు। ఒకబాజు కూర్చుండె వస్నె మీరగను ॥౧౫౫౯॥
బంధువులు ధరపతులు బాజుబాజులు వేరె। కూర్చుండ నియమించె కో
యారాజు ॥౧౫౬౦॥ పసిడి అరటాకు లేవర దేవతలకేసి। రజతపళ్లెముల
పుడు రాజులకు వేసె ॥౧౫౬౧॥ బంగారుపళ్లెముల బహుపదార్థంబులు

వనితలెల్లను దెచ్చి పడ్డించిరపుడు ॥౧౫౬౨॥ వారకాంతలతోను జారు
పయ్యెదలతో। వరుసవరగలతిరిగివడ్డించిరపుడు ॥౧౫౬౩॥ గజ్జెలను
మువ్వలను ఘల్లు ఘల్లున మ్రోగ। నాట్యమాడినరీతి నాతులాడించె
॥౧౫౬౪॥ ఘనపూపములు సన్నరుయు కమరివకరు। అయిదుపూరులు
వెచ్చిఆకులలోడ్డించె ॥౧౫౬౫॥ సుపలకు సుతగినట్టినరులకును తగినట్టి।
పేరు పేరులనడిగివారువడ్డించె ॥౧౫౬౬॥ సురకాంతలెల్లమరినరకాం
తలనుజూచి। జిగ్గుననిక్కళ్లు చునుచిగ్గు నొందిరిగ ॥౧౫౬౭॥ అంతలోన
టుదెలిసియిందులనుపరికించి। తనులోన తను రపుడు తలపోసుకొనిరి
॥౧౫౬౮॥ రంభ పూర్వ్యయిలైన రాజుపరికిసాటి। మానమైనవీరికిమంగసా
టిరాము ॥౧౫౬౯॥ దేవ సల్యుయిల్లిభావములోనబడిరి। యింద్రా
ది దేవతయిందులనుజూచి ॥౧౫౭౦॥ వకర మోకములు వకరువిప్పగా
జూచుకని। తలవంచుకొనితమరు మెచ్చుకొను ॥౧౫౭౧॥ యీతని
మువిష్ణుండు యిందుపిందుకన్నును। బ్రహ్మాదేవుని ముఖము బాగుగా
జూచి ॥౧౫౭౨॥ రాజకాంతలకింక తేజముగబుట్టింది। మనకతులక్ష్మీకూ
పుఖరిరువ్వరాద ॥౧౫౭౩॥ పతియూరకలయిల్లు బ్రహ్మతో బలుకుచు
ను। సకలపదార్థంబుల చాలభుజియించె ॥౧౫౭౪॥ ఘనుడు సుకున
తేన్చిమ గ్రేనసుతే ౧। చెంతేగ కంగ చెలగిపిర్చిరిగ ॥౧౫౭౫॥ ప
సిడిచెంబులఘృపదితులాడించగ। హాస్యములుగడిగిరిఅతిశంతగాను
॥౧౫౭౬॥ భస్తాంగరాజపుత్రుడు తాంబూలమిట్టేను। అందరికితాసిచ్చెఅ
తివేగమునను ॥౧౫౭౭॥ అరిపెగఖపెళ్లి యయిదారోజలుగడచి। కొన
సినాగా స్తోత్రజేసిరిగ ॥౧౫౭౮॥ భాగ్యవంతకారులు భూమలెవె
చ్చిరి। నానంతములు విచ్చివారుకొందరును ॥౧౫౭౯॥ సురలువైభ
వంబరులు జగిలితోలుత। తిరిగివారలుజ్ఞానతులవైనపుడు ॥౧౫౮౦॥
సురకాంతలెల్లను నాకాంతలనుబట్టి। వసంతములుజల్లివారిమీదనుగ ॥
౧౫౮౧॥ విష్ణుయిశ్వరులపై వేడుకతోనరసతులచుకార్లు భగ్గుండ
పూసికొట్టిరిగ ॥౧౫౮౨॥ వైకుంఠవాసుండు వరనాగభూషుండు। రా
జకాంతలబట్టి తేజములరగను ॥౧౫౮౩॥ తమకంబులుప్పొంగ తమమో
హములు వీర। గమికించి కౌగిటలకడసినొక్కుచును ॥౧౫౮౪॥ వలపులు
ట్టిపడంగ పలుబులుకులునుబల్కి। పడతులకు చెక్కిళ్లు భగ్గుండనలది
॥౧౫౮౫॥ ముచ్చటబుదీరంగముచ్చు తెగనీతమును। సరససల్లాపములుజరిగిం

చిరపుడు ॥౧౪౮౬॥ యిదియు సమయంబనుచు యిందిరాపతిసుతుడు।
పువ్వుల బాణములేసె పాలతులకునపుడు ॥౧౪౮౭॥ విరుల బాణముల పు
డు వెలదులకునాటంగ। మనసులో మోహంబు మరిపట్టలేక ॥౧౪౮౮॥
వెర్రులెత్తిన లాగు తిరుగుచువారు। దేవతలనొకవింతవాపుత దెలిపి
॥౧౪౮౯॥ వకనికొకని పదమందివనితలే బట్టుకుని వాసంతములు బోసె పరద
పారగను ॥౧౪౯౦॥ వారిమీదను విరువిరిమీదను వారు। దొమ్మియుద్ధ
ములు జగతో చెనావేళ ॥౧౪౯౧॥ అపుడు వసంతంబు అతిమేరుశైల పార
శృంగభూములు పంకమై చెలగె ॥౧౪౯౨॥ గంగసరస్వతియమునకల
సి పాఱినట్లు। తెలుపు పసుపు రంగు కలసి పారెనుగ ॥౧౪౯౩॥
స్త్రీలు పురుషులు నెంతో చిత్తములు పెనగంగ। నవరత్నహారములు నా
డు తెగిరాలె ॥౧౪౯౪॥ చేసిపరిగెలు లాగు చేతులకు దొరకకను। వాసం
తమేటిలో బాలికా మునుచును ॥౧౪౯౫॥ చిత్రాంగు పెళ్లితో చిత్రమో
యున్నట్లు। చిత్రవిచిత్రముగ చెలగలాడిరిగ ॥౧౪౯౬॥ సరససల్లాపము
లు చాలించి తరువాత। పుణ్యపుదకముల స్నానములు చేసి ॥౧౪౯౭॥ తెల్ల
నివస్త్రంబు లెపల్లె నారలు కట్టి। సకలజంతో పమున సెటులుండగాను
॥౧౪౯౮॥ ధర్మాంగరాజపురోహితసభికుడు తకోడలిని। దండములు బెట్టుటకు
తాదీసుకొచ్చె ॥౧౪౯౯॥ చిత్రాంగు రాజును చిన్నిసుందరితోలుత। వైకుం
ఠవాసునికి వందనము చేసె ॥౧౫౦౦॥ తరువాత రుద్రునకు తరువాత బ్ర
హ్మాపను। తారతమ్యము లెంచి దండములు బెట్టె ॥౧౫౦౧॥ రఘువరుడును
గూడి వందనంబులు సేయ। దేవతలు దయవచ్చి దివ్యమైనట్టి ॥౧౫౦౨॥ వ
రములిచ్చెదమనుచు వారిమనసు రంజిల్ల। బ్రహ్మదేవుడంతో లుత బలికెనిం
తగను ॥౧౫౦౩॥ ఆనందపుత్రితారాక సుఖవృద్ధిగా మీరు। వసువలు
ధరలోన వర్ధిల్లుమనెను ॥౧౫౦౪॥ పుండరీకాక్షుండు పూర్ణజ్ఞానము
లిచ్చె। రజితాద్రినాథుండు రాజసంబిచ్చె ॥౧౫౦౫॥ దేవేంద్రుడావేళ
దీపించి వరమిచ్చె। విలువిద్యసాధనము విరుత్వమిచ్చె ॥౧౫౦౬॥ దండధ
రుడావేళ ధర్మగుణములు యిచ్చె। వరిపుత్రిసంపద వాసిష్ఠుడిచ్చె
॥౧౫౦౭॥ నగరాజసుతుడపుడు నగలభూషణములిచ్చె। యింద్రాది దేవతలు
సుందరంబిచ్చె ॥౧౫౦౮॥ ఆయురుంధతి దేవి ఆయుదపతనంబిచ్చె। వా
గ్భూషణములిచ్చె వాణి తానపుడు ॥౧౫౦౯॥ అష్టదిక్పాలకులు నిష్టసం
పదలిచ్చె। కింపురుషకిన్నరలు కీర్తులిచ్చిరిగ ॥౧౫౧౦॥ అఖిలదేవతల

పుడు అబుధాదంబులు కోలది దివ్యవరములు యిచ్చిదీవించిరపుడు ॥ ౧౬౧౧॥
ధర్మాంగరాజపుడు చిత్రాంగు రాజుకును పట్టంబు యీవేళక ... లెనన
గ॥ ౧౬౧౨॥ ఆకాశగంగ యీ అశ్విమిథులం దెప్పించే। భూలోకమందున్న
పుణ్యగంగలను ॥ ౧౬౧౩॥ తన ... రలనుబంపి తత్క్షణము తెప్పించి। వా
శిష్టుడా వేళవరమంత్రములను ॥ ౧౬౧౪॥ చిత్రాంగు రాజును సింహాసన
మునందు గూర్చుండనియమించె కోరికలరగను ॥ ౧౬౧౫॥ శాస్త్రపద్ధతి
గాను సారమైనుదకాలు। అభిషేకములు జేసె అతిమంత్రములను
॥ ౧౬౧౬॥ వాశిష్టుడా వేళ వసుదేవసుతునకు। పట్టభద్రునిజేసె బా
గుమీరగను ॥ ౧౬౧౭॥ అంబుధులు ఘోషించి వనిగడగడ ... కె। దిగ్గ
జంబులు తలలు దించెనా వేళ ॥ ౧౬౧౮॥ దిశలెల్లెడల బారి దివ్యతేజము
మెరసె। చిత్రాంగదునికీర్తి చిన్నెలోయనగ ॥ ౧౬౧౯॥ దివ్యతి
రపతులందు దీపముల్ ప్రబలివెలే। ఎల్లజనులకు మనసు ఉల్లసిల్లెనుగా
॥ ౧౬౨౦॥ । శుభగ్రహంబులు వక ... మున నిలచె। సూర్యచంద్రుల మి
గులచోద్యముగ వెలిగె ॥ ౧౬౨౧॥ దుందుభులు మ్రోసెను తుంబురు బా
డిరి। నారదుడు నాక ... త నాట్యమాడెనుగా ॥ ౧౬౨౨॥ దేవేంద్ర
దేవతులు దీవించి అక్షతులు। వధువల్లతలలు పయివారు వేసిరిగా॥
౧౬౨౩॥ ఆరతి దీవించి అమకులు నుయావత్తు। యవరిలో కాలకువారు నే
గిరిగా॥ ౧౬౨౪॥ ధరపతులు చుట్టాలు ధర్మాంగరాజొద్ద। సెలవులందుకు
చనిరి శీఘ్రంబుగాను॥ ౧౬౨౫॥ రత్నాంగరాజపుడు రాజసంబలరంగ।
అల్లుడిన్ని కూతురిని అపుడు దీవించి ॥ ౧౬౨౬॥ వీరకానీయింట నేగుపునకొ
న్నాళ్లు। సరసపదార్థములు చాలభుజియించె ॥ ౧౬౨౭॥ చిన్నిసుందరిన
పుడు మన్నించిదీవించి నాయమ్మ నాతల్లి - న్నారిపిలుక ॥ ౧౬౨౮॥ రత్నాం
గురాజింట రంజిల్లనిపుట్టి। పోకుండనిలిపితివి పాతినాతల్లి॥ ౧౬౨౯॥
నాకీర్తి పోకుండ నీకీర్తి పోకుండ। నరులు సురులును మెదటనయము మీర
గను॥ ౧౬౩౦॥ దివ్యతిరపతులందు తీసుగామముదలచి। సేవించితిరిగితి
వి చిన్నారి చిలుక ॥ ౧౬౩౧॥ నీవల్ల నేమాకు నేడు పుణ్యములబ్బె ధన్యులైతి
మి మేము ధరణిలోపలను ॥ ౧౬౩౨॥ అత్తిల్లు పుట్టిల్లు అబల నీవల్లనే।
యేడుతరముల వరకు యిలకీర్తి నొందె ॥ ౧౬౩౩॥ కూతిర్ని యీలాగు ప్రీతి
గామన్నించి। తనబలంబులతో సుతానపుడు తేచె ॥ ౧౬౩౪॥ ధర్మాంగరా
జొద్ద తన సెలవుగోరంగ। ధర్మాంగరాజపుడు తత్క్షణంబునను ॥ ౧౬౩౫॥

ధర్మాంగచరిత్రము.

వీరశాసినిచాలకూరిమిగమన్నించి। గ్రామములయునగలుగాప్పవస్తువుల
॥౧౬౩౬॥ రత్నాంగరాజునకురాజసంజలరంగ। కట్నంబులిప్పించెఘ
నముగానపుడు ॥౧౬౩౭॥ తరువాతబలములకుతగినట్లునందరికి। త
ప్పకుండగనిచ్చెతానుకట్నముల ॥౧౬౩౮॥ కట్నంబుతమకందెకడుసె
లవులందుకొనిరత్నాంగరాజుతనరాజ్యమునకేగె ॥౧౬౩౯॥ తరువాత
ధర్మాంగుతగుబంట్లబ్రాహ్మలకు। వరహాలుమొహిరీలువరుసనిచ్చెసుగ
॥౧౬౪౦॥ తనబంధుకోటులకుతగినకట్నములిచ్చె। అంపకంబులుజే
సెనపుడుధర్మాంగు ॥౧౬౪౧॥ తనపెద్దమంత్రిని తత్క్షణమె పిలిపిం
చి।ఘనముగా మన్నించి కౌగిటను చేర్చె ॥౧౬౪౨॥ ఓమం
త్రి పుంగవాయోమంత్రి గణధామ । నీవల్ల మాకుమరుడునెగడెం
దెధరలో ॥౧౬౪౩॥ ఆపదొచ్చెను గనుకఅతిభయంబుననేను ।
మీదు దెలియక నిన్ను మించనాడితిని ॥౧౬౪౪॥ రాజమత్త
చేత రాజ్య మేలుట కాని । దూరదృష్టియు లేనిధూర్తు
లము మేము ॥౧౬౪౫॥ మాతప్పలును గాచిమమ్మున్నచేసి ।
యిటుపైనియీరాజ్యమేలుకోవయ్య॥౧౬౪౬॥ యిప్పుడుచిత్రాంగదుని
యిలపతినిజేసితిమి। నిలువనవె రిపుడుఇలక్కీర్తిగాను ॥౧౬౪౭॥
అనుకూలముననేలిఆనందమునుసొందు। అన్నదమ్ములవలెనుఅనుకూలము
నను ॥౧౬౪౮॥ అనియుల్లాసమంత్రిని అతిమన్ననలుజేసి। తరువాతసుంద
రివితానుపరికించి ॥౧౬౪౯॥ కౌగిటనుతాజేర్చికన్నీరులొలుకంగ। చి
న్నిసుందరిఅపుడుమన్నించిపలికె ॥౧౬౫౦॥ కోడలానీవల్లకొడుకగలిగె
ను నాకు।వంశంబునిలిపితివివసుధలోపలను ॥౧౬౫౧॥ నీపతివ్రతమహి
మనేటనుండియుభువిని। వరకథలురీతిగావాడికలుబుట్టు ॥౧౬౫౨॥ కో
డలామరినీవుకుదురునిలిపితివమ్మ । నీకంటెగుణశాలిలోకమునగలద
॥౧౬౫౩॥ మామగారీలాగుమన్ననలుసేయంగ।అత్తయర్మిలిదేవిఅపుడు
సుందరిని ॥౧౬౫౪॥ కదసికౌగిటబట్టికటకటంబడిపలికె। కోడలానా
పైనికోపముంచకుమి ॥౧౬౫౫॥ నీమనసుతెలియకనునిందించితినితల్లి।
ఆపాపఫలమికనుఅనుభవించాలె॥౧౬౫౬॥ అతిపతివ్రతవీవుఅవనిలో
గలయట్టి। దివ్యతీర్థపతులన్నితిరిగిసేవించి ॥౧౬౫౭॥ మమ్ముధన్యులజే
యమగుడవచ్చితివమ్మ। పుణ్యంబుమాకబ్బెపాలతినీవలన ॥౧౬౫౮॥ నా
గరాజునుబట్టినరనాథుజేసితివి। లోకజనులనుమెచ్చ నాకుమిచ్చితివి

॥౧౬౫॥ ఆకాశవాణిచే అప్పుడుపరికించితి। ప్రజలమెప్పించితివిప్ర
ఖ్యాతిగాను॥౧౬౬॥ మాకుకీర్తులుదెచ్చినాకుమరునిలిపితివి। నీకం
టెనుణాశాలి లోకమునగలద ॥౧౬౭॥ ఇటుపయునిని కీర్తియిలజను
లుయానన్ను మేడుంతరములువరకునెంచుచుందురుగ ॥౧౬౮॥ కథలుగీ
తినిసిద్ధఘనకీర్తులనుమెంది । చెప్పకుందురుతల్లిచిన్నపెద్దలును
॥౧౬౯ కోడలాయిటుపైనకోరి చిత్రాంగుతో। చిరకాలమునుగూడిక్షి
తినిపాలల్లు ॥౧౭౦॥ సవమన్మధునికంటెనవకమైనవంటి। కొడుకు
లనుపెక్కుంచ్ఛిమ్మఁపువడసి ॥౧౭౧॥ తామరతంప్పరైధరణిలోన
ధీరల్లు। కలుములకుబలముశ్లోకులదూగవలెను ॥౧౭౨॥ అనియిట్లుఆర్శీ
వియుఆశీర్వనలుయిచ్చె। ధర్మాంగరాజపుడుతనసుతుసిజూచె॥౧౭౩॥
భాగధేయమునవాగరాజైనీవు పుట్టినాడవునమ్మ పుడమివేరగం
ద ॥౧౭౪॥ మనమంత్రిఆపైనిమాయకల్పనచేసి। సుందరినిదెచ్చెనుస
దతిగాచేసి ॥౧౭౫॥ రమణీపుణ్యమువలనరాజైతివియిలలోన। చిత్రి
మైతో చెనుసృష్టిలోపలను॥౧౭౬॥ ఆకాశవాణియుఅతివింతగానీకు।
చిత్రాంగుడని పేరుచెప్పవెళ్లెనుగ ॥౧౭౭॥ పేరుకేతగినట్టిప్రజలమరి
పాలించి। మనమంత్రిమాటపైమనసులుకోవలెను ॥౧౭౮॥ దుష్టజనశిక్ష
ణాశిష్టజనపాలనా। తప్పకనుజరిగించిధరణేలవలెను ॥౧౭౯॥ పర
ధనంబులుఆశపరకాంతభ్రమలను। కలనైననివుమానియిలమేలవలెను
॥౧౮౦॥ నియమముగధర్మంబునాలుగుపాదంబులను। తప్పకనుజరిగించి
ధరమేలుకున్ని॥౧౮౧॥ తాతతండ్రులకీర్తితొలగిపోకొట్టకను। నీతిగాధ
రమేలినెగడొందవలెను ॥౧౮౨॥ మరికొన్నియీలాగుగుంచిమాటలు
చెప్పి। చిత్రాంగరాజునుక్షితిపట్టంగచే॥౧౮౩॥ తనభార్యఅర్శిణియు
తానుసుఖమునసుండె। ఉత్తరచింతలుమానియేకచిత్తమున॥౧౮౪॥ అ
టుపయునిచిత్రాంగుడవనిపాలనజేసి। తండ్రిజెప్పినకన్నతగమేలుగాను
॥౧౮౫॥ వసుధపాలనజేసివరసుందరినిగూడి। అష్టఐశ్వర్యములుఇష్ట
భోగములు॥౧౮౬॥ అనభవించుచుతాను అవనిపాలించుచును। చిత్రి
ముగధరమేలెచిత్రాంగుండు ॥౧౮౭॥ అనియిట్లుయీకథాఘనమా
నిగౌతముడు తనభార్యహల్యతోతాను సెలవిచ్చె॥౧౮౮॥ పుణ్యకథస
మమ్ముగపొందుగాఎనితాను। అప్పుడుహాల్యదేవియానందమెంది
॥౧౮౯॥ మున్లోకసుందరినిఉల్లమునంబునమెచ్చి [illegible]

నులజ్జించి॥౧౬౮౪॥పతితోడ నేమాటలు కజాలకనుండె। అదియెఱిగి గోత్రము మఱుఅపుకారకుండె ॥౧౬౮౫॥ చిత్రాంగుకథ గను కక్షితిజనులు యెవరైన। తాడిబ్రాసినవారి పాపముల్ దొలగు॥౧౬౮౬॥పుణ్యకథయిది గనుక పొందు గావిన్నను। ధనధాన్య సంపదలు తమకు సమకూడు ॥౧౬౮౭॥ ముల్లోకసుందర నిమోదమున దలచిన । వారలకు పుణ్యములు కోరిసమకూడు॥౧౬౮౮॥అద్భుతపుకథగను కఅందరికి భువిలోన। తెలియజెప్పితినిపుడు తేటగామిము ॥౧౬౮౯॥ కూరిమితో యీపూర్ణనారాయణా రాజు। యీ పాట తెనిగించె యలమిమీరగను ॥౧౬౯౦॥యతిగణ ప్రాసముయేమి యెఱగనుగాని। శ్రీవిష్ణుదయ చేత చేప్పివాడనుగ॥౧౬౯౧॥ సాంతముగ యీ కథయు సరిగనూకయికమీరు। యెవరియిండ్లకు వారలయేగవచ్చునుగ ॥౧౬౯౨॥ జయమంగళంనిత్యశుభమంగలం। జయాజయమంగలంమహావిజయమంగలం॥౧౬౯౩॥హరిహరి నారాయణాదినారాయణా। కరుణించి మమ్మేలు కమలలోచనుడ॥౧౬౯౪॥ * * *

* శ్రీరామార్పణమస్తు *



ప్రకటన

ఈ ధర్మాంగదచరిత్రమను పుస్తకమును సదరు గ్రంథకర్తయగు యీపూరి నారాయణరాజుగారి కుమారులగు కుమారరాజుగారివల్ల అచ్చువేయించుకొనుటకు శీరం చినసన్యాసి అధికారమును పొంది ఏ. సి. శ్రీనివాసాచార్యులుగారు, ఆయితిగాని సూరన్న, వీరిద్దరి సహాయమున అచ్చువేయించుటయైనది.

యీపుస్తకమును వలయువారు విశాఖపట్నం చంగల్వరావుపేటలోనున్న, ఆర్షముద్రాశాలకువ్రాసి తెప్పించుకొనవచ్చును.

దీనివెల అణాలు (౬) పోస్టేజీ అణా ౧.

10038

అరిషడ్వర్గములణచియాత్మనే మారకుండుమన్న। [శ్రీ॥
నిరతమానందమదేనన్న। నరయనాసాధ్యమదేనన్న।
కోరిగురునడిగిదెలియుమన్న॥ సారెసారెకునివారిమధ్యగల
దారిజూడుమన్న। దారిదేముక్తిగనుటకన్నా॥ శ్రీహరి॥

6. మీరియవస్త్రాత్రయసాక్షియె యాత్మనుచుదెలియుమన్న।
నీవాస్థితిబొందగోరుమన్న। భారమనిభయపడవలదన్న।
వేరుగానెంచిచూడరన్న॥ వారివీరిబోధలవిడిమోక్షముదారి
గానరన్న। యీతీరునదీక్షబూనుమన్నా। శ్రీ॥

7. యీషణములమూడింటి కవ్వలవిశేషమెరుగుమన్న।
సర్వగుణదోషరహితమన్న। భక్తజనభాషలువినుమన్న।
అరయనవిశేషమిదియెనన్న॥ వేషభాషలునులేనిసుజనులకు
భూషణమిదియన్న। మదినిదుర్వాసనవిడుమన్నా॥ శ్రీ॥

8. పంచభూతములమించిగాను మదినెంచిచూడుమన్న।
అందుపైమించివెల్గునన్న। బుధులుబోధించునదదేయన్న।
దేశకులపంచజేరుమన్న॥ నీకించద్గుణములడంచియాత్మ
సేవించుచుండుమన్న। అంతనీసంచితములుసున్నా॥ శ్రీ॥

9. గాత్రములోపలనేత్రమధ్యమున సూత్రమెరుగుమన్న।
ఆంతతాపత్రయమిడునన్న। హృదియుపవిత్రంబగునన్న।
అరశితన్మాత్రలణచరన్న॥ యీధాత్రిలోనయాసూత్రముగన
సత్పాత్రులనడుగన్న। ఆపైగలచిత్రముగనుమన్నా॥ శ్రీ॥

10. మేటియైనకంతేటివిరగురు సూటితెలియుమన్న।
నాటిపారబాటుబాపునన్న। మాటికిత్రికూటమందరన్న।
మూటిపైచోటుదెలియుమన్న॥ ధాటిగానుమువ్యోటిగడచితను
మీటుటెరుగుమన్న। యిదియెఘనబాటదెలియుమన్నా॥ శ్రీ॥

11. పొంకమైనపరతత్వము దెలియాటంకమువలదన్న।
నీలోనోంకారముగనుమన్న। మదినిసంకోశమిడువుమన్న।
గురునిపదపంకజమెరుగన్న॥ నీశంకవిడచిపోతానబోయిన
వెంకయనడుగన్న। ముందునహంకారమిడువుమన్నా॥ శ్రీ॥

కీర్తన. కన్నడ—రూపకము.

1. నిన్నెనమ్మియున్నా। పన్నగశయనా శ్రీరామ॥ ని॥
మన్ననాతో బ్రోచెదవని। నిన్నె సదా వేడుచుంటి।
కన్నడజేయక వేగ। గావుము జగదీశయీశ॥ నిన్నె॥
2. యీషణములబాపివేగ। ద్వేషములేకుండసర్వ।
దోషరహితనాదోషము। నాశనమొనరించుదేవ॥ నిన్నె॥
3. సంచితములద్రుంచివేగ। మంచితో బ్రోవజూపియునా।
కించలెల్లబాపిసమంచితముగ ననుబ్రోవురామ॥ నిన్నె॥
4. మూడులోకములాలనెల్ల। నాడించెడిపరమాత్మ।
యేడజూడనేడునీ। జాడదొరకదేమిసేతు॥ నిన్నె॥
5. పంచషింశతతులనెల్ల। ధ్వంసముగావించియునా।
సంశయములబాపియు। నిస్సంశయునిగజేయురామ॥ నిన్నె॥
6. జారచోరగుణములెల్ల। బారదోలె ఘోరవునీవని।
మారజనకనినునేయే। మారకస్మరియింపుచుంటి॥ నిన్నె॥
7. వీరగురుస్వరూపుడవై॥ వెంకయాఖ్యునిమొరాలిని।
పరమాత్మ నీలోనన్ను జేర్చెదవంచూనుచాల॥ నిన్నె॥

నవరోజు—రూపకం.

1. శంకలేలమముబ్రోవుము। శరణునుహేశా।
యింకానీకన్నను దిక్కెవ్వరుయీశా॥
పంకజాతనాధాగ్నిశ। శాంకనేత్రనేనునీదు
కింకరుడనుయిత్తరినా। సంకటములుబాపుముశివ॥ శంక॥
2. ఫాలనేత్రహిమగిరిజా। బాలకళాత్రా।
కాలాంతకాకాలకంఠా। కమలజపూత్రా।
లీలామునిజనకుల పరిపాలాఘనశీల।
నన్నేలమేలమేలయిపుడు। హాలాహలహరహరహర॥ శంక॥
3. కందర్పశరీరనాశ। ఘనగిరివాసా। దందశూకహారాహాఘ।
దళితగిరీశా॥ కుందనగిరిచాపత్రిపుర। సుందరిమోహనరూప।
వందిఘోటవెంకయనిటు। నాదరించుమిచ్చోటా॥ శంక॥